REGISTERED No. 1118.

ఆంధ్రపత్రిక

ANDHRA PATRIKA DAILY.

ప్రతిదినము ప్రకటింపబడును

Post Box No. 212. Telephone No. 2544.

సంపుటము ౨౨ Vol. 22

చెన్నపట్టణము 1935-వ సం॥ డిసంబరు నెల 24-వ తేది మంగళవారము

(యువనామసంవత్సరము మార్గశిరమాస బహుళ చతుర్దశి)

MADRAS TUESDAY 24th DECEMBER 1935

సంచిక ౨౨౩ No. 223

3/3595

ఆంధ్రదినపత్రిక

ఆంధ్ర దినపత్రిక	పాదుసూరివారికి		
సంవత్సరమునకు	24	0	0
ఆఱుమాసములకు	12	0	0
మూడుమాసములకు	6	4	0
మాసమునకు	2	2	0
ఆంధ్ర దినపత్రిక	చెన్నపట్నంవారికి		
సంవత్సరమునకు	20	0	0
ఆఱుమాసములకు	10	0	0
మూడుమాసములకు	5	4	0
మాసమునకు	1	12	0

ఏజెన్సీవారిద్వారా తీసికొనువారికి నెల 1-కి రు. 2 మాత్రమే

వారపత్రిక

సంవత్సరపు చందా	4 0 0

వారపత్రిక సంవత్సరమునకు తక్కువ చందాకు పంపబడదు

సంవత్సరాదినంచికలు

దినపత్రిక చందాదారులకు	1 0 0
వారపత్రిక „	1 0 0
చందాదారులు కానివారికి	2 0 0

నంచికల సంపుటకు తపాల ఖర్చులు ప్రతి 1-కి 0 6 0

భారతి సచిత్రమాసపత్రిక

సంవత్సరపు చందా	6 0 0
అర్ధసంవత్సరపు చందా	3 0 0
విడిపత్రిక	0 8 0

మోహినీతైలము

5 తం॥ నూనె Kల సీసా 1-కి 0-12-0

స్త్రీపురుషులు వాడుటకు యోగ్యమైనది.

ఇది మనవరిక్రమము కేరువిద్యార్థులు ప్లీడర్లు ఉద్యోగస్థులు మొదలగువారికి సుఖనిద్ర విశ్రాంతి నిచ్చును. సుందరుల మోహనాకర్షణములకు ప్రభావపరులను మనోహరముగ నొంది కాపాడును. ఈ తైలమునందు గల రసజీయమును సువాసన చెప్పనలవిగాదు. తలకు రాచి దువ్వుకొనిన, ఇరుసుపొరను కారణకు కూడ పరిమళము వ్యాపించును. తల లో చుండును పుట్టనియ్యదు. దీనియందు మనోహరమగు సువాసనద్రవ్యములను చేర్చి తయారుచేయుంది వేలకొలది సీసాల విక్రయించి మెప్పు బడసియున్నాము. పేరేల, ఒకసారి పరీక్షించిన నిజము తెలియగలదు.

అమృతాంజనం డిపో

బొంబాయి—మదరాసు

అమృతాంజనము

ఇదిగో

యే విధమైన తలనొప్పి అయినను తక్షణమే కుదుర్చును.

తేలుమందు

వెల సీసా 1 కి రు 0-8-0

తేలుకాటువలన అపాయము లేదు గాని విశేషబాధ గలదు. తేలుకాటువలన విషము నెత్తురులో ప్రవేశించదు. బాధ పరమలవెంట పెద్దపరమదద్దరమండిలాగుట ప్రారంభించును. కట్టినచోటును ఇండపాదునటులు చేసిన, బాధ తగ్గును; తీవ్రబాధ పడేటలు పరిశీలించిరి. ఇది మిరుగు ఘాటు గలిగి నీటిపలె నుండును. చెడకుండుటకుగాను రబ్బరుబిరడా Kల సీసాలో నుండు పోయబడినది. కట్టినచోట కాంచెము నుండు పోసిన, బాధ మాయమగును. నుండును గలిగియున్న, తాము బాధపడక ఇతరులకు పుణ్యము గట్టుకొనవచ్చును. ప్రతియింట నుండదగినది.

అమృతాంజనము డిపో,

మదరాసు, బొంబయి

ఔషధములు

శఘులకు

శీత పశుగిరముల తీవ్రపరిశోధనవల్ల మహాశక్తి ప్రభావము లోకమునకు చెల్లడిచేయు సుధాచంద్రిక. పత్యేకక్షరలేక 24 గంటలలో సర్వశుభ నిరోగ్యము మొవర్చును. సీసా రు 2 లం. తీర్థసముద్రం ఫార్మసీ రాజమండ్రి, బ్రాంచిలు (పట్నం బజారు) గుంటూరు, కాకినాడ.

1 (67-2)

మహాసూచావళి
పత్యేకాంగాలకుమందు, యుకిరుగ-
అక్షరసాయనశాస్త్రాల

క్షయారిష్టలేహ్యము

దగ్గు, కఫము, ఆలస-ఆయాసము, మొదలగు వాటికి శ్రేష్ఠమయినది.

డబ్బి 1 కి రు. 1—0—0. పోస్టేజి వేలు.

పి.సి.ఏ. అండు కో., ఆయుర్వేదసమాజం.

(6-2) పెరిదేపి—నెల్లూరుజిల్లా. 5

హోమియోపతిక్ మెడికల్‌హాల్ పిఠాపురం

మా పాఠశాలయందు హోమియోపతి వైద్యము ఇంగ్లీషు తెనుగుభాషలలో నేర్పబడును. కోర్సు 1 సం॥ 24 వ జనవరినుండి పాఠములు ప్రారంభము. 15 వ జనవరిలోగా దరఖాస్తులు పంప (దరఖాస్తు రుసుము 1-0-0) వలెను. వివరములకు 0-0-9 పోస్టుబిళ్లలు పంపిన ప్రాస్పెక్టసు పంపబడును. విద్యార్థుల సౌకర్యముకొరకు విద్యార్థులు పాఠశాలలో చేరుకాలము పొడిగింపబడినది.

ప్రొప్రయిటరు:-మల్యాల శ్రీమాధవరావు.

(35-2)

రు100 లు యినాం!

(ఇంద్రజాల అంగుళీయము)

మిక్కిలి శక్తికలది, కాంతిగలది. దీనిశక్తిచే అతికఠిన మగు పనికూడ నెరవేరును. ఎవరిని మీరు కోరెదరో వారు దీనిచే మిమ్ముల ప్రేమించెదరు. పరీక్షలందు, వ్యాజ్యములందు, జయము కలుగును. ఉద్యోగము, మగసంతానము, భాగ్యము మున్నగునవి గలుగును, వ్యాధినుండి తప్పించి, ఎప్పటికిని అదృష్టవంతునిగా జేయును. ఇట్లుకాదని రూపించి, ఉబహుమతిని పొందుము. క్రమలేదు, నిర్బంధములేదు. మీతోడ నుంచుకొనవలెను. ధర రు 2 లు మాత్రమే.

BENGAL MESMARISM HOUSE
Panchpota (Bengal) (P.A.

(S-38)

ఆల్ యిండియా ములకనాడు కాన్‌ఫరెన్సు, బెంగుళూరు.

నోటీసు

1935 డిశంబరు 28, 29, 30 తేదీలలో బెంగుళూరుసిటీ, శంకరపురం శంకరమఠము యొక్క ఆవరణములో సదరు సైపథ జరుపునట్లు నిశ్చయింపబడినది. హిందూదేశమున వివిధ స్థలములందు నివసించుచున్న ములకనాడు కులస్తులయిన పభ్యులందరకు విడివిడిగా ఆహ్వానములను పంపుట సాధ్యముకాదు కావున, వారందరు ఆ సమావేశమునకు హాజరుకాగలందులకు కమిటీవారు యిందుమూలమున ఆహ్వానించుచున్నారు. ఈవిషయమై పూర్తివివరముం కావలసినవారు శంకర మఠమునందు తమ ఆఫీసు కలిగియున్న కార్యదర్శులకు వ్రాసి తెలిసికొనవల్సును. సమావేశమునకు సంబంధించిన చర్చ నీయాంశములకు విషయములు వగయిరాలు 1935 డిశంబరు 27 వ తేదీలోపుగా పంపినచో కృతజ్ఞతతో నందుకొందుము.

రావుబహదూరు జి. సాంబశివశాస్త్రిగారు, బి. ఏ, (డివిజనల్ యింజనీర్, టెలిగ్రాఫు, తిరుచునాపల్లి) అధ్యక్షతవహించుటకు దయతో నంగీకరించిరి.

బెంగుళూరు, 14-12-35.

యం. రామచంద్రరావు, చెయిర్మన్, ఆహ్వానసంఘము.

యస్. శ్యామశాస్త్రి, ప్రెసిడెంటు, వర్కింగు కమిటీ

CROWN LIFE INSURANCE CO.

ఇండియాగవు హెడ్డాఫీసు 12, కాంపార్టరో, ఫోర్టు, బొంబయి.

ఇండియాకు చీఫ్ యేజంటు, టి. డబ్లియు. బ్రో. సౌత్ యిండియాకు చీఫ్ యేజంటు, వి. ఆర్. సుబ్రహ్మణ్యం, 19/20, లింగచెట్టివీధి, మదరాసు.

రక్షణము - అత్యధికము
వ్యయము - తక్కువ
పూచి - 100%

క్రౌన్‌లైఫ్ యేజంటుతో సంప్రదించినచో మీ కేమియు ఖర్చుకాదు.



లోకల్ స్టాస్టు:—అప్పా అండ్ కో, మెస్సర్సేడ్, మదరాసు.

(44-35)

మృత్యుముఖమునుండి కాపాడెను

చాలకాలమునుండి అతిమూత్రవ్యాధిచే బాధపడుచు మయూరకాయకల్పమును వాడిన యొకరు పై యభిప్రాయమును తెలిపిరి. మయూరకాయకల్పమును వాడుటకు ముందుగా మీకు కావలసిన విషయములన్నియు కలిగియున్న మా పుస్తకమును చదువుడు.

సర్వం దాశ్రమము,

పో. బా. 759, యెగ్మూరు, మద్రాసు. టెలిఫోన్ 8226

ప్రమాదకరమైన జీవితములు

కొందరు స్త్రీలజీవితములు నిరంతరము వాగ్దులచే పీడింపబడుచుండును. వాటిలో కొన్ని జననకాలమందు సంప్రాప్తించినవియు మరికొన్ని చేతులార సంపాదించుకొని గాని లేక భగవంతునిచే మనపై వేయబడినవై యుండుట గాని జరుగును. ఆలాంటి సమయము లప్పుడు వాటి నెదుర్కొనుటకు వేరు ఉపాయ మేదియు లేదు.

స్టైరన్సు టానిక్ వైన్

(కాడ్‌లివర్‌నుండి తీయబడి దానితో ఇనుము సంబంధముగూడ చేరియున్నది.)

శాస్త్రరీత్యా గూడ పరీక్షించబడిన బలవర్ధకౌషధము.

రక్తహీనత, వ్యాధిగ్రస్తు లైనపిదప గలుగు బలహీనత, గర్భము ధరించినపుడును, కీరపమగ నున్నపుడును స్టైరన్సు టానిక్ వైన్ తిరిగి బలము చేకూర్చుటలోను, కరీరపుష్టికిని మామూలు ఆరోగ్యమును సంపాదించుకొనుటకు మిక్కిలి ఉపయోగకారిగ నుండును.

స్టైరన్సు టానిక్ వైన్

STEARNS' TONIC WINE

(కాడ్‌లివరు హయుకాంతము సత్తుతో తయారుచేయబడినది.)

అందరు కెమిస్టులవద్ద దొరకును.

హోల్‌సేలు:—దాదా అండ్ కో, మదరాసు.

సోల్ ఏజంటులు:—మార్టిన్ హారిసన్ లిమిటెడ్, మదరాసు, కలకత్తా, బొంబాయి.

బసవపురాణము వెల 2-8-0

గ్రంథకర్త:—పాల్కురికి సోమనాథకవి పరిష్కర్త:—వేటూరి ప్రభాకరశాస్త్రిగారు

పండ్రెండవ శతాబ్దమున వెలసిన శైవమతప్రతిపాదకమగు ద్విపదకావ్యము. ఇందు శైవమతోద్ధారకుడగు బసవేశ్వరునియు, తత్పూర్వులు, తత్సమకాలీనులు నగు శివభక్తులయు చరిత్రములను సరసమగను, పాఠకులు మనసుకరగి తన్మయులగునట్లుగను, కవి వర్ణించినాడు. గ్రంథమున మృదుమధురములగు జానుదెనుగు పలుకుల జాలువార్చి రచనమున ముద్దులుగురిపించినాడు. గ్రంథము భిన్నభిన్న మండలములకు జెందిన పెక్కు తాళపత్ర మాతృకలతో సరిచూచి పరిష్కరింపబడినది. పాఠాంతరములు సూచింపబడినవి. పరిష్కర్త రచియించిన అమూల్యమగు పీఠిక (129 పుటలు) ఇందు గలదు. ఆకాలపు టపూర్వసారస్వత చారిత్రక విశేషముల లెక్కకు మిక్కిలిగ నందు పరిష్కర్త యేర్పరిచినారు. ఆధునిక కవికుమారుల కిది యత్యంతోపకారకము.

మేనేజరు, ఆంధ్రగ్రంథమాల, నెం. 2, తంబుచెట్టివీధి, మదరాసు.

యి. యం. సి. లిమిటెడ్, మదరాసు.

ఆంధ్రదేశమంతటను ఏజన్సీలను స్థాపించుచున్నాము. కంపెనీ ఖాతాలో అనేకరకముల పరకటలు నిలువజేస్తూ, ఏజంట్లకు నష్టముతో పూచీలేకుండ అమ్మిన మొత్తముమీద కమీషను ఏర్పాటుచేయడమైనది.

ఏజన్సీ మరకటలకు వెంటనే వ్రాసి తెలిసికొనుడు.

మేనేజరు,
P. O. Box. No. 282,
MADRAS.

రైళ్లరాకపోకలు

(1935 అక్టోబరు 1 వ తేది నుండి)

మద్రాసు సెంట్రలుస్టేషనునందు

బండ్లపేరు		బయలుదేరువేళ		వచ్చువేళ
కలకత్తా మెయిలు	రా.	8 30	ఉ.	7 10
వాల్టేరు పాసింజరు		—	ఉ.	10 20
వాల్టేరుఫాస్టుపాసింజరు	రా.	7 30		—
వాల్టేరు పాసింజరు	ఉ.	9 5	సా.	6 10
బొంబాయిమెయిలు	రా.	8 40	ఉ.	5 55
బొంబాయి ఎక్స్‌ప్రెస్	ఉ.	8 30	సా.	5 0
రాయచూరు పాసింజరు	ఉ.	9 20	సా.	3 45
మాచూర్పేట లోకల్	మ.	3 15	మ.	1 45
రేణిగుంట పాసింజరు		—	రా.	9 22
బెంగ్లూరు మెయిలు	రా.	9 30	ఉ.	6 15
బెంగ్లూరు ఎక్స్‌ప్రెస్	మ.	1 0	మ.	2 10
బెంగ్లూరు పాసింజరు	రా.	9 40	ఉ.	5 30
బెంగ్లూరు పాసింజరు	ఉ.	6 20	రా.	7 40
జోలార్పేట పాసింజరు	మ.	12 45	ఉ.	2 0
మలబార్ ఎక్స్‌ప్రెస్	రా.	8 5	ఉ.	7 15
నీలగిరి ఎక్స్‌ప్రెస్	రా.	9 15	ఉ.	6 35
గ్రాండుట్రంకు ఎక్స్‌ప్రె	ఉ.	9 0	సా.	4 20
కాట్పాడి పాసింజరు	సా.	5 30	ఉ	9 40 *
ఆర్కోణం పాసింజరు	సా.	6 30		—

* కాట్పాడి, రేణిగుంటనుండి

మదరాసు, ఎగ్మూరు స్టేషనునందు

ఇండోసిలోను ఎక్స్॥	రా.	9 0	ఉ.	6 30
ధనుష్కోటి ఫా. పా.	ఉ.	11 30	మ.	2 45
తిరువేంద్రం ఎక్స్‌ప్రెస్	రా.	8 0	ఉ.	7 10
మెనోకోట పాసింజరు	ఉ.	7 35	రా.	7 35
తిరువేంద్రం ఫా॥ పా॥	రా.	9 30	ఉ.	5 55
కడలూరు పాసింజరు	సా.	4 5	మ.	11 25
తిరుచునాపల్లి పార్శలు	సా.	10 20	ఉ.	5 25

ఆంధ్రదేశవార్తలు

విలేఖకులకు విజ్ఞప్తి

ఆంధ్రపత్రికయం దేవైన వార్తావిశేషములు ప్రచురింపవలె నని వ్రాయు స్వకీయవిలేఖకులుగాని, ప్రత్యేక విలేఖకులుగాని, యితరులుగాని ఆ యుత్తరములపైవిలాసము 'సంపాదకుడు, ఆంధ్రపత్రిక' యని వ్రాయవలెను. కార్యాలయమునం దెవరిపేరునగాని సంపవలదు. ప్రకటనాది విశేషములను వ్రాయునపుడు 'మానేజరు, ఆంధ్రపత్రిక' అని వ్రాయవలెను. విలేఖకు లీ యంశములను గమనింప విజ్ఞప్తి.

విలేఖకులు వార్తలను పంపునపుడు అవి జరిగిననాడుగాని, మరునాడుగాని పంపవలసియుండు ననియు తెలిసికొనగోరెదము. అటులు పంపకున్న యెడలను ఆలస్యమైనయెడలను ప్రచురణార్హములు గాజాలవు. (సంపాదకుడు)

నరసాపురం

ఆరోగ్య ప్రదర్శనము

నరసాపురం, డిసెంబరు 17:—

నిన్నటిదినము శిశురక్షణాలయమువద్ద స్త్రీల కోజు తక్కటి ప్రోగ్రాము కల్పించుటచేత గ్రామములోని స్త్రీలచేత శిశురక్షణాలయము కిక్కిరిసి పోయినది. స్త్రీలందరకును ఆరోగ్య ప్రదర్శనమును పురిటిండ్లు వగైరా యావత్తున్ను చూపింపబడిన తరువాత శ్రీమతి జి. కమలమ్మ బి, యు ఎల్. టి గారి యిధ్యక్షతక్రింద నొకసభ గావింప బడెను. హెల్తు విజిటరు మిస్సెసు ఐ. డి. ఫిలిప్‌గారు స్త్రీల ఆరోగ్యములు గూర్చియు నులేడి డాక్టరు యన్. అన్నపూర్ణగారు స్త్రీల సామాన్య వ్యాధులను గూర్చియు నుపన్యసించిరి. అధ్యక్షురాలు ఆరోగ్యశిశువార మహోత్సవము యొక్క ఆశయమును దెలిపియుండిరి. బోర్డు బాలికా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలగు శ్రీమతి కె. బాలసుందరమ్మ బియు ఎల్‌టిగారి యాజమాన్యమున బాలికలు ఆరోగ్యనాటకమును బహునిపుణతతో ప్రదర్శించి ప్రేక్షకుల యానందమునకు పాత్రులైరి.

తెలుగు పండితునికి వీడ్కోలు

టెయిలరోన్నత పాఠశాలలో గత 35 సం॥ల పైగానుండి ప్రధాన తెలుగుపండితులుగా నుండిన శ్రీయుత దర్భా జగన్నాథశాస్త్రిగారు పష్టి పూర్తియగుటచే పదవిగుంచి విశ్రాంతి తీసుకొనుచున్న సందర్భమున మొన్న ఆదివారము రోజున వారి గౌరవార్థమై మిక్కిలి ఘనమైన సభజరిగియుండెను. శ్రీయుత అంబారు భానా జయరామారావు గారాసభకధ్యక్షులుగా నుండిరి. సభకు అనేక ప్రదేశములనుండి శాస్త్రిగారి వెనుకటి శిష్యులు హాజరైరి. శ్రీయుత కూచి నరసింహంగారును శ్రీయుతులు దర్భా వెంకట్రామయ్య చాగంటి శంకరశాస్త్రి గాంతి సంపూర్ణాయురారోగ్యములను చేరుచును గోరుచును తోచిన కానుకలతోను లేఖలను పంపియుండిరి, ఇప్పటి విద్యార్థులు శాస్త్రిగారలున్ను సభకు రాజాలక శాస్త్రి గారికి చాయాపటమును వ్రాయించి స్కూలుకు కానుకగా నొసంగియుండిరి. ఆ ఛాయాపటమును బెజవాడ మ్యునిసిపల్ హైస్కూలు హెడ్‌మాస్టరును శాస్త్రిగారి పూర్వ విద్యార్థియునయిన శ్రీయుత ఆత్తిలి సుబ్రహ్మణ్యగారు పంతోషముతో బహిరంగపరచిరి. పూర్వపు విద్యార్థులు అందరు ఏకీభవించి శాస్త్రిగారికి సన్మానపత్రమును రు 680 లు నగదును స్వకానుకగా నొసగి కృతకృత్యులైరి. శాస్త్రిగారి అసిస్టాంటు తెలుగుపండితులు శాస్త్రిగారికి వీడ్కోలు పత్రములను ఉద్వేగోచితముగా వెండిగిన్నెలు ఖద్దరు శాలువలు మొదలగునవియును పారితోషికములుగా నిచ్చియుండిరి. భక్తులనేకులు శాస్త్రిగారిని గూర్చి యుపన్యసించిరి. అన్నిటిని శాస్త్రిగారు తమ సహజవినయముతో అందుకుని అందరికిని వందనములు సల్పించిరి. అధ్యక్షులును పైవేటు పాఠశాలలలోని తెలుగు పండితుల కిట్టి అఖండ సన్మానము మిక్కిలి ఆదరనియం శాస్త్రిగారు ఈసన్మానమున కెంతేనిశనదురని యనుమానవ్యక్తం చించి సభను సమాప్తిజేసినమీదట స్కూలు కార్యదర్శి యగు శ్రీయుత జాగ్రమిల్లి నారాయణమూర్తిగారందరకును వందనముల నిచ్చిరి. శాస్త్రిగారిని గౌరవరీతిని ఊరేగించి సభకు తీసుకొనివచ్చి సభానంతరము అట్లే తిరిగి యింటికి తీసుకొనిపోయి ఆహ్వానసంఘమువారు దించిరి.

అల్పాహారవిందు

తెనాలి, డిసెంబరు 18:—

నిన్న సాయంకాలమున శ్రీ కృష్ణా సాంఘ్య భవనమున గుంటూరుజిల్లాకోర్టు అధ్యక్షులుగా యున్న కోబిన పాలయను నాగయ్య చౌదరి బి. ఏ. బి. యల్. గారి గౌరవార్థమై తెనాలి అతిథి సత్కార సంఘమువారు గొప్ప అల్పాహార విందును నొసంగిరి. (స్వ. వి.)

గుంటూరు హిందూకాలేజి

ఒకవిన్నపము

ఆంధ్రవిజ్ఞాన నాగరికతాభి వృద్ధికి గుంటూరు పూర్వకాలము నుండియు తోడ్పడుచున్నది. ధనకటక విశ్వవిద్యాలయము, తిక్కన, శ్రీనాథ, వేమన, కవివర్యులు, ఆంధ్రవిజ్ఞానమునకు, నాగరికతకు మార్గము చూపెను.

ఆంధ్ర విశ్వవిద్యాలయము మొట్టమొదట కృష్ణానదీతీరమున బెజవాడలో తెరువబడుట, ఆంధ్రదేశమునొక్క జాత్యైక్యత, భాషైక్యత, విజ్ఞానైక్యత అధికారులచే గుర్తింపబడుటకు మొదటినిదర్శనము అప్పుడు నూతనవాంఛలు, ఆదర్శము లంపుట్టిన వి. గుంటూరు స్థల సరుపాయము బట్టియు, విజ్ఞానము బట్టియును కూడ, ఆంధ్ర విశ్వవిద్యాలయ కార్యస్థానమున కర్హత పొందియున్నను, అట్టి యవకాశమును గోల్పోయినది. గుంటూరు పెద్దరాష్ట్ర స్థలముగ అభివృద్ధియై, గత జవాభా లక్షప్రకారము ఆంధ్రదేశములో రెండవస్థాన మాక్రమించినది. విద్యయందు గుంటూరుజిల్లా ముందంజవేసినది. హైస్కూలు స్థానికపంఘములయొక్క నిర్వహణ శక్తికి నిదర్శనముగనున్నది. అన్ని పాఠశాలలందును విద్యార్థుల సంఖ్య త్వరగా పెరుగుచు, స్థానికపంఘముల యొక్క బాధ్యత అధికమగుటవలన యీ ప్రాంతములో నింకొక కళాశాల అవసరమైనది. 1923 లో విశ్వవిద్యాలయ కమిషను గుంటూరు దర్శించినప్పుడును మరల యీ సంవత్సరము దర్శించినప్పుడును, యిచ్చటనింకొక కళాశాల యవసరమని నొక్కి చెప్పిరి. ఆంధ్రవిశ్వవిద్యాలయ సిండికేటు బౌను హైస్కూలుకు జానియరు ఇంటర్మీడియటు తరగతి చేర్చుటకు అనుమతి యిచ్చెను. దీనిబట్టి గుంటూరు హిందూకాలేజి నిజముగా నొక అర్ధశతాబ్దము నుండి విద్యానుభవము కృషి, యొక్క ఫలితము కాని తాత్కాలికోత్సాహము నుండి పుట్టినది కాదని తెలియగలదు.

ఈ కళాశాల యొక్క నిర్వాహకులు ప్రజలతోడ్పాటు లేకుండ ఉన్నతవిద్యకు బాధ్యత వహించుట చాల కష్టము. ఈ సంవత్సరము మా కాళాశాలలో వాణిజ్యవిద్య ప్రారంభింపబడినది. వచ్చే పంచవర్షములో సైన్సుతరగతులను తెరుచుట ఉద్దేశింపబడినది. సైన్సు లేబరేటరీ నిర్మాణమునకు కళాశాల నిర్వాహకులు తమ స్వంతి ద్రవ్యము సహాయ మిచ్చుచు, బౌను హైస్కూలు పూర్వ విద్యార్థులనుండి కూడ సహాయము గోరుచున్నారు. తమ బౌను హైస్కూలు కాలేజి స్థానమునకు వేచున్న యీ సమయములో పూర్వ విద్యార్థులందరు దాని యెడల తమ అభిమానౌదార్యములను చూపెదరు గాక.

ఇట్లు:—పి. కోటిలింగం (అధ్యక్షుడు) ఆర్. లక్ష్మీ నరసింహం (కరెస్పాండెంటు, కార్యదర్శి), ఆర్. లింగన సోమయాజి (ఆర్థికదర్శి, కన్వీనరు), మాజేటి హనుమంతరావు, డి. హనుమంతరావు, ఏ. సీతాపతి, (ఫైనాన్సు కమిటీసభ్యులు.)

చిత్తూరు మునిసిపాలిటీ

చిత్తూరు, డిశంబరు 18:—

నిన్నటిసాయంకాలము 4-30 గంటలకు మ. రా. రా. శ్రీ చేరిమెన్ పి. ఆర్. సంబెరుమాళ్ సెట్టిగారి యధ్యక్షతక్రింద మునిసిపల్‌సభ కూడెను. 9 మంది మునిసిపల్ సభ్యులు హాజరైరి. అప్పుడీక్రింది తీర్మానముల గావించిరి.

1. మునిసిపల్ సభ్యులు, మ. రా. రా. శ్రీ అన్నామలయ మొదలియార్ గారును శేషాచలం నాయుడు గారును కమిషనర్‌వారికి పంపిన ప్రశ్నల కింతవరకు జమిషనర్‌వారు బదులివ్వనందున రాబోవు మీటింగులోపల ప్రత్యుత్తరముల నియ్యవలయుననియును.

2. 1936-37 సంవత్సరముల బడ్జెట్టునంతయు ఛేర్మెన్‌వారితో కలసి 7 గురు సభ్యులకు మించుగా పెట్టవలయుననియును తీర్మానించిరి. ఇంతటితో సభ పూర్తి అయ్యెను.

నంద్యాల

నూనెమిల్లునందు పనివానికి ప్రమాదము

నంద్యాల, డిశంబరు 16:—

నూనెపల్లియం దుండు శ్రీరామచంద్ర ఆయిల్ మిల్లునందు పనిచేయుచున్న ఒక కూలివానికి ప్రమాదము గల్గెను. చిన్న బహ్మనియ్య అను 20 వత్సరముల యువకుడు పనిచేయుచుండగా ప్రమాదవశమున వాని ఎడమకాలు ఆరటేటకు నందు పడినిలిపోయెను. వెంటనే వానిని మునిసిపల్ ఆస్పత్రికి తీసుకొని వెళ్లిరి. అచ్చట ఆసిస్టెంటు డాక్టరుగారు వాని ఎడమకాలిని మోకాలి వరకు తీసివేసిరి. పనివాడు తృప్తికరముగా ఆరోగ్యమును బడయుచున్నాడు. (స్వ. వి.)

శ్రీ రమణజయంతి మహోత్సవ పత్రిక

స్వస్తిశ్రీ యువనామ సంవత్సర బహుళ పరిధావి 1936-వ సంవత్సరము జులై 9-వ తేదీ గురువారము పునర్వసునక్షత్రయుక్త శుభదినమందు తిరువణ్ణామలై శ్రీ రమణాశ్రమములో నూమూలప్రకారము భక్తులచే తెరిగించబడు భగవాన్ శ్రీ రమణమహర్షులవారి జయంతి మహోత్సవ వైభవములలో తమరు పాల్గొని శ్రీ భగవత్ప్రసాదమంది అనందింతురు గాక!

శ్రీ రమణాశ్రమం, తిరువణ్ణామలై. 1-11-1935. } నిరంజనానందస్వామి సర్వాధికారి.

జయపురంలో పుల్లారెడ్డిపేట

దివానుపేరిట క్రొత్తపురము

గుణపురం, డిశంబరు 23:—

ఒ. పుల్లారెడ్డి ఐ. సి. ఎస్. గారు జయపూరు సంస్థానం దివానులు 21 తేదీన యీ పూరురాగా సంస్థానపు ఉద్యోగులు, రయితులు వారికి ఉత్సవముజేసి వారి పేరిట క్రొత్తగ నిర్మింపబడిన నివాసమందిరముల వద్దకు గొంపోయిరి.

పుల్లారెడ్డిపేట నివాసులు వారికి ఘనమగు స్వాగత మొసంగిరి. పెద్దపందిరి కట్టించి అందు సభజేసి, వారిని సత్కరించిరి. మహారాజుగారు స్థలములను ఊరికే యిచ్చినందుకు కృతజ్ఞత దెల్పిరి. సాగుబడికి నీటి సౌకర్యము పంగినందుకు సంతోషము వెలిబుచ్చిరి. అల్పాహారముల విందు జరిగెను. దివానుగారు ప్రత్యుత్తరమిచ్చుచు వారి ఆదరణకు కృతజ్ఞత దెలిపిరి. వారలు కోరిన గోడ్లగ్రాంటునుగూర్చియు, శ్రీ విక్రమదేవర్లబ్బు గ్రాంటుమగూర్చియు మహారాజుగారికి విశ్వాస్య చేయుదు ననిరి.

తరువాత గుణపురం తాలూకా రయితులు విన్నపమును వినిరి. సంస్థానం ఉద్యోగుల విన్నపము నందుకొనిరి. (ఒ. వి.)

పిఠాపురము

ప్రాతవిద్యార్థిసంఘము

ఈనెల 28, 29 తేదీలను స్థానిక హైస్కూలు ప్రాత విద్యార్థిసంఘ వార్షికోత్సవము శ్రీ మాన్ కె. శకకోబాచారి యం. ఎ. యం. ఎల్. గారి అధ్యక్షతను జరుపబడును గాన విద్యార్థులెల్లరును దయచేయ కార్యదర్శు లాహ్వానించుచున్నారు. (స్వ. వి.)

శ్రీ తునిరాజావారి హైస్కూలు యొక్క పురాతన విద్యార్థిసంఘపు 22 వ వార్షికోత్సవము యీనెల 26, 27 తేదీలను శ్రీ రాజావారి హైస్కూలు భవనమున మ-రా-రా॥ అవసరాల వెంకటవర్మ, బి. ఏ. బి. యల్. వకీలు (రాజమండ్రి) గారి అధ్యక్షతను జరుపనిశ్చయింపబడినది. కావున హైస్కూలుయొక్క పురాతన విద్యార్థు లెల్లరు విచ్చేసి దానిని జయప్రదముగ జేయ ప్రార్థితులు.

మద్దాల గంగారామయ్య, కార్యదర్శి.

కీ॥ శే॥ సుగ్గల చంద్రశేఖరంగారి అకాలమరణము

మధిర (సైజాం) నివాసులును, వణిక్ ప్రముఖులును, కీర్తిమంతులును శ్రీసుగ్గల లక్ష్మీనరసయ్యగారి ద్వితీయపుత్రుడును ప్రస్తుతము బెజవాడలో మిల్లు యేజంట్లు సుమాస్తాగానుండి సుగుణత్వమును వెదజల్లి వినయ విధేయత లితరులు నేర్చుకొనుచు జెంటిల్మాన్‌గా, శాంతస్వరూపు డై అచిరాన కీర్తి గడించియు, శ్రీ కనకదుర్గావైశ్య వ్యాయామ సంఘ బల ప్రదర్శనములం దనేక మారులు తమ బలోన్నత్యముల జూపి ప్రజల దృష్టి నాకర్షింపబడినటువంటియు, పిన్నవయస్కులనగు శ్రీ చంద్రశేఖరంగారు ది 16-12-35 తేది మధ్యాహ్నము రెండుగంటలకు తమ 18 వ సంవత్సరమున అకాలమృత్యువుపాలై బడిరి గాన మా సంఘము తరపునను, బెజవాడ బట్టల వర్తక సంఘము తరపునను, వారి అకాల మరణమునకు చింతిల్లుచు, వారి కుటుంబమునకు సానుభూతి తెలియజ్చుచు, వారి మనశ్శాంతికై భగవంతుని ప్రార్థించుచుంటిమి.

చందలూరు రామయ్య, కార్యదర్శి, శ్రీ కనకదుర్గా వైశ్య వ్యాయామసంఘము.

నూతన గ్రంథాలయ ప్రారంభోత్సవము—చివటం

చివటం, డిసెంబరు 15:—

తణుకుతాలూకా, చివటం గ్రామములో, 18-12-35 వ తేది ఉదయం 9 గంటలకు, శ్రీయుత చామర్తి సుబ్బారావు పంతులుగారి అధ్యక్షతను, శ్రీ సరస్వతీదేవిపేరను, గ్రంథాలయ మొకటి తెరువబడెను. గ్రామస్థులును, తదితరులును కొన్ని గ్రంథములను బహుమతి చేసిరి. 11 గురు సభ్యులుగ చేరిరి. 46-0-0 రూపాయలు వసూలయ్యెను, దైవిక ఆంధ్రపత్రిక తెప్పించుటకు తీర్మానించిరి. గ్రంథాలయమును కలగర వెంకన్న చౌదరిగారి యింటనుంచుట కేర్పాటు చేసిరి. (ఒ. వి).

ఒంగోలుతాలూకా రైతుమహానభ

1935 సంవత్సరం డిశంబరునెల 26 తేదీ గురువారము పగలు 1 గంటకు అద్దంకి గ్రామములో రైతుమహాసభ జరుగగలందులకు వారికి గల ఇబ్బందులను ప్రభుత్వమువారికి తెలుపుకొనుటకు శ్రీయుత పాములపాటి వెంకటకృష్ణయ్య చౌదరి యం. యల్. సి. గారి అధ్యక్షతక్రింద జరిగించుటకు ఏర్పాటు చేయబడినది గాన యెల్లరు దయచేయ ప్రార్థితులు.

ఘంటాపాళ్ల చింపిరయ్య, ఆహ్వాన సంఘాధ్యక్షుడు. అద్దంకి, 17-12 1935.

తూర్పుగోదావరి జిల్లా దేశీయవైద్యసమ్మేళనము

బొల్లాప్రగడ సీతారామయ్యగారి అధ్యక్షోపన్యాసము

(స్వకీయవిలేఖరి)

కాకినాడ, డిసెంబరు 22:—

నేడిచట సమావేశమైన తూర్పుగోదావరిజిల్లా దేశీయవైద్యసమ్మేళనమున కధ్యక్షత వహించిన బొల్లాప్రగడ సీతారామయ్యగారిట్లుపన్యసించిరి:—

ఆయుర్వేదమున జీవితమును పెంపొందింపజేయు పద్ధతులు, ఆకలిదప్పుల నడంచి నిత్యనైమిత్తికములయందు ఎప్పటికపుడు నుంచగలిగి మూలికారాజములు, జర నపహరించి నిత్యయౌవనమియ్యగలిగిన రసాయనములు సర్వరోగ హరములగు నసేక లేహ్య గుళికా, ఘృత, చూర్ణపానీయాదివిశేషములు సన్నిహితము గలవు. సక్రమముగ వాటినన్నిటిని తయారుజేసిన చెప్పినయట్లు నడచును. అంతియగాక 'యస్మిన్ దేశే హి యోజాతః తజ్జంత స్యౌషధం హితమ్' అను నార్యోక్తి ప్రకారము. ఆయా శీతోష్ణపరిస్థితులందు పసించు జనులకు నాయాప్రదేశములయందు లభ్యమయ్యు ద్రవ్యములు మిక్కిలి యుపయోగించును. దేశకాల పాత్రముల నెఱింగి వైద్యము నుపయోగించవలెను.

ఇంతియ కాక రోగనిదానమునకు జ్యోతిషము సాముద్రికముకూడ నుపయోగించున. ఆయుర్వేదమునందు జ్యోతిషాభిప్రాయములు కలవు. అనగా గ్రహగతులబట్టి జనులకు కలుగు రోగములు వాటికి కర్మవిపాకచికిత్స మొదలైనవియును, ఔషధసేవ కనుకూలించు తిథి వార నక్షత్ర లగ్నములును, మూలికల సేకరించుట కుపయోగించు దినములును మొన్నొక్కొన్ని రసౌషధములు. మొత్తమువాద ఔషధము లన్నియు చేయుట కుపయోగించు సుముహూర్తములును గలవు.

కాలజ్ఞానముకూడ ప్రతివైద్యునికి ముఖ్యముగ కావలయును. దానివలన కొన్నిలక్షణములనుబట్టి రోగములయొక్క సాధ్యాసాధ్య నిరూపణము, రోగికి గల్గియున్న జీవితము, నిర్ధారణ చేయవచ్చును. రోగులకు గలుగుచుండిన స్వప్నాదులవలన లనగూడ సుఖదుఃఖముల నెఱుంగవచ్చును.

రసవిద్యయందు మనపూర్వ లఖండపరిశ్రమ మొనర్చి రసలింగముల నొనర్చి వివిధపక్వపుల పొందియుండిరి. బంగారము త్రప్పుసము రెండును సమానమాలియని నిరూపించుటకుగాను స్వర్ణవేదులను గనుంగొనిరి, రసమును బంధమొనర్చి అనేకములగు ఔషధములయందు ముఖ్యప్రాణముగ నొనరించిరి. రసమును శోధించి కంచుకాదిదోషముల తొలగించి సార్వజనికోపయోగముగ నొనరించిరి. కష్టపడి సాధనోపదేశములవలన మీలో బుద్ధిమంతులగువారుకూడ నేతత్ఫలితము లందవచ్చును.

జాంతవవిషయములు మొదలగువాటికి ప్రత్యేకములగు నౌషధులేగాక మంత్రములుగూడ మన తంత్రములయందు గలవు. కేవల బీజాక్షరీ మనన ప్రభావముచేతనే సర్వవిషాదులుకూడ తొలంగి సమాపన్నమృత్యులగు కొందఱు రక్షింపబడుచున్నారు. ఈ మంత్ర తంత్రౌషధ సంపుటీకరణము ప్రస్తుతపువైద్యులు పరిశోధనలచే నలవఱచుకొందురుగాక.

ఆయుర్వేదమునందు, వంధ్యాతంత్ర, ప్రసూతి తంత్ర కౌమార భృత్యములు చక్కగ ప్రతిపాదింపబడిన వనుటయేగాని ఆచరణలోనికి తక్కువగ వచ్చినవి. అవి చక్కగ సమన్వయించి ఆచరణలోనికిదెచ్చుట వైద్యుల కర్తవ్యమైయున్నది.

కొలదికాలము క్రిందటివఱకుకూడ ప్రజలలో చాలమందికి దేశీయవైద్యము చేయించుకొనుట యన్న మిక్కిలి భయముగ నుండెడిది. ఎందుచేత ననగా వారలలో రసప్రయోగము క్రమముగ చేయబడక తదనంతర సంజాతవికారములకు క్లేశము లొనగూడునను ప్రాయోవాదము ప్రబలియుండెడిది. అది వారల లోటుకాదు. నిరక్షరకుక్షులును వ్యాధిని దానజ్ఞానశూన్యులును, రసపంస్కారాది వివేకలేకులు నగు వైద్యుల ప్రబలి, హృదయమున నేమియో కాబ్జియమున నేమియో తెలియని బుద్ధిమంతులు వెజ్జుల మనుపేరిట యమభటులగుచుండుటయే కారణము. కావున నన్నివిషయములు చక్కగ గ్రహించి, స్వయముగ కృషి చేయజాలకున్న సోదరవైద్యులవద్ద గ్రహించి చికిత్సావిషయముల నాయుర్వేద మితరతంత్రములకన్న మిన్నయని తెలియజేయుచు దేశీయ వైద్యులు మెప్పుపెత్తుగాక.

కామమూత్రముకూడ వైద్యులకు తెలిసియుండినచో వారలకు మిక్కిలి సహకారిగ నుండును. అయ్యదికూడ నాయుర్వేదభాగములోనికి వచ్చును. సుభగంకరణము, నష్టరాగప్రతిపత్తి, వృష్యయోగములు విపరముగ సాంప్రదాయసిద్ధముగ హృద్గతమగును. కామమును గూడ సరసముగ వినియోగించక దుర్వినియోగము జేసినయెడల నసేక యనర్థము బుట్టిన్నములగును. అతివ్యాప్తి వలన దౌర్బల్యము, ధ్వజభంగము మొదలగునవి కలుగును. అక్రమ లేపములవలన కూకదోషములు గలుగును. కావున సత్పైశ్యమును స్వతస్సిద్ధముగ నన్నివిషయములలోను తెలిసినవాడై యుండిన యెడల రోగులకు ముప్పు కలుగకుండ చేయగలడు. అందులనే భిషగుని దైవముగా నెంచుదురు.

హోమియోపతి (సారూప్యౌషధము) సాంప్రదాయములు కూడ నాయుర్వేదములో గలవు. అందుగూడ నేకమూలికా ప్రయోగములు గలవు. హోమియోపతిలో బింగిలా డ్రగ్గు డోసికి మిల్కు షుగర్ సహకారి యగుచుండగ నాయుర్వేదములో ఒకమూలిక దానికి యోగవాహికయగు మరిచి సహకారియగుచున్నది. వీటినే కల్పయోగములందురు. 1. గుంటకలతుత, మిరియము 2. ముషిణి పిక్కలు, మిరియము 3. కళరి, మిరియము 4 తులసి, మిరియము 5. గలిజేరు (పునర్నవి), మిరియము 6. చెనుదుచిగుళ్లు, మిరియము వగైరాలు. రెండువిధములలోను మర్దనమువలన సహజముగ నున్న జానికన్న విశేషశక్తు లుత్పన్నమగుచున్నవి.

ఇప్పుడు, ప్రస్తుతపు వైద్యములయం దుండిన విధానములకువలెనే పూర్వము ద్వివిధమగు వస్తికర్మ యుండెడిది. ప్రస్తుతపు టాయుర్వేదజ్ఞులు గూడ నవి యాచరించుచున్నారు.

ఆయుర్వేదౌషధములు లమూల్యములు. అందు రత్నములు, బంగారము, రజతము, సమస్తధాతువులు, మంచిముత్యములు, ప్రవాళము, గోరోచనము, కస్తూరి మొదలగు మిక్కిలి విలువగల వస్తువులు, చేరును. వైద్యుడు ద్రవ్యలోభమున జేసి వాటిని చేర్చుట మానివేయక శాస్త్రవృష్టవిధానమున సంపుటీకరణ మొనర్చినచో నవి మృత్యుంజయము లగును.

పై వస్తువులేగాక పాషాణములు, ఉపపాషాణములు, సర్పవిషము, నాభి మొదలగు ప్రమాదకరమగు వస్తువులుకూడ జేరుచుండును. కావున వాటివాటి విధులచే నయ్యవి చక్కగ శుద్ధిచేసి ఉపయోగించవలెను. సాధ్యమైనంతవరకు చికిత్సలలో నట్టివస్తువుల నుపయోగింపకుండుటయే మంచిది.

పూర్వము పుళకములు పెట్టుట మొదలైనవాటియం దిన్ని పిడికలలో పుళము పెట్టవలె ననెడి యాచారము గలదు. కాని యొళ్ళొక్కపుడు వాటి పరిమాణములబట్టి అగ్ని మారుచుండును. కాబట్టి యింతకూకముగల పిడికలచే పుళము పెట్టిన బాగుండునని యేర్పఱచుకొనుట మంచిది.

పూర్వపు వైద్యులందరు మూలికలను ద్రవ్యముల నన్నింటిని స్వయముగ నెఱుంగుదురు. ప్రస్తుతపు వైద్యులు విశేషపరిశ్రమ చేయక మూలికాక్రిత యొసంగిన ద్రవ్యములనే వాడుచుండుట కలదు. విక్రేతలుగూడ నప్పుడప్పుడు పొరపాటుపడుటయు తగినవి లేనప్పుడు మఱియొకటి యిచ్చుటయు గూడ గలదు. అందుచేత మండలమండలి వైద్యులందఱును సమావేశమగు నప్పు డాయావార లెఱింగిన మూలికలగూర్చి యుపన్యసింపుదు, ప్రత్యక్షముగజూపుచుండినచో చాల బాగుండును. మండలకేంద్రమున అన్ని మూలికలు గలిగిన కొట్టుగూడ దేశీయసంఘము తరపున నుంచినచో వైద్యులకు పొరపాట్లు కలుగవు.

ఈ కాలమున నెచ్చటజూచినను దేశీయవైద్యశాలలయందు కామధములు విక్రయింపబడుచుండుటచే వర్తకపరిణి ఆ యౌషధము లన్నియు తయారుచేయబడి సరియగు ఫలితముల నీయకుండుటయేగాక మీదుమిక్కిలి నపాయకరములుగ గూడ పరిణమించుచున్నవి. అట్టివురవస్థల నందనీయక దేశీయవైద్యసంఘము తరపున ఆయుర్వేదౌషధశాలలను బరీక్షింపుచు, పరీయగుకీతిని చేయుచుండునటుల జూచుచుండుటయును, వీదల కందుబాటులో నుండునటుల చేయుటయు ప్రతి వైద్యునియొక్కయు, వైద్యసంఘముయొక్కయు విధియై యున్నది.

వైద్యునికి కోపము, విస్తారధనకాంక్ష, లోభము, మద్యపానము మొదలగు దుర్గుణములుండకూడదు. దైవభక్తి, ఏకాగ్రత, కార్యములయందు త్వరితము, సూక్ష్మగ్రాహ్యము మొదలగు సద్గుణము లుండవలయును. సర్వకాలపర్యావస్థలయందును, సంతృప్తి, సంతోషము, జాగ్రత్త, నిష్కామ్యము గలిగియుండవలెను. అసత్య మాడకూడదు. అశ్లీలము మాట్లాడగూడదు. స్త్రీల యెడల మర్యాద చూపవలయును. వారల నవమాన పఱుపకూడదు. పవిత్రత కలిగియుండవలెను. కఠినముగ మాట్లాడకూడదు. సాధ్యమైనంతవఱకు తనకు తెలిసిన విషయములు యితరులకు దెప్పవలయును. తెలియని విషయముల నితరులనుండి నేకరింపవలయును. రోగికి తనయెడల విశ్వాసము కలుగునటుల ప్రవర్తింపవలయును. రోగివిషయమున సోదర ప్రేమ కలిగియుండవలయును. ఆత్మగౌరవము పీడరాదు. ఈ లక్షణములు గలిగిన వైద్యుడైప్పుడును జయము పొందును.

మనము తిను ప్రతిపదార్థముగూడ నౌషధీసంజనిత మేయగుచున్నది. జాంతవపదార్థములుగూడ వాటి వాటి స్వభావాదులనుబట్టి వింతగుణముల నొసంగును. ప్రతిద్రవ్యమునకు వైద్యశాస్త్రమున రస, వీర్య, గుణ, విపాక, శక్తి ప్రభావములను నాలుస్వభావముల నేర్పఱిచిరి. కొన్నికొన్ని పదార్థము లితరపదార్థములతో గూడుకొనుటవలన విపరీతములగు రసములు గుణములు శక్తులు నుత్పన్న మగుచున్నవి. కాబట్టి బుద్ధిమంతుడగు వైద్యుడు సాధారణముగా పదార్థవిజ్ఞాన శాస్త్రమున పూర్తిగా జదువవలయును. అది వైద్యశాస్త్రమునకు పునాదిగా పరిగణింపబడును.

తరువాత ద్రవ్యగుణము లెస్సగా బరిగణింపవలయును. ఆయావిషయములందు పూర్వులగ్రంథ శంబుగడించిరి. ఇతర దేశతంత్రములలోను లేని 'పథ్యాపథ్యము' దేశీయవైద్యతంత్రములలో గలదు. విరుద్ధాహారనిరసన, నష్టపదార్థసేవనయందు గలదు. ఆవిషయమెంతయు సమంజసముగ నున్నది. ఏమనగా ప్రతిపదార్థమును ప్రత్యేక గుణము కలిగియున్నది. అటులనే సమానగుణములు కలిగిన యౌషధముల నుపయోగించుచున్నప్పు డాయా రోగములనుగూడ గమనించి వాటి కనుకూలములగు నాహార పదార్థములనే యుపయోగించుచున్న యెడల నెంతజాగుంతనో బుద్ధిమంతులకు తెలియగలదు. "పథ్యేసతి గదార్తస్య కిమౌషధ నిషేవణమ్" అటుల నొనర్చుటవలన రోగములు తెస్సనాపిడి నిశ్శాంతరోగ్యము కలుగును.

ప్రభావమనునది సర్వసామాన్యముగా బోధపడుటకు వలనుపడదు. అందులకు నుదాహరణపూర్వకముగ పెద్దలు పలువిచ్చిరి. అతిశీఘ్రజ్వరము లందు సహదేవిమేనును శిరస్సునందు జటలో ధరించిన తీవ్రమగు జ్వరము రెండుఘడియలలో (ముహూర్తము 48 నిమిషములు) నివారణ మగును. ప్రసవకాలమున సత్యంతముగ కష్టపడుచున్న నారీమణికి తెల్లగురిందచే రామెచేత తుటికన వ్రేలుచుట్టు తిరుగగలిగినంతముక్కను మొలలో గట్టిన శీఘ్రముగ సుఖప్రసవము గాంచును. అటులనంటే విషయములనే ప్రభావము లందురు. కొన్నికొన్ని మూలికారాజముల కక్షలు 20 లగాయతు 48 సం॥ ల వఱకు మానవశరీరమున నిల్చియుండగలవు. అట్టివిషయముల నవధరించి పైకితెచ్చుట మీకర్తవ్యమై యున్నది.

ప్రస్తుతము మీరు మండలసంఘము నేర్పఱచియున్నారు. అటులనే ప్రతి 5 గ్రామములకు ఒక సంఘముండి అట్టిసంఘములుండి తాలూకా ఒళ్ళొక్క ప్రతినిధి, అట్టి తాలూకాసంఘము సంఘములకులలో ప్రతిసంఘమునుండి మండల సంఘమునకు 5 గురు ప్రతినిధులు నెన్నుకొనబడినచో సంఘనిర్మాణము చక్కగా నుండును.

ఇకను ప్రముఖులనేకు లీసభను కార్యక్రమమున పాల్గొనుచున్నారు. కావున నేను విరమించిన భాగుండును సన్నిహితసభ కధ్యక్షునిగ నేర్పఱచిన ఆహ్వానసంఘమువకు, సభవారికిని అభివందనము లొనర్చి, సభాకార్యక్రమము నొనరించెదను.

విశాఖపట్టణము

నూతన పురపాలక సంఘభవనము

(స్వకీయవిలేఖరి)

విశాఖపట్నము, డిశంబరు 21:—

సముద్రతీరమున నూతనముగా నిర్మించిన పురపాలకసంఘభవనము పూర్తి యైనది. నిన్నరాత్రి గృహప్రవేశమహోత్సవము వైభవముగా జరిగెను. విశాలమయిన ఆ భవన మంతటను పచ్చతోరణములను, విద్యుద్దీపములను అలంకరింపబడెను. సభ్యులకు పాయసపునిం దొపగబడెను. శ్రీయుత తెన్నేటి విశ్వనాథముగారు ఉపన్యసించుచు, భవనమును చక్కగ నిర్మించిన కంట్రాక్టరుగారిని పూలమాలతో గౌరవించిరి. పురపాలక సంఘ కార్యాలయము ఈ నూతన భవనములోనికి మార్చబడెను.

గతవారము జరిగిన పురపాలకసంఘసభలు శ్రీయుత తెన్నేటి విశ్వనాథముగారు కాంగ్రెసు స్వర్ణోత్సవమున విశాఖపట్నము పురపాలక సంఘమువారు పాల్గొనవలె ననియు అందుకు రెండుపందలరూపాయలు వ్యయపరుపవలె ననియు ఒక తీర్మానమునకు పెట్టిరి. తీర్మానమును శ్రీయుత కొల్లూరు సూర్యనారాయణగుప్తగారు బలపరచిరి. తీర్మానము ఓటుకు పెట్టగా ఏకగ్రీవముగా ఆమోదింపబడినది.

విశ్వబ్రాహ్మణసంఘ వార్షికోత్సవము

విశ్వబ్రాహ్మణసంఘ తృతీయ వార్షికోత్సవము పురమందిరములో జయప్రదముగా జరిగెను. శ్రీయుత సెట్టిలక్ష్మీ నరసింహముగారు అధ్యక్షత వహించిరి. శ్రీయుతులు పొడుగు రామబ్రహ్మము ఆచార్యులు, సున్నం వీరరాజాచార్యులు, బందరు సన్యాసి లింగాచార్యులుగార్లు ఆశీర్వాదపద్యములు చదివిరి. శ్రీగంటి జోగిసోమయాజులు, గానాల రామమూర్తి, ఎర్రోజు మాధవాచార్యులుగార్లును మరికొందరును

ఆంధ్ర రైతాంగ విద్యాలయము

1936 ఏప్రియలులో తెరువబడును

రైతు వుద్యమమందు కృషి చేయుచున్న, రైతాంగమును సేవింపదలచిన యువకులు, యువతులకు ఆర్థిక రాజకీయ వ్యవహారములందు తగిన తరిఫీదునకు యిచ్చుటకై, ఆంధ్రదేశపు రైతాంగ విద్యాలయపు మూడవ సమావేశము 1935 సంవత్సరం ఏప్రియలు 20 తేది లోపల ప్రారంభింపబడును. ఇదివరకువలెనే, గుంటూరు జిల్లా నిడుబ్రోలులందలి. శ్రీరామా-నీడు విద్యాలయభవనములందే, రైతాంగ విద్యాలయము వడుపబడును. అందలి, రాజకీయార్థిక గ్రంథాలయము విద్యార్థులకు గా తెరవబడును. పూర్వమువలెనే విద్యాలయ వ్యవహారములను, శ్రీ జి. "లక్ష్మీనారాయణ, యం. పి. బి. యల్ గారును, వసతి గృహ వ్యవహారముల శ్రీవన్నవనేని మల్లయ్యగారును చూచెదరు.

రైతువుద్యమమందు, జాతీయోద్యమమందు, కృషిచేయుచు, వివిధ రాజకీయార్థిక వ్యవహారముల గురించి పాండిత్యము పొందిన నాయకులు పుపన్యాసముల నిచ్చెదరు.

ప్రతి విద్యార్థియు వసతిగృహనిర్వహణము నకై నెలకు రు॥ ౫ యివ్వవలసి వుండును. ఈ సంవత్సరముకూడ విద్యాలయం ఆరు లేక యెనిమిది వారములవరకు సాగింపబడును.

గో. రంగనాయకులు
ప్రిన్సిపాలు.

రైతు వుద్యమము

బెంగాలులో
ఆచార్యరంగాగారి ప్రచారం

కలకత్తా, డిశంబరు 20:—

కటకంనుండి పదునెనిమిదవ తేదీ ప్రొఫెసరు రంగాగారు యిచ్చటికి కలకత్తాకు చేరిరి. ఇచ్చటి కాంగ్రెసు, హిందూసంఘ రైతునాయకులను 18,19 తేదీలలో కలుసుకొనిరి. శాసనసభా సమావేశమునకు వెళ్లి, ఋణవిముక్తి బిల్లు చర్యలను విరిరి. కొందరు శాసనసభా సభ్యులు రైతు వుద్యమ ప్రాపకమునందు సహకారము చేసెదమని, చేసు సాయంత్రం, రైతు సేవకుల సభ జరుగనున్నది. అందు బెంగాల్ రైతుసంఘము స్థాపింపబడెవన్నను. రైతుల కష్టనిష్ఠుర్యముల కనుగొనుటకొక విచారణ సంఘము, శ్రీ మౌలానా ఫజలుల్‌హక్, యం. యల్. ఎ. గారి అధ్యక్షత క్రింద యేర్పడవచ్చును. ఇతర రాష్ట్రములలోవలె కాక, బంగాళమునందు హిందూ జాయకులు జమీందారులు, సాహుకారులై వుండుట, మహమ్మదీయ జనసామాన్యము రైతాంగమునకు చెందినవారై వుండుట తటస్థించియున్నది. అందువలన, మహమ్మదీయులు, నిమ్నజాతులతో కూడిన, ప్రజాపార్టీవారు, కాంగ్రెసు సోషలిస్టులే హెచ్చుగా రైతు వుద్యమమందు ఉత్సాహము పొందుచున్నారు.

ఈ నెల 22 తేదీన ఆలహాబాదులో వుండి, అచ్చటి రాష్ట్ర రైతుసంఘ పెద్దలతో సంప్రతించి, 23 తేదీకి రంగాగారు నాట్నాకు చేరెదరు. తిరిగి 28 తేదికి ఆంధ్రదేశానికివచ్చి కాంగ్రెసు జూబిలీ వుత్సవమందు వారు పాల్గొనవచ్చును. (స్వ. వి.)

మూడవ వైద్య విద్వత్సమ్మేళనము

(మాప్రత్యేకవిలేఖరి)

బెజవాడ, డిశంబరు 20:—

బెజవాడయందు శ్రీ రామమోహనధర్మపుస్తకభాండాగారము హాలునందు ఈ నెల 27, 28, 29 తేదీలందు శ్రీయుత మీర్జాపురం రాజాగారి అధ్యక్షతనున్ను ప్రారంభికులు వైద్యరత్న డాక్టర్ పడంగి వెంకటసుబ్బారావుగారు, బి. యస్. సి., ఎల్. సి. పి. యస్. ఆయుర్వేదాచార్యులు ప్రారంభికులుగను, ఆంధ్రవిద్వత్ వైద్య పరిషత్తునకు ప్రాణాచార్య! చీమలకొండ సూర్యనారాయణశాస్త్రిగారు అధ్యక్షులుగను శ్రీయుత పెద్దప్రోలు సూర్యనారాయణరావుగారు ప్రారంభకులుగను రెండవ రామమోహన ఆయుర్వేద శతాబ్దాలా పట్టభద్రుల సమ్మేళనమునకు వైద్యరాజ ద్విభాష్యం వెంకటేశ్వర్లుగార్లుగారు అధ్యక్షులుగను, ఆయుర్వేదాచార్య వెంపటి కోటేశ్వరశాస్త్రిగారు ప్రారంభకులుగను దీనికి అర్గనైజరు శ్రీమాన్ కవిరాజ ప్రతివాదిభయంకర కృష్ణమాచార్యులుగారుగ నుందురు. మరియు ఈ నెల 30, 31 తేదులందు ఇచ్చటికి సామీప్యమునగల కొండపల్లిగ్రామమందు ఓషధీ ప్రస్థానము జరుగును. దానికి రాజవైద్య అగ్నిహోత్రం విజయసారథి హకీం జుల్‌కర్ నయిన్ సాహెబుగారు ప్రారంభకులుగను ఉందురు. దీనికి అర్గనైజరు ఆయుర్వేదవిశారద చక్రవర్తుల నరసింహాచార్యులగారు ఉందురు. కావున ఏతత్పక్షలకు ఆయుర్వేద వైద్యవిద్యాభిమానులు వచ్చి తమప్రోత్సాహమిస్వవలసినదిగా ఆహ్వానసంఘాధ్యక్షులగు డాక్టర్ ధర్మపురి గోవిందరాజులనాయుడుగారున్ను కార్యదర్శులగు వైద్యవిద్వాన్ కంభంమెట్టు విష్ణువర్ధనరావు ఆయుర్వేదాచార్య శిష్టా సుబ్రహ్మణ్యశాస్త్రి గారులు కోరుచున్నారు.

గుడివాడ

(స్వకీయ విలేఖరి)

ఆరోగ్యశిక్షవారము

గుడివాడ, డిసెంబరు 17:—

పరుసోకండవ జాతీయ ఆరోగ్యశిక్షవార మహోత్సవములు ఈపట్టణమున జయప్రదముగ జరుపబడి మొన్నటిదినముతో సమాప్తిజెందెను.

కాంగ్రెసు స్వర్ణోత్సవము

కాంగ్రెసు స్వర్ణోత్సవమును మిరుల వైభవోపేతముగ జరుపుటకుగాను పట్టణకాంగ్రెసు సంఘమువారు విశివియైనయేర్పాట్లు చురుకుగ సాగించుచున్నారు.

శుద్ధిప్రచారము

గుంటూరు ఆంధ్రశుద్ధి సంఘమువారి ప్రచారకులగు శ్రీయుత సుంద్రు వెంకయ్యగారు కైకలూరు తాలూకా కలిదిండిపేటవారు గురువాయపాలెంలో పదునాల్గు కుటుంబములలోని అరవది ఒక్కముంది సి. యం. యస్. మతమునకు చెందిన క్రైస్తవులకు ఆర్యసమాజపద్ధతుల ననుసరించి, యజ్ఞవేదికయెదుట హిందూమతదీక్ష నొసంగిరి. వీరెల్లరికిని హిందూనామము లొసంగబడెను. ఇప్పటికి అనగా 1-1-34 లగాయతు సేకరింపబడిన యీ శుద్ధిసంఘమువారిచేతను, యితరులవలనను 375 కుటుంబములకు చెందిన 1283 మంది క్రైస్తవులు హిందూమతములోనికి దీసుకొనబడిరి.

ఆంధ్రమహాసభలు

ఈ డిసెంబరు నెలలో గుడివాడలో జరుగనటుల ప్రకటింపబడిన ఆంధ్రకేశరి మహాసభ, ఆంధ్రగ్రంథాలయమహాసభ, ఆంధ్రసోషల్ పరిషత్తు, ఆంధ్రవ్యవసాయ పనివారలమహాసభ, కృష్ణాజిల్లా పరపతి సంఘముల మహాసభ మొదలగు మహాసభలన్నియూ, యీ నెలలోనే కాంగ్రెసు సువర్ణోత్సవములం జరుగనుండుటచే ప్రస్తుతము అపికేయబడినవి.

రాలీబ్రదర్సు యుద్యోగులపై మోసపు కేసు

గోడౌను సూపరింటెండెంటు తరువాయి సాక్ష్యము

(స్వకీయ విలేఖరి)

కాకినాడ, డిసెంబరు 17:—

కాకినాడ హెడ్‌క్వార్టర్స్ డివిజనల్ మేజిస్ట్రేటుయెదుట రాలీబ్రదర్సు కాకినాడ బ్రాంచి వారి యుద్యోగములోనుండిన (1) సబ్ ఏజంటు టి. వి. కృష్ణస్వామినాయుడుగారి పైనను (2) బజారు అసిస్టెంటు ఎం. సుబ్బరామయ్యగారి పైనను (3) క్లార్కు కె. రంగరావుగారిపైనను (4) గోడౌనుకీపరు పి. ఎక్. వైద్యనాథయ్యగారిపైనను (5) అసిస్టెంటు గోడౌనుకీపరు, ఎ. శ్రీరాములు నాయుడుగారిపైనను 200 ఆముదాల బస్తాలు మిస్ ఆప్రోప్రియేటు చేసినట్లు పెట్టబడిన నేరమును గురించి జరిగిన ప్రాసిక్యూషను తరపున హిస్టాంతోపస్‌గారి సాక్ష్యమున్నూ కొంతవరకు వాస్సిలియాడిస్‌గారి సాక్ష్యమున్నూ యిదివరలో యీపత్రికయందు ప్రచురింపబడెను.

నేటిదినమున కాకినాడ బ్రాంచిగోడౌను సూపరింటెండెంటు వాసిలియాడిస్‌గారి తరువాయి సాక్ష్యము తీసికొనబడెను.

ప్రాసిక్యూషను తరపు 3 వ సాక్షి వూడా జబార్దస్తును ప్లీడరు శ్రీ చక్రపాణినాయుడుగారు పరీక్షించిరి. ఆయన స్టాకు ఆర్కౌంటులో 3-8-35 తేదీని 200 ఆముదాలబస్తాల జమయు 5-9-35 తేదీని రాలీకంపెనీవారికి అమ్మకమ్ము ఈ సంగతులను గురించి సాక్షి చెప్పెను.

శ్రీకుసుమహరనాథాయణమహః

"హరనాథ ప్రభువు"

హరనాథుని జన్మదినోత్సవము ప్రతి సం॥ అన్యమండలములందు జరుపబడు చుండినేగాని మన ఆంధ్రమండలములో జరుపబడి యుండలేదు. ఆంధ్రసోదర, సోదరీమణులెల్లరు ఆంధ్రమండలములోని ప్రథమాశ్రమములను తగురీతిని ప్రోత్సహించి రాబోవు జన్మదినోత్సవము మన ఆంధ్రదేశములో జరిపి, అమరాజీవుని కుసుమ సమారాధనను సేవించుభాగ్యము కలుగజేయుగుగాక యని ఆశించుచున్నవాడను.

నాగుమంత్రి సన్యాశిరావు,
వూడిమడక, 17-11-35.

ASK FOR ANDHRADAIRY ఆంధ్రడైరీ

కోర్టు పాకెట్ జమ్ పైజులు.

ఆంధ్రమున తెలిగించిన డైరీ.

ఆంధ్ర పబ్లిషింగ్ హౌస్,
P. B. 142, మదరాసు.

గనో క్వెల్

అన్ని పెగలను ఒక్క రోజులో పోగొట్టును. గుణము లేదనువారికి బహుమాన మిచ్చెదము. ఇతర రోమధరులకు లోబడక కేసులలో సహితము నిదిరుదుగ్గుడు. కేట్లాగ ఉచితం.

ఈశ్వర ఫార్మసీ, పాలకొల్లు.
బ్రాంచీ విశాఖపట్టణం.

ఆంధ్ర కాలేజి ఆఫ్ కామర్సు, రాజమండ్రి

ఆర్. ఏ. పరీక్షలు,
చెన్నపట్నం సెంటరు

రాజమండ్రిలో ఆర్. ఏ. పరీక్షకు చదువుటకు ఇండియా గవర్నమెంటువారు ఆంధ్రకాలేజి ఆఫ్ కామర్సును రికగ్నైజు చేసినసంగతి యిదివరకే తెలిపియుంటిని.

ఇందు యీపరీక్షకు చదువుచున్నవారు కొందరున్నారు. ఇదివరలో ఆర్. ఏ. పరీక్షకు చదివినవారు యిపుడు చదువుకున్నవారు 1936 సం॥రంలో ఏప్రియలులో పరీక్షకు హాని జరుగుటకుగాను చెన్నరాజధానిలోనివారంతా చెన్నపురి వెళ్లవలెను. అటుల వెళ్లకుండ లేకుండా రాజమండ్రిలోనే సెంటరు పెట్టినచో హాజరగుటకు యిష్టమున్నవారెందరున్నారో అట్టివారు తమ అభీష్టమును యీ నెలాఖరులోగా యీ దిగువ ఎడ్రెసునకు తెలుపగోరుచున్నాను.

శ. సుబ్బారావు
కార్యదర్శి
ఆంధ్రకాలేజి ఆఫ్ కామర్సు, రాజమండ్రి.

అరవ తూర్పుగోదావరిమండల
గ్రామపాలక మహాసభ

ది 28-2-35 తేదీ శనివారం పగలు 1 గంటకు రాజోలు తాలూకా రాజోలు గ్రామంలో లక్ష్మీనీమా హాలులో కాకినాడ వాస్తవ్యులు మజా-శ్రీ కొమ్మిరెడ్డి కేశవరామమూర్తి నాయుడు, (B. A. & M. L C.) గారి అధ్యక్షత క్రింద పై సభాసమావేశము జరుపబడునుగాన మండలములోని గ్రామపాలక సోదరులందరూ విచ్చేయ ప్రార్థితులు.

కంతేటి వెంకట్రాజు గ్రా॥ ము॥
అంతర్వేది పాలెం,
ఆహ్వాన సంఘాధ్యక్షుడు.

బొల్లాప్రగడ సుబ్బారావు,
కరణం మలికిపురం.

ర్యాలిసీతారామమూర్తి కరణం
రావులపాలెం,
ఆహ్వాన సంఘ కార్యదర్శులు.

శ్రీవరదరాజమ్మ గ్రంథనిలయము

బేస్తవారపేట, డిశంబరు 20:—

19-12-35 వ తేది గురువారము శ్రీ వరదరాజమ్మ గ్రంథనిలయసభ్యులు సదరు గ్రంథాలయమున సమావేశమైరి. ప్రార్థనానంతరము శ్రీ మట్టా అట్లారయ్యగుప్తగారు అధ్యక్షులుగ నెన్నుకొనబడిరి. కార్యదర్శి తరపున వి. సుబ్బరాయుడుగారు గ్రంథాలయ ప్రస్తుత పరిస్థితుల వివరించుచు నివేదికను చదివిరి. అవసరమగు నిబంధనలు తయారు చేయుటకు కార్యకర్తలువారిని కోరుచు తీర్మానింపబడెను. సాలుకు 0-4-0 కు తక్కువ కాకుండా చందా నిచ్చువారు సభ్యులుగా నిర్ణయింపబడిరి. గ్రామములో గ్రంథాలయాభిరుచి కల్గుటకుగాను నాలుగు సెంటర్లేర్పరుపబడి ఆయా సెంటర్లకు సెక్రటరీలు నియమింపబడిరి. పరం చందాకు తమ ఆంధ్ర దిన భారతీ పత్రికల పంపుచున్న శ్రీ దేశోద్ధారక, నాగేశ్వరరావుపంతులుగారికి 7 సం॥నుండి తమ త్రిలింగపత్రిక మచిలీపట్నం పంపుచున్న భాషోద్ధారక వాచిల్లి వేంకటేశ్వరులవారికి వందనము లర్పించుటతో సభ ముగిసెను. (ఉ. వి.)

ఆంధ్రవిద్వద్వైద్యపరిషత్తు

3 వ వైద్యవిద్వాన్ సమ్మేళనము
ఓషధీప్రస్థానము, బెజవాడ

ఆహ్వానము

పై సమావేశములు డిశంబరు 27, 28, 29 తేదులలో శ్రీరామమోహన లైబ్రరీ హాలునందు శ్రీ రాజా వెంకట్రామయ్యప్పారావు బహద్దరు ఆఫ్ మీర్జాపురం ఎం. ఎల్. సి. గారి.

అధ్యక్షతను జరుపబడును

వైద్యులను వైద్యాభిమానులను తప్పక దయచేయగలందులకు కోరుచున్నాము.

వైద్యవిద్వాన్ కంభంమెట్టు
విష్ణువర్ధనరావు,
ఆయుర్వేదాచార్య
శిష్టా సుబ్రహ్మణ్యశాస్త్రి,
సంయుక్త కార్యదర్శులు.

పరుదు కావలెను

మంచి గౌరవ మర్యాదలు గల ఆంధ్ర నియోగి కుటుంబమునకు చెంది, రూపురేఖ విలాసవతియు, విద్యాబుద్ధులు గలిగినట్టియు, 15 సం॥లు వయస్సుగల, ఒక చక్కని బాల వితంతువుకు, మంచి స్థితిగతులు గల్గియుండి 30 సం॥లకు మించని వయస్సుగల నియోగివరుడు కావలెను. వివరములు కోరువారు దిగువ చిరునామాపై ఆశా పోస్టేజి పంపుచూ వ్రాసిన బదయగలరు.

యల. వీ. శేషగిరిరావు,
కార్యదర్శి.
వి. వి. యస్. సభ, తెనాలి.

కూలీ సంరక్షణ సంఘ కార్యదర్శి

అరెస్టు చేయబడుట

(స్వకీయ విలేఖరి)

తెనాలి, డిశంబరు 28:—

తెనాలిలో యిటీవల స్థాపింపబడిన కూలి సంరక్షణ సంఘమునకు సెక్రటరీగానున్న శ్రీయుత ముక్తివి మానవాచారిగారిని నిన్న సాయంకాలం 6 గంటలకు అరెస్టుచేసి రనియు సదరు సంఘ కార్యాలయమును, ప్రింటింగు వర్కు యూనియన్, కార్యాలయమును, సదరు కార్యదర్శిగారి గృహమును, సోదా చూచిరనియు తెలియుచున్నది.

హిందీపుస్తక భాండాగారము

శ్రీయుత పండిత ప్రజానందన శర్మగారిచే తెనాలి గాంధి చౌకందు హిందీ పుస్తక భాండాగారమునందు నూతనముగా ప్రారంభోత్సవము గావింపబడెను.

అఖిలభారత చిత్రకళా ప్రదర్శనము

కాకినాడ

కాకినాడ, డిసెంబరు 19:—

ఆంధ్ర రాష్ట్రీయ మహాజన సభా సందర్భమున జరుగబోవు అఖిలభారత ఖాదీ స్వదేశీ ప్రదర్శనముతో పాటు చిత్రకళా ప్రదర్శనము కూడ జరుపుటకు నిశ్చయింపబడినది. వివిధాకముల చిత్రకారులకు బంగారు, వెండి పతకములు బహుమతులు లొసంగబడును. కావున చిత్రకారులందరు పోటీచేయ ప్రార్థితులు.

అనేక రైల్వే అధికారులు చిత్రకారులు, సామానులు కు ప్రదర్శనులకు పంపుటకు త్రగింపు రేటులు ఒసంగిరి. అందుకు కావలసిన ఫారంలు ముందుగా మావద్దనుంచి పొందవచ్చును.

ఈ ప్రదర్శనము జనవరి 1) వ తేదినుంచి 28 వ తేదివరకు పైండా వెంకట చలపతి పుర మందిరమున జరుగును. ఖాదీ స్వదేశీ ప్రదర్శనము పురమందిరపు ఆవరణలో వేయబడు స్టాల్సులో జరుగును.

* * * *

అఖిలభారత ఖాదీ స్వదేశీ ప్రదర్శనము

కాకినాడ, డిసెంబరు 20:—

కాకినాడ, 10-1-36 నుంచి 28-1-36 వరకు జనవరిసెలలో జరుగబోవు అఖిలభారత ఖాదీ స్వదేశీ ప్రదర్శనము పైండా వెంకటచలపతి పుర మందిరమున జరుపుటకు నిశ్చయింపబడినది. టౌన్ హాలులో చిత్రకళా ప్రదర్శనమున్ను, తూర్పు వైపునున్న స్థలములో ఖాదీ స్వదేశీ ప్రదర్శనమున్ను జరుపుకొనుటకు జిల్లా సంఘమువారు దయతో అంగీకరించిరి. ఆంధ్రరాష్ట్రీయ మహాజనసభ, ఇతర సభలు, వినోదములు జరుపుటకు స్టాల్సుకు మధ్యగా చక్కని షామియానా నిర్మింపబడును. ప్రదర్శనము జనవరి 10 వ తేదినుంచి 28 వ తేది వరకు జరుగును. స్టాల్సుకు దరఖాస్తులు వచ్చుచున్నవి. 1934 సం॥లో వలెనే ఇప్పుడు కూడా ప్రదర్శనము చాలా జయప్రదముగా జరుగునని భావించుచున్నాము. రాష్ట్ర సభలు కూడా ఇప్పుడు జరుగనున్నవి. కనుక ప్రదర్శనమునకు కూడా ముందుకంటె ఇప్పుడు ప్రాముఖ్య మెక్కువగును.

చిత్రకళా ప్రదర్శనమునకు చిత్రములను పంపవలసినదని చిత్రకారులందరిని కోరుచున్నాము.

కార్యదర్శి.
(సం) మండపాక రంగయ్య,

"సాటిలేని సౌందర్యము"

ELISSA LANDI

పరిమళమైన లక్సుటాయిలెటు సబ్బు శరీర సౌందర్యమును కాపాడునని ఫిల్మ్‌తారలకు తెలియును. సువాసనను లోగ్యము ను అనుభవించి మనుము—చర్మము మెత్క, అందమును ధ్వనిపరుచేయు మలినములను త్వరితగతిని తుడిచివేయును. ఎల్లెడలవ రమణీయములు సూక్ష్మమైన ఈ సౌందర్య లోపక చర్మమును కనిపట్టి, లక్సు టాయిలెటు సబ్బునే నిర్మయిను వాడుచున్నారు, మధురమగు జాతి పరిమళమును, మృదులమగు నురుగును, నీకు ఆస్వాదముగనుండును. నేడే ఒక బిల్లు కొనుము!

ఏ రమణికైనను సాటిలేని సౌందర్యము — నిర్మలమైన మృదు చర్మములో నేవున్నది స్వచ్ఛమును పరిమళ మిళితమును అయిన లక్సు టాయిలెటు సబ్బును జాగ్రత్తతో నియతముగ ఉపయోగించినచో, నీకు దివ్య వర్చస్సు నిచ్చును.



Star of Paramount Pictures.

LUX TOILET SOAP

ఫిల్మ్‌తారలకు సౌందర్యమును సమకూర్చుటలో పేరుగన్న సబ్బు.

X-LTS 359-501/ MADE FOR LEVER BROTHERS (INDIA) LIMITED TELUGU

క్రాంప్‌టనుతో
మీఇంటికి కాంతినిమ్ము
Crompton
చాలకాలము కాంతినిచ్చు దీపములు



ది క్రాంప్‌టన్ ఇంజనీరింగ్ కంపెనీ (ముద్రాసు) లిమిటెడ్. 2 ఫస్టులైను బీచ్, మద్రాసు. టెలిఫోన్ నెం. 2933

కొచ్చిన్, కొయంబత్తూరు, విశాఖపట్నమందు బ్రాంచీలుకలవు.

(2) (54-35)

F.61

Wear FLEX SHOES

FLEX ALBERT SLIPPERS Rs. 4 per pair.

FLEX OXFORD SHOES
The best for everyday wear.
Best quality upper leather & strong compressed soles.
Rs. 5/8 per pair

సౌఖ్యమునకు, చాలకాలము పని చేయుటకు అందముగా నుండుటకు ప్రజలు వారి పాదరక్షలను కొనుచున్న పనయి మిది. మీరు కోరిన పాదరక్షలను సప్లయిచేయుటకు ఫ్లెక్సు ఏజంట్లు అన్నిరకములను నిలవచేసికొనియున్నారు.

అందముగా చూపట్టగోరు వ్యాపారస్తులు ఉద్యోగులు యావన్మంది ఆరోగ్యమునకు సౌఖ్యమునకు చాలకాలము నిలిచియుండుటకు ఫ్లెక్సు పాదరక్షలనే వాడుచున్నారు. అరి అమూల్యగ్రము గట్టి చర్మముతో చేయబడినట్లు గ్యారంటీ యివ్వబడును.

మదరాసు రేజంట్లు:
కరీం షామార్టు, 314, వైనాబజారు రోడ్, మదరాసు.
మరియు ఫ్లెక్సు రేజంట్లు తెంగుళూరు, మైసూరు, విజయనగరము, విశాఖపట్టణము, ఉదకమండలము, సేలంటౌన్, మధుర, బెజవాడ, కాలికుడి, ఈరోడు, ఇ. బ. సి. దేశములను కలరు. (28-2)

SOLD BY MORE THAN 700 AGENTS THROUGHOUT INDIA, BURMA & CEYLON
CHIEF AGENTS "BHALLA" CAWNPORE

Made only by THE NORTH WEST TANNERY Co., CAWNPORE

10 వ ఆంధ్రదేశ కళావంతుల సంఘసంస్కరణ మహాజన సభ

ది 28—12—35 సం॥రం గురువారము సర్పాపురమునందలి వై. యస్. కె. వి. హాలులో ప్రసిద్ధ దేశభక్తురాలు, సాంఘికసేవాపరాయణురాలు నగు భారత కన్యావిద్యాలయ సంస్థాపకురాలును అగు శ్రీమతి యస్. యామినిపూర్ణతిలకమ్మగారి అధిపత్యమున జరుపబడును గాన తామెల్లరు దయచేసి ప్రార్థించుచున్నాము.

మద్దుల సత్యనారాయణ, సద్దే వెంకటస్వామి భాస్కర్ల గోపాలకృష్ణమూర్తి,
కార్యదర్శులు. ఆహ్వానసంఘాధ్యక్షుడు.

చిత్తూరు జిల్లాబోర్డు

ఐరాల సర్కిలు ఎలెక్షను పిటిషను

చిత్తూరు, డిసెంబరు 20:—

ఈ యెన్నికలో నపజయమును బొందిన కాంగ్రెస్ అభ్యర్థి వెంకటప్పనాయుడు, జస్టిస్ పార్టీ తరపున నిలచి జయమునుగాంచిన రామచంద్రారెడ్డి ఎలెక్షన్ పై చిత్తూరు సబార్డినేట్ జడ్జిగారి కోర్టులో ఎన్నికల రద్దుకుగాను పిటిషను దాఖలు జేసిరి. అది యీమాసము 6 వ తేదినుంచి విచారింపబడినది. పిటిషనరు తరపున ఎం. అనంతశయనమయ్యంగారును, కె. వరదాచార్యులుగారును, రెస్పాండెంటుతరపున టి. వి. రంగాచార్యులుగారును వ్యాయవాదులుగ నుండిరి. పిటిషనరు తరపున సుమారు 15 మంది సాక్షులు విచారింపబడిరి.

రెస్పాండెంటును సాక్షులను విచారించిన పిమ్మట యాభయపక్ష వ్యాజ్యవాదులు తమతమ కేసును బలపరచు వాదప్రతివాదనముల గావించిరి. పిమ్మట జడ్జిగారు పిటిషనును ప్రోసిడేయుచు ఖర్చులను యిప్పించుచు చెప్పిరి.

కాకినాడ మ్యునిసిపాలిటీ

నిన్న జరిగిన మ్యునిసిపలుసభలో

కాకినాడ, డిసెంబరు 20:—

సర్ ఆర్థర్ కాటన్ మెమోరియల్ ఫండుకు రూ 25 లు సాంక్షను చేయబడెను.

పెన్నపట్టణము పబ్లిక్ హెల్త్ డైరెక్టరు ఉత్తరమును చదివి పిదప, మ్యునిసిపల్ హెల్తు ఆఫీసరు ఆఫీసునకు టెలిఫోను పెట్టి నడిపించు ఖర్చులకు సగము వ్యయముక్రింద రూ. 75 లు సాంక్షను చేయబడెను. తక్కిన సగమును పోర్టు కాన్ సర్వెన్సీబోర్డు పెట్టుకొనును.

గాంధినగరం పార్కునిమిత్తము కాంపౌండు గోడపెట్టుటకు ఎస్టిమేటుకు కౌన్సిలు అంగీకరించెను.

విక్టోరియా వాటర్ వర్క్సు న్యూపరింపెండెంటు గృహమునకు ఎలెక్ట్రిసిటీ ఉచితముగా సప్లయి చేయుటకు తీర్మానింపబడెను.

కార్పొరేషను కంట్రాక్టరు అశాస్త్రీయమైన పనూర్లు చేసినందులకు ప్రోసిక్యూటు చేయునని మ్యునిసిపల్ కమిషనరును కోరెను. టోలుగేటు స్థలములందును, మార్కెట్లందును, కార్పొరేషను లందును సైకిళ్లరేట్లను పెట్టకలసినదని మ్యునిసిపల్ కమిషనరుకు సూచించెను.

మ్యునిసిపల్ ఆక్టు 73 సెక్షను ప్రకారము అప్పొయింటుమెంట్లు సంఘమునకు వెంపటి రామబ్రహ్మంగారిని సభ్యునుగా నెన్నుకొనుటకు ఏకగ్రీవముగా తీర్మానింపబడెను.

శ్రీ సీతాసాహిత్య కుటీరము

(స్వకీయవిలేఖరి)

రాజమండ్రి, సెప్టెంబరు 20:—

రాజమహేంద్రవరము (దానవాయపేట)లో సుమారు నాలుగుసూపముల క్రిందట ఉభయభాషాప్రవీణ, శ్రీమతి, భువనగిరి లక్ష్మీకాంతమ్మ గారిచే స్థాపింపబడి యొకబాలికా సంస్కృతి పాఠశాల నడుపబడుచున్నది. ఆ పాఠశాల ప్రారంభోత్సవము ఈ నెల 16—12—35 తేదీని శ్రీమతి అంబుజమ్మ (పూర్వగోదావరిజిల్లాజడ్జి పి. రాజగోపాలన్ ఇ. సి. యస్. గారి భార్య)గారి యాధిపత్యమున గావింపబడినది. పురస్త్రీలును పెక్కురు సభకు విచ్చేసిరి. ముందు దైవ ప్రార్థన, అధ్యక్షురాలి, ఉపాధ్యక్షురాలి, ఎన్నికలు స్వాగతపద్యములు నడుపుట జరిగిన పిమ్మట యీ పేటలో పాఠశాల యావశ్యకతను గురించి లక్ష్మీకాంతమ్మగారు మాట్లాడిరి. అధ్యక్షురాలు ఈ విధముగ మాట్లాడిరి. "సంస్కృతభాషతో సంబంధములేని దేశభాష లేదు. సంస్కృతమువలన గలుగు నాగరికత, ప్రాచీన ధర్మపరత యితర దేశభాషలవలన అలవడవు. సంస్కృతభాషా ప్రాధాన్యముకల పాఠశాలలు మనదేశములో చాలయరుదుగా నున్నవి. ఇక్కడ నీపాఠశాల సాగించుట యీ పేటవారి పురోభివృద్ధికి చిహ్నము. ఈ పాటశాలకు సీతా సాహిత్యకుటీరమను పేరిడుట నాకభిమతము. పిమ్మట ఉపాధ్యక్షురాలు ఎ. నీరజమ్మ (లా అపరటేపు డి. రిజిస్ట్రారు ఎ. మృత్యుంజయు శాస్త్రిగారి భార్య) సంస్కృత భాషలో తనమనుసుతీంచి మాట్లాడిరి. విద్యార్థినులవలనను మాటలతో సభముగింపబడెను.

ఇన్లసోదాలు

భీమవరం, డిసెంబరు 18:—

ఈ జిల్లా స్పెషలు బ్రాంచి పోలీసు పబ్లు యిన్సెక్టరుగారు అయ్యగారి సుబ్బారాయుడు గారియింట్లో వుంటున్న తినికిళ చలపతిగారియిల్లు సోదాచేసిరి. పుస్తకము రాజద్రోహకరమగు సంగతులున్నవని అనుమతి నించిసీలుచేసిరి. (స్వ.వి.)

ప్రళయము వచ్చినపుడు చంద్రమండలము పగిలి భూమిని పీల్చివేయును

సర్ జేమ్సు జీన్సు భావిగారి సూచన

"చంద్రమండలము క్రమక్రమముగా భూలోకమును సమీపించుచున్నది. అదిభూమికి చేరువయైన కొలదిని సముద్రములో కెరటములు చాల యెత్తుగా లేచి భూమిని ముంచివేయును ఆరీతిగా చాలమంది మనుష్యులు చనిపోయెదరు. చెట్లు మున్నగునవి గూడ పడిపోవును.

ప్రస్తుతము చంద్రుడు భూమికి 238000 మైళ్ల దూరమునన్నాడు. 119 వెల మైళ్లదూరమునకు రాగానె భూమియందలి ఆకర్షణ శక్తివలన చంద్రమండలములో నుండి యొక పెద్ద భాగము భూమివంకకు జారును. అది యొక పెద్ద వంతెనవలె నేర్పడును. ఆకృతి క్రమముగా పెరిగి ఆకాశమునొక్క నైశాల్యమునందు 20 వ వంతు భాగమాక్రమించును. తిరువాత నది పగులును. దాని ముక్కలు వాయుమండలము రాపిడివలన చాల వేడెక్కి నక్షత్రములవలె ప్రకాశించుచు భూమిమీద పడును. పగిలిన ద్వనివలన భూమి గజగజలాడిపోవును. సముద్రములోని నీరు మధలిపోయి వాటినుండి ఆవిరి విస్తారముగా వెడలును. భూమి పొగతో నిండిపోవును. చంద్రుడు భూమికి 20 వేల మైళ్ల చేరువకు రాగానే చంద్రమండలము మొదట రెండు చీలికలు కలుగును. అవి మరల చిన్నచిన్న ముక్కలగును. అది మంటలతో కోట్లకొలదిగా భూమిచుట్టును పడును. అపుడు భూమిచుట్టును గుండ్రముగా గొప్పకాంతి కనబడును.

అంతకు పూర్వమే మనుష్యులందరును అంతరించిపోయెదరు గాన యీ వింత కాంతిని మనుష్యు లెవ్వరును చూడజాలరు. అని సర్ జేమ్సు జీన్సుగారు రాయలం యినిస్టిట్యూషనులో నుడివిరి. (స్వ. వి.)

నీళ్లను మిక్కిలి హెచ్చుగా త్రాగుటవలన నిషాచేయును

ముగ్గురు డాక్టర్లు ప్రకటించుట

ఒకరు 9000 సి. సి. కొలత గల కొళాయి నీళ్లను త్రాగుటచే నిషా చాల అధికమై వాడు చనిపోయెను. ఒకదానితరువాత నొకటిగా 7 కుంపళ్లకుగాను నీళ్లను విస్తారముగా ఎక్కించగా వాటిలోగూడ నిట్టిసంగతులే కనబడెను అని డాక్టరు ఫ్రెమ్మాండెజ్, సి. హెల్పిరు గారలు బ్రయింటున్కట్జు, డ్విగిటు ఇకరీ అను ముగ్గురు డాక్టరులు అమెరికను మెడికలు అసోసియేషను జర్నలులో వ్రాసిరి. (స్వ. వి.)

లక్నో కాంగ్రెసునకు ప్రతినిధులు

ఏలూరు

ఏలూరు, డిశంబరు 23:—

రాబోవు లక్నో కాంగ్రెసుకు ఈ జిల్లానుండి ప్రతినిధుల నెన్నుకొనుటకు జరుపబడుచున్న ఎన్నికలలో ఈ క్రింది ఐదుగురునూ పోటీలేకుండగనే గెలిచిరి.

1. దండు నారాయణరాజుగారు (బొండాడ ఫిర్కా), 2. డాక్టరు మల్పూరు రంగయ్యగారు (పెదపాడు ఫిర్కా) 3. పైడిపాటి వెంకట నారాయణగారు (ముండూరు ఫిర్కా), 4. రెబ్బాప్రగడ మందేశ్వర శర్మగారు (కొప్పూరు ఫిర్కా), 5. గోకరాజు శ్రీరామరాజుగారు (అకివీడు ఫిర్కా).

మిగిలిన 6 స్థానములకును పోటీ జరుగుచున్నది. జిల్లాలోని పట్టణస్థానమునకు (ఏలూరు పాలకొల్లు, నరసాపురములకు) శ్రీయుతులు బందా విశ్వన్న, సూగంటి బాపిసీడు, బసవరాజు శ్రీరంగయ్య, బుద్ధిరాజు రాజభూషణరావు, కలగర కృష్ణారావుగార్లు పోటీచేయుచున్నారు. (స్వ. వి.)

* * * *

ఖాదీ, స్వదేశీ, గృహపరిశ్రమల ప్రదర్శనము

ఏలూరు, డిసెంబరు 24 —

ఏలూరు కాంగ్రెసు స్వర్ణోత్సవ సంఘము వారిచే జరుపబడుచున్న ఖాదీ స్వదేశీ, గృహపరిశ్రమల ప్రదర్శనపు టేర్పాట్లు దాదాపు పూర్తియైనవి. ప్రదర్శనశాలలు మున్నగు వన్నియూ పూర్తియైనవి. నిర్మింపబడిన ప్రదర్శనశాలలు దాదా పన్నియూ అద్దెకు తీసికొనబడినవి. ప్రదర్శనము తరఫున ప్రకటింపబడనున్న కాంగ్రెసు చరిత్రప్రశంసగూడ పూర్తికావచ్చినది. ప్రదర్శన మతిజయప్రదముగ జరుగు నని భావింపబడుచున్నది. (స్వకీయవిలేఖరి)

5 వ ఆంధ్ర నాటకకళాపరిషత్తు

డిసెంబరు 29, 30, 31 తేదీలలో చెన్నపురి వాల్‌టాక్సు నాటకభవనమున జరుగును

శ్రీ. మోతే నారాయణరావుగారు అధ్యక్షులు

శ్రీ. వనారస గోవిందరావుగారు ఆహ్వానసంఘాధ్యక్షులు

నాలుగునాళ్లు నాటకప్రదర్శనములు, చౌచౌలు, భరతనాట్యములువగైరా లుండును

వ్యవధి తక్కువయగుటవలన, ప్రత్యేకముగా ఆహ్వానములు అందరకును అందచేయుటకు సాధ్యము కాలేదు. కావున నటులు, నాట్యకళాభిమాను లందరును దీనినే ఆహ్వానముగా పాటించి, పరిషత్సభలకు దయచేయవలెనని కోరుచున్నాము.

నీలంరాజు వెంకటశేషయ్య,
యస్. బలరామమూర్తి,
ఆహ్వానసంఘ కార్యదర్శులు.

'కాంగ్రెసు జ్యూబిలీ' ఖాదీ స్వదేశీవస్తువుల గృహపరిశ్రమల ప్రదర్శనము

ఏలూరు గాంధి విద్యాలయమున

డిసెంబరు 28 మొదలు జనవరి 3 వరకు పాటలు, వినోదములు, వ్యాయామప్రదర్శనములు, బొబ్బిలికథలు, నాయకుల ఉపన్యాసములు, కాంగ్రెసు ప్రభ, మొదలగునవి యుండును.

అద్దె సరసము—స్వదేశీవర్తకులకు మంచి తరుణము.

వివరములు:—ప్రదర్శనసంఘపు శెక్రటరీగారికి వ్రాయండి.

ప్రభుత్వమువారి సుంకముల విధాన సవరణ

రక్షణసుంకముల తగ్గింపుకే దారితీయునా?

(మా ప్రత్యేక విలేఖరి)

న్యూఢిల్లీ, డిసెంబరు 21.—

విదేశవస్తువులు తక్కువ ధరలకు అమ్మకుండా వాటిపై సుంకముల విధించి దేశీయపరిశ్రమల వస్తువులకు రక్షణ యొసగుదురు. పోటీనుండి రక్షించుచున్నవి గనుక, రక్షణసుంకములని వీటికి పేరు. రక్షణావసరముల కొరకు గాక ఆదాయావసరములకు కొన్ని సుంకముల విధింతురు. వీటికి ఆదాయసుంకములని పేరు. ఏరకపు సుంకమైన వర్తకవస్తువులను వివిధ తరగతులుగా విభజించి ఒక్కొక్క తరగతికి ఒక్కొక్క పరిమితిని ఆరకపు సుంకమును విధింతురు.

సుంకముల విధాన మింతవరకు ఒకపద్ధతిపైన నడవలేదనియు, ఏదైన అవసర మదయించినపుడా అవసరమునకు తగినంత సుంకము అప్పటికప్పుడు విధించుటే, సుంకముల ఫలానిపద్ధతిపై విధింపవలెనని ఒకపద్ధతి ఇంతవరకు ఏర్పరుపలేదు. అట్టిపద్ధతి ఏర్పరుచుటకును, వస్తువులతరగతులుగా విభజించు విధానము గడవిజిగాలేకుండా తేటతెల్లముగా చేయుటకును, పూనుకొందురని ఇండియా ప్రభుత్వ ఆర్థికసభ్యుడు అసెంబ్లీ మొదటి సమావేశమున తెలుపుచు సుంకములకు సంబంధించిన శాఖనుండి అందుకొరకు ఇప్పటి పద్ధతేగూర్చి వివరములను కనుగొను చున్నామని యు తెలిపియుండిరి. ఈపని వచ్చేమార్చి నెలలో పూర్తియగును. తరువాత సుంకముల విధానమును పైతెలిపిన రెండు సూత్రముల ప్రకారము మార్చుటకు గడంగుదురు. ఆంగ్లవర్తక మండలుల కూటమిగూడ ఇట్లుచేయు టవసరమని మొన్న గొప్పెను.

సుంకముల విధానము మార్చుట అనగా అర్థమేమి, కేవలము తరగతుల విభజనలో మార్పులుచేయుట, ఒకపద్ధతి క్రమము ఏర్పరుచుట మాత్రమేనా? అట్లయిన భయపడ నవసరములేదు. కాని ఈసవరింపుపేరుతో భారతీయపరిశ్రమలకు రక్షణయొసగు సుంకములు గూడ తగ్గింతురు అని భారతీయ ప్రముఖులు భయపడుచున్నారు. నాకును అట్లే సమాచారము సూచనగా తెలియవచ్చినది.

ఈసవరణ ఇప్పుడే పూర్తియగునది గాదు. కాని అసెంబ్లీ ఫిబ్రవరిలో సమావేశ మగునపుడు ఈవిషయముపై కొంతచర్చ జరుగునని చెప్పవచ్చును.

ఆర్థర్ విగ్గిన్‌గారు తుపాకి గుండు దెబ్బకు గురి యగుట

షాంగై, డిసెంబరు 23:—

టోకియోలో బ్రిటిషు రాయబారిగా నున్న ఆర్థర్ విగ్గిన్‌గారు ప్రెసిడెంటు మెకిన్లే అను ఓడలో తుపాకి గుండు దెబ్బచే మరణించినట్లు గానవచ్చెను. ఓడ హాంగ్‌కాంగ్‌ను వదలిపోయి నపిమ్మట కొంచెము సేపటికి శవము గానవచ్చెనని యు, శవము ప్రక్కన పేలను ఉపయోగపడు తుపాకి గానవచ్చెనని యు దెలియుచున్నది. విగ్గిన్‌గారు అంతర్జాతీయ హాకీపోటీ ఆటలలో పాల్గొనిరి. కొంతకాలము ఆయనగారు కైరో, రోమ్ నగరములందు పని చేసిరి. (రూ. ప్ర. తం.)

ఆంధ్ర హోమియోపతి వైద్య మహాసభ

డా॥ తిరుమూర్తిగారి ప్రారంభోపన్యాసము

(స్వకీయ విలేఖరి)

విశాఖపట్నం, డిసెంబరు 21:—

ఇచట నేడు సమావేశమైన ఆంధ్రహోమియోపతీ మహాసభ ప్రారంభోపన్యాసము నొసంగుచు డా॥ తిరుమూర్తిగారు యిట్లు దెలిపిరి:—

నాకు తెలియని అనుభవము లేని వైద్యశాస్త్ర మహాసభను ప్రారంభింపకోరినపుడు సందేహముతో నంగీకరించితిని. నేనుని రాకరించినచో అలోపతి (ఆంగ్లవైద్యశాస్త్రం) అనుసరించు వారందరికి యీయాయదని, ద్వేషభావముగలదని యెంచెదరేమోయని అనుమానము కలిగెను. నేను హోమియోపతివైద్యుడను కాను కాని దాని ద్వేషించువాడను కాను. నన్ను యీపనికి నన్నుపిలచిన గౌరవాగౌరవములు పక్షపాతరాహిత్యములవేగాని నావికావు.

హోమియోపతి వైద్యశాస్త్రము శరీరశాస్త్రము అనాటమీ పాతాలజీయున్నను వాటిపైనే ఆధారపడియున్నది. చికిత్స విధానముమాత్రము అలోపతికానివలె గాక వేరుగ నుండును.

యూరోపు అమెరికాలందు ప్రఖ్యాతి వహించిన విశ్వవిద్యాలయములందు ఘనత వహించినవారు గూడ యీ హోమియోపతి వైద్యము ననుసరించుచుండుటయు లండనులోను యితర ముఖ్యనగరములందు హోమియోపతి వైద్యశాలలు నెలకొల్పబడుటయు, బ్రిటిషు మెడికలు అసోసియేషను వార్షికోత్సవమునందు హోమియోశాఖకు యువరాజుగారి వైద్యుడైన లార్డుడాసనుగారి వైద్యుడు అధ్యక్షత వహించుటయు, యీ వైద్యము అన్నిదేశములకు వ్యాపించుటయు, యీ శాస్త్రముయొక్క ఘనతను చాటుచున్నది. ఇది శాస్త్రమయినదే అనియు, అస్పృశ్యముగ చూడదగ్గది కాదనియు యెంచబడుచున్నది.

మానవుని బాధలను నివారించు వైద్యవృత్తియందు యిన్నిజాతులుండుట విచారకరము. వివిధ చికిత్సవిధానముల ననుసరించు వైద్యులందరును ఏకమై ఒకరివద్ద వేరొకరు క్రొత్తవిషయములు నేర్చుకొనుటకు అవకాశము త్వరలో రాగలదని ఎదురుచూచుచున్నాను.

ఏ శాస్త్రమునుగూడ బాగుగ నెరుంగనిది నిందింపరాదు. కాని యిటీవల యీ హోమియోపతి నేరవ, యితర దేశీయ వైద్యములపేరన అనేకమంది పంచికట్టు వైద్యులు బయలుదేరుచున్నారు. వీరికి తగిన శాస్త్రజ్ఞానముగాని, అనుభవముగాని యుండదు. ఇట్టి మోసగాండ్రవలన ప్రజలకును, శాస్త్రమునకు వైద్యమునేర్చిన వైద్యులకు కలుగుహాని ప్రభుత్వమువారు వారింపవలసి యుండును. అర్హతగల వైద్యులందరును, ప్రభుత్వశాసనము ప్రకారము రిజిష్టరు కాబడినవారుగ నుండవలెను. ఇండియాలో దేశీయ వైద్యులకు చరిత్రసిద్ధమగు అనుభవజ్ఞానము తాత్కాలికము. హోమియోపతి యిటీవల వచ్చినది. విదేశీయమైనది. అలోపతిలోనుండి వచ్చినది.

ఇటీవలనే కాకినాడలో హోమియోపతి పథజరిగినది. ఇపుడిచట మీరు వేరొకపథశ్రీజరుపుచున్నారు. మీలో మీరు యిట్టి పోరులుండుట మంచిది కాదు.

నన్ను మీరు యీ పథ ప్రారంభింపగోరుట నేనీ శాస్త్రమును తెలుసుకొనగోరుచున్నట్లు యెంచుచున్నాను. కాని యీరోజులలో వైద్యశాస్త్రమునందు ప్రతిభాశాలు అపారముగ అభివృద్ధి చెందుచున్నది. ఎవరు కనిష్ఠమానశాఖయందు వారు ప్రత్యేక కృషిచేసి నిపుణత గడించుచున్నారు. నాకు నా యభిమాన శాఖమందు చేశాలము చాలకున్నది. కాని నాకన్న అదృష్టవంతులు కొందరు వైద్యమిత్రులు మీ శాస్త్రమునుగూడ చేర్చి అనుసరింప గల్గుచున్నారు.

హోమియోపతి వైద్యమునందలి ఘనతను, గుర్తెరింగిన అలోపతి వైద్యులుగూడ దీనిని చేర్చవలెననియే నేను గోరుచున్నాను.

ఈ రోజులలో అనేకవిధములగు వైద్యులయందు పోటీ యెక్కువగనున్నది. శాస్త్రీయమైన మీ వైద్యమునకు ప్రభుత్వమువారి అభయము బడయవలెనన్న మీరందరు ఐకమత్యముతో పాటుబడవలెను. మీరు మీ హోమియోపతి వైద్యశాలలు నిర్మించి, ప్రభుత్వ విశ్వవిద్యాలయముల సహాయమును బడయగలరని యున్నది.

దేశీయ వైద్యమునకు సహాయముచేయు ప్రభుత్వమువారు హోమియోపతి వైద్యశాలల నేల నిర్మింపరాదని మీరడుగవచ్చును. అది ఘట్టిప్రశ్నయే. ప్రభుత్వ ధనసహాయము పాశ్చాత్యమత విధానలబట్టి యున్నది. అట్టిదానిని యిన్నింటిమధ్య విభజించుట యెట్లనునది గొప్పసమస్యయే. పైగా పెక్కువిధానములకు కొద్దికొద్దిగ పంచుటకంటే అంతసహాయము ఒకేవైద్యమునకు ఒసంగి దానిని ఘట్టిచేయుట మంచిదని ఒక వాదముగలదు. అందుచే మీ వైద్యశాలలలు స్వంతత్ర సహాయముపైనే ఆధారపడుట మంచిది. ఇతరదేశములలో స్వయంపోషణ వైద్యసంస్థలు ఎన్నో లేవు. అట్టివి మనదేశమని నేల యుండరాదు.

మీ యౌషధములకై మీరు దేశీయవైద్యులవలెగాక, విదేశీ రసాయనములపై ఆధారపడియున్నారని తెలిసినది. అట్టిచో మీరు వారితో పోటీచేయజాలరు. ఔషధముల సప్లైకి స్వదేశముపై నాధారపడక విదేశములందు ఆధారపడునంతకాలము అలోపతివైద్యమునూడ యీ దేశమున బాగుగ నాటుకొన జాలదని నాయభిప్రాయము. అలోపతివలెనే హోమియోపతి గూడ రోగకారణమును తెలుసుకొని నివారింపయత్నించును. శస్త్రచికిత్స అవసరమునుబట్టి మాత్రము చేయుచేసి నవదు. హోమియోపతి వైద్యప్రాశస్త్యమునుగూర్చి మీ సభాధ్యక్షులు యెక్కువగ చెప్పగలరు. హోమియోపతి వైద్యులు తమ ఔషధములచే సవాయి (సిప్లిసు) బాగుచేయగలిగినచో అందరిచే ఘనమయిన వైద్యముగ గుర్తింపబడగలదని కొందరందురు.

ఇండియాను మెడికలు అసోసియేషను యెదుట మీ వైద్యప్రాశస్త్యమునుగూర్చి నచ్చజెప్పినచో బ్రిటిషు మెడికలు అసోసియేషనువారు 1932 సం॥ న గుర్తించినట్లు, మీ వైద్యమును వారు గుర్తింపగలుగుదురు. తిరుపతి మీరు వార్షికసభలు జరుపవలసినచోటు కాని ఇండియాలో గూడ లండనులో హోమియోపతి పాఠశాలలున్నట్లే ఒక విద్యాసంస్థ నెలకొల్పి అందు శిక్షణపొందినవారే వైద్యముచేయ నర్హులగ నుండవలెను.

ఉన్నత వైద్యవిద్యకు నిలయమగు యీ పూరునందు మీ వైద్యసభ తెరచుటకు నేను సంతసించుచున్నాను. విశేషవిజ్ఞానవంతులగు డా॥ శకశాచంద్రగోషుగారి అధ్యక్షతను మీ సభాచర్చలు మీ వైద్యఘనతను అభివృద్ధిని ఇండియాయందు తప్పక చాటుగాక యని కోరుచున్నాను.

జమీందారువై ఫోర్జరీ నేరము

నాకవాలి, డిశంబరు 23:—

ఫోర్జరీ చేసిన రెవిన్యూరసీదులను సివిలు కోర్టులో దాఖలు చేసినందుకు జమీందారు రాయిబహదూరు ప్యారిలాల్ రాయిచౌదరిగారు వీరి ఆఫీసర్లు నలుగురిపై ఆరోపించిరి. డిప్యూటీ మేజస్ట్రేటు వీరిని సెషన్సు విచారణకు పంపిరి. జమీందారును రు 10,000 మీరతావారిలో ఒక్కొక్కరికి రు 1400 జామీను చెల్లించిన తర్వాత వీరిని జామీను పై విడుదల చేసిరి. (అ. ప్రె.)

పోలీసు ఉద్యోగులపై చెప్పులు విసరిన నేరము

29 మందికి శిక్ష, జరిమానా

కాశీ, డిశంబరు 23:—

కలెక్టరుగారి తీర్తరపు నల్లరిఘించి క్రిందటిపుక్రవారము మహమ్మదీయులు కొందరు గ్యాస్వాసి మసీదు వెలుపల ప్రార్థనచేయ మొదలిడిరి. వీరిని ఆటంక పఱచిన పోలీసు ఉద్యోగస్థుల పై మహమ్మదీయులు చెప్పులను విసరి, రాళ్లుర్వి పోలీసు యుద్యోగులు కొందరు గాయపడిరి. చెప్పులన్నిటిని పోగుచేసి పోలీసు స్టేషనుకు తీసుకొని వెళ్లిరి. ఆరోజు సాయంకాలము 29 మందికి శిక్ష జరిమానా విధించిరి.

క్రిమినలు ప్రొసీజరు కోడులోని 107 సెక్షను ననుసరించి నేను ఒక మహమ్మదీయుని అరెస్టు చేయుటకు, వలుపరిని నిర్బంధమునం దుంచుటకు పుత్తరపు చేసిరి. శాంతి పరిక్షకు లేర్పడినవి. (అ. ప్రె.)

ఆంధ్రరాష్ట్రీయ మహాజనసభాసందర్భమున అఖిలభారత ఖాదీ స్వదేశీప్రదర్శనము

పైండా వెంకటాచలపతి పురమందిరము, కాకినాడ.

జనవరి 10 వ తేదినుండి 28 వ తేదివరకు జరుగును. స్టాల్సుకు దరఖాస్తులు వివరములకు కార్యదర్శిపేర వ్రాయవలెను.

జర్మనీతో భారతదేశ వర్తకము

గొప్పముప్పు సూచనలు

న్యూఢిల్లీ, మెయిలు

1934-35 జర్మనీ భారతదేశ వర్తక నివేదికలో హ్యాంబర్గులో నిన్న ఇండియా ప్రభుత్వవర్తకాధికారి ఎస్. ఎన్. గుప్తా ఐ. సి. ఎస్. భారతదేశవర్తకమునకు గొప్పముప్పును సూచించెను. మామూలు ప్రకారము ఈ సంవత్సర వర్తకాభివృద్ధినిగూర్చి ఒక అధ్యాయమును తెలుపుచు ప్రక్క దేశములు ఆర్థికవిషయములలో జాతీయవిధానము నవలంబించుచున్నవనిరి. అంతర్జాతీయ వర్తకాభివృద్ధికి అడ్డుతగులుచున్న ఆటంకములే ఆయా దేశముల ఆర్థికాభివృద్ధికి అడ్డంకులుగ ఏర్పడుచున్నయని.

ఆర్థికజాతీయతయను ఖడ్గము రెండువైపుల వాడిగనున్నది. దానివలన బాగోగులు రెండును చేకూరుచున్నవి. అంతర్జాతీయ వర్తకము యభివృద్ధిగాంచినగాని మోక్షము కన్పించదు. దేశము బాగుపడవలెనన్న విదేశవర్తకము యభివృద్ధిగాంచవలెను. అంతర్జాతీయాభివృద్ధికిది యవసరము. అంతర్జాతీయ వర్తకమును కాపాడుట కవలంబించు పద్ధతులే ప్రతిబంధకములగుచున్నవి.

జర్మనీ ఆర్థిక పరిస్థితులు

జర్మనీనుండి ఇండియాకు దిగుమతులు విస్తారముగ తగ్గిపోయినవి. యుద్ధాత్పూర్వము యుద్ధానంతరము జర్మనీ ఇండియాకు అమ్మివదానికంటె ఎక్కువగా ఇండియానుండి కొనుచుండెను. 1934 అక్టోబరు డిసెంబరులో ఇండో జర్మను వర్తకము ఇండియాకు ప్రతికూలముగ నుండుట కిదియే ప్రథమము. 1945 జనవరి మార్చివరకు ఇండియానుండి జర్మనీకి దిగుమతులు జర్మనీనుండి ఇండియాకు ఒకదానికొకటి సరిపోయెను. ఇంతవరకును జర్మనీకి కావలసిన ముడిపదార్థములు లన్నిటిని ఇండియానుండియే కొనుచుండెను. ఇప్పుడు ఇతర దేశములనుండి కొనుచున్నది. బ్రేజిలు ప్రేమా ఈజిప్టు తర్కీ మున్నగు దేశములనుండి జర్మనీ తనకు కావలసిన ప్రత్తిని కొనుచున్నది. చర్మములు తోళ్లు ఇతర యూరపుదేశముల నుండి ముఖ్యముగ అర్జంటైన్ బ్రేజిలు దక్షిణఆఫ్రికా, తర్కీ, స్పెయిన్, పర్షియా, ఇండియా, మెక్సికోలో దేశములనుండి కొనుచున్నది. అర్జంటయిను ప్రెంచి అధినివేశములనుండి చమురుగింజలను కొనుచున్నారము. ఈ దుస్థితి పరిస్థితులే ఇంకను 10 సంవత్సరములవరకు సాగునని డాక్టరు స్ప్యాటెలుగారే తెలుపుచున్నారు. ఈ యభిప్రాయము ఒక్క జర్మనీలోనే గాక ఇతరదేశములే కూడ చెప్పుకొనుచున్నారు. ఇట్లు ఇంకొక పదిసంవత్సరములు ఇతర దేశములనుండి ముడిపదార్థములను జర్మనీ కొనుచుండిన అదే అలవాటైపోవును. మరల సక్రమపరిస్థితులు జర్మనీలో ఏర్పడినచో జర్మనీ మరల ఇండియానుండి ఈ ముడిపదార్థములను కొనుటకు పూనుకొనను విషయము చెప్పలేము. ఇదివరలో కొన్నంత పరకును కొనునో లేదో ఇది చాల ప్రమాదకరమైన విషయము. దీనిని గూర్చి జాగ్రతగ ఆలోచించవలెను. ఒక్క జనపనార తప్ప ఇతర ముడిసరుకులను జర్మనీ ఇండియానుండి కొనుటలేదు. ముడి జనపనార దిగుమతులు ఇతర ఉత్తర యూరపుదేశములకు మామూలుగనే పాకుచున్నవని అనుకొనవలెను. నిరుడుకంటె ఈ సంవత్సరము తగ్గెనుకొనవలెను స్వీడన్ మాత్రము నూటికి 20 చొప్పున ఎక్కువగా కొనెను జనపనార బస్తాల దిగుమతులు ఇండియానుండి జర్మనీకు లేవనే చెప్పవను.

ప్రాంసు జర్మనీకి జనపనార దిగుమతులు తగ్గెను. బెల్జియములో మామూలుగనే దిగుమతులు పాకుచున్నవి. ఉత్తర యూరపు దేశములకు భారతదేశమునుండి ప్రత్తి దిగుమతులు నిరుడుకంటె (తక్కువనార సంబంధమైన దిగుమతులు ఒక్క బెల్జియము తప్ప ఇతరదేశములకు బాగుగనే యున్నది.

ఇండియ బర్మా బియ్యము ఉత్తర యూరపు దేశములకు తగ్గినవి. అన్నిదేశములకంటె హాలండు బియ్యమును ఇండియానుండి ఎక్కువగా కొనుచుండెను. ఇప్పుడు నూటికి 83 తగ్గిపోను.

ముందుకంటె ఈ సంవత్సరము ముడి చర్మముల వ్యాపారము ఇండియానుండి ఇతర ఉత్తర యూరపు దేశములకు చాల బాగుగ సాగుచున్నది. విస్తారముగ యభివృద్ధి గాంచినది. స్వీడన్ నూటికి 26 పర్సెంటు 41 హాలండు 50 చొప్పున ఎక్కువగా ఇండియానుండి ఆవు చర్మములనుకొనెను.

నూనెగింజల ఎగుమతులు ఇండియానుండి ఉత్తర యూరపు దేశములకు తగ్గిపోయెను. అన్నిదేశముల దిగుమతులు తగ్గిపోయెను.

1934-35 సం॥రములలో ధరలు హెచ్చెను. నిరుడుకంటె చాల స్థిరపరిస్థితి లేర్పడెను. భారతదేశ ఎగుమతి దిగుమతివాయలు జర్మనీతో వ్యాపారము చేయదలచుకొన్న వారు కలకత్తాలో నున్నచో కమ్మర్షియల్ ఇంటెలిజెన్సు స్టాటిస్టికి డైరెక్టరు జనరలుకు వ్రాయవలెనని గుప్త ప్రత్యేకముగ తెలుపుచున్నారు.

అఖిలభారత హిందూమహాసభ

పూనాలో సమావేశము

ఆహ్వానసంఘమువారి కార్యక్రమపట్టిక

పూనా, డిసెంబరు 28:—

17 వ అఖిలభారత హిందూమహాసభయొక్క ఆహ్వానసంఘ సభ ఎస్. సి. శేల్ కారుగారియధ్యక్షతనున్న జరిగెను.

సమావేశ మంతటికి ప్రేక్షకులకు 8 రూపాయిలుగాను, స్త్రీలకు 1 రూపాయిగాను సభవారు రుసుములు నిర్ణయించిరి.

సభాధ్యక్షుడగు పండిత మాలవ్యాగారు 26 తారీఖున వచ్చునప్పుడు స్వాగత మొసంగి నగరములో నూరేగించుటకు సభవారు తీర్మానించిరి.

సమావేశముయొక్క కార్యక్రమము ఈక్రింది విధముగా నిర్ణయింపబడినది:—

26 తారీఖు: అధ్యక్షునికి ఆహ్వానము, ఊరేగింపు; 27 తారీఖు: విశ్రామమండలివారు పండితమాలవ్యాగారిని ఆహ్వానించి గౌరవింతురు. హిందూ వైజ్ఞానిక ప్రదర్శనము.

28 తారీఖు:—అ. భా. హిందూసభ కార్యవర్గ సభ—అఖిలభారత మహిళాసభ.

29 వ తారీఖు:— ఉదయము హిందూమహాసభ విషయ నిర్ణయక సభ, సాయంత్రము బహిరంగసభ-బహిరంగసభయైనతరువాత మరల విషయనిర్ణయకసభ.

30 తారీఖు:—ఉదయము సాయంత్రము హిందూమహాసభయొక్క బహిరంగసమావేశము.

31 తారీఖు:—ఉదయము బహిరంగసభ—మధ్యాహ్నము శ్రీశంకరాచారిగా రసుడా॥ కర్టుకోటి గారి యధ్యక్షతను అఖిలభారత శుద్ధిసమ్మేళనము. రాత్రి 9 గంటలకు-బలప్రదర్శనము, ఐచ్ఛిక భటుల డ్రిల్లు.

ఇందూరి మహారాణియగు చంద్రావతి బాయ్ సాహెబా గారు మహిళా సభాధ్యక్షురాలుగా నుండ నంగీకరించిరి. శ్రీమతి గిరిజాబాయి శేల్‌కరుపతి ఆహ్వాన సంఘాధ్యక్షురాలుగా నెన్నుకొనబడిరి. మహిళా సభకు కొందరు ప్రతినిధులు ప్రేక్షకులు యిదివరకే వచ్చిరి.

నాసిక్ హిందూసభవారి ఉత్తరువులతో 40 మంది ప్రతినిధులు సభకు వచ్చుచున్నారని తెలియుచున్నది. వివిధరాష్ట్రముల నుండియు సందేశములు కుప్పతెప్పలుగా వచ్చుచున్నవి.

(యు. ప్రె.)

శాసనోల్లంఘన ఖైదీలు

ప్రభుత్వమువారిని క్షమాపణ వేడుట

జరిమానాలు తొలగింపబడినవి

బొంబాయి, డిసెంబరు 28:—

శాసనోల్లంఘ నోద్యమములో శిక్షింపబడిన వారింకను 7 గురు క్షమాపణ కోరి తాము ముందెప్పుడును ప్రభుత్వమునకువ్యతిరేకముగా సాగింపబడు ఉద్యమములలో చేరమని వాగ్దానము చేసినట్లు కెయిరా జిల్లాకలెక్టరు తెలిపినందున వారికి విధింపబడిన జరిమానాలు రద్దుచేయబడినవని బొంబాయిప్రభుత్వమువారు ప్రకటించుచున్నారు.

(అ. ప్రె.)

అంతర్జాతీయ సోదరసమితి సభ

వార్ధాలో 27 తారీఖున సమావేశము

వార్ధాగంజి, డిసెంబరు 28:—

గాంధిగారికి జబ్బుచేయక ముందుచేసికొనిన యేర్పాటుప్రకారము అంతర్జాతీయ సోదరసమితి (ఫెడరేషన్ ఆఫ్ ఇంటర్నేషనల్ ఫెల్లోషిప్) వారు తమవార్షికసభను వార్ధాలో జరిపెదరు. మొదట ఈసభను మధురలో జరుపదలచిరి. కార్యదర్శియగు పాల్‌గారు గాంధిగారు సభకు తప్పకరావలెనని కోరియుండెను. మధురలో సభ జరుగునెడల తాను రాజాల డనియు, వార్ధాలో జరుగునచో తప్పక వచ్చెదననియు గాంధిగారు చెప్పియుండిరి. కావున సభానిర్వాహకులు వార్ధాలో సమావేశమును జరుపనిర్ణయించిరి తరువాత గాంధిగారు జబ్బుపడిరి. ఆయన పనులన్నియు మానుకొనవలెనని వైద్యులు కోరిరి. ఈసభకు వెళ్లుటకు తనకు శక్తికలుగునని గాంధిగారు తలచియుండిరి. సభ 27 తారీఖునుండియు 31 తారీఖువరకు జరుగును. ప్రతినిధులు వచ్చుట యిదివరకే ప్రారంభమైనది. గాంధిగారి ఆరోగ్యము అభివృద్ధి నొందుచున్నను వారు సమావేశమునకు వెళ్లు నవకాశములేనట్లు కనబడుచున్నది.

ఒకమతమునుండి మరియొక మతమునకు ప్రజలను మార్చుటమున్నగు ముఖ్యవిషయములను సభవారు విచారింపనున్నారు. (అ. ప్రె.)

అమృతాంజనము

లోకప్రఖ్యాతినిగాంచి సన్మానపత్రకములనుబొంది సాటిలేని గౌరవమును కడించినది.

అమృతాంజనండిపో, మద్రాసు.

జన్మనిగ్రహ పద్ధతులు

మహాత్మునికిని సాంగర్‌సతికిని భేదాభిప్రాయము

దంపతులు నిగ్రహ మవలంబింపవలసిన యావశ్యకత

బొంబాయి, డిసెంబరు 28:—

సొసయిటీ ఫర్ ప్రమోషన్ ఆఫ్ ఫామిలీ హైజీనువారు మార్గరెట్ సాంగర్ నదికి టాజ్ మహాలు హోటెలులో నొసంగిన విందులో నుపన్యసించుచు సాంగర్‌సతి యిట్లు చెప్పెను:—

ఇటీవల నాకును మహాత్మునకును జన్మనిగ్రహ విషయమై ప్రసంగము జరిగెను. జన్మనిగ్రహపద్ధతులలోతప్ప తక్కిన అన్నివిషయముల యందును గాంధిమహాత్ముడు నాతో నేకీభవించెను. తన యభిప్రాయమునకు మహాత్ముడు నన్ను త్రిప్పనా లేక నేను మహాత్ముని త్రిప్పగలుగుదునాయనునది. ముఖ్యసమస్యయై యుండెను. ఆయన నన్ను తన యభిప్రాయములకు త్రిప్పజాలకపోయెను. జన్మనిగ్రహము చాలముఖ్యమైన విషయమని మహాత్ముడు నాతో నేకీభవించెను. కాని దంపతులు కానివారి యందువలె దంపతులలో గూడ సంభోగవిషయమున నిగ్రహముండుట యవసరమని మహాత్ముడు చెప్పెను. (యు. ప్రె.)

కాశీ విశ్వవిద్యాలయ ద్రవ్యాపహరణ నేరము

ముద్దాయికి 5 సం॥ కఠిన ఖైదు

కాశీ, డిసెంబరు 28:—

కాశీ విశ్వవిద్యాలయ ద్రవ్యాపహరణ నేరము సందర్భమున జారీ అభిప్రాయముతో ఏకీభవించి అసిస్టెంటు సెషన్సుజడ్జి ముద్దాయి అగు కాశీ కాశీనాథ భట్టాచార్యకు 5 సం॥ కఠినవైదురు. 80,000 జరిమానాలేక 1 సం॥ కఠినవైదు విధించిరి. జరిమానా వసూలైనచో రు 3000 ప్రాసిక్యూషన్ ఖర్చులకుగాను ప్రభుత్వమునకు చెల్లించవలెననియు. మిగతా పైకము విశ్వవిద్యాలయమువారి కొసంగవలె ననియు జడ్జీ తీర్పు చెప్పిరి.

ముద్దాయి రు 72,000 దుర్వినియోగ పఱచినటుల ప్రాసిక్యూషన్‌లో గలదు. తక్కిన నలుగురు ముద్దాయిలను విడుదలచేసిరి. ముద్దాయి లందరు విశ్వవిద్యాలయ ఉద్యోగులే, (అ. ప్రె)

144 సెక్షన్ ఉత్తరవు ఉల్లంఘించిన నేరము

కలకత్తా, డిసెంబరు 28:—

ఇ. ఐ. రైల్వేవైపునున్నరీస్రాలోనిఖాజ్ మహల్ మైదానమున ఒకమసీదును నిర్మించుచుండిరి. గోడలు తయారైనవి. పైకప్పు మిగిలియుండెను. అబ్దుల్లామియాపై కప్పు తయారు చేయుటకు సిద్ధపడెను. మసీదుపైకప్పు విషయమై జోక్యము కలిగించుకొనవద్దని క్రిందటిసెప్టెంబరు 13 తేది మేజస్ట్రేటు 144 సెక్షన్ ననుసరించి ఉత్తరవు చేసిరి. అబ్దుల్లామియాపై ఉత్తరవు నుల్లంఘించి మసీదుపై కప్పుతయారుచేసెను. ఉత్తరవు ఉల్లంఘించినందుకు అబ్దుల్లామియాపై ఆరోపించిరి. సెరంపూరు డిప్యూటీ మేజస్ట్రేటు ఎదుట నేడు పైకేసు విచారణకు వచ్చెను. హుగ్లీ సెషన్సుజడ్జికోర్టులో దావాదాఖలుచేసి, కేసును కొట్టి వేయించుకొనుటకు వ్యవధి కావలెనని ముద్దాయి తరపున కోరగా మేజస్ట్రేటు అందులకు అనుమతి యొసంగి కేసును జనవరి 16 తేదికి వాయిదావేసిరి. (అ. ప్రె.)

బొంబాయి వెండి మార్కెటు

బొంబాయి, డిసెంబరు 21:—

ఈనాడు వెండిమార్కెటు పరిస్థితులు కొంత వరకు కుదుటపడెను. వెండికి కొంచెము గిరాకి కలిగెను. ఈనాడు సాయంత్రం వెండి హాజరు ధర రు 52-10-లు వరకు పడెను. లండన్‌నకు డెలివరికొనుటకై శుక్రవారమునాడు రాత్రి అమెరికా ఆర్థికశాఖవారు బొంబాయి వెండి మార్కెటులో 1000 కడ్డీల వెండిని ఖరీదుచేసి రనియు, వెండికి పైదేశమునుండి కొంచెము గిరాకి కలిగెననియు దెలియవచ్చెను.

వేలము సోమవారమువరకు స్టాక్‌మారకము డైరెక్టర్లు చే వాయిదావేయబడెను. బొంబాయి మార్కెటులో 27000 కడ్డీలువరకు వెండి స్టాకులో నున్నదనియు, అందు 10,000 కడ్డీలవరకు అమెరికా వారిచే ఖరీదు చేయబడెననియు, అమెరికావారు మరొక 10,000 కడ్డీలను ఖరీదుచేసినచో బొంబాయి వెండిమార్కెటుచిక్కులు పర్దుబాటు కాగలవనియు దెలియుచున్నది.

బొంబాయి, డిసెంబరు 23:—

వెండి హాజరు రు 58-12-0 లుచొప్పున సుమారు 12009 కడ్డీలు వరకు డిసెంబరు సెటిల్మెంటునకు ఖర్చుపడినవి. ధరల వ్యత్యాసము డిసెంబరు 27 వ తేదిన సరిపెట్టబడును. (అ. ప్రె.)

క్వెట్టానగర పునర్నిర్మాణము

అధికారులుండుప్రాంతము ప్రాతస్థలమునందే యుండును

ఉద్యోగేతరులు 1937 వ సం॥ ఏప్రిలుమాసమువరకు తమప్రాంత పునర్నిర్మాణమునకు బూన వీలు లేదు

భారతప్రభుత్వముయొక్క ప్రకటన

ప్రస్తుతము అధికారులున్న ప్రాంతములలోనే సాధ్యమైనంతవరకు ఉద్యోగుల క్వెట్టానగరభాగమును పునర్నిర్మాణము జేయుటకును, గవర్నమెంటు శాశ్వత యుద్యోగులకు భూకంపమువల్ల నాశనముగాని భవనములు నిర్మింపబడి యిచ్చుటకును, వ్యక్తిగతులగు యజమానులు వారి ప్రాతస్థలములలో భవనములను పునర్నిర్మాణము జేసుకొన యుద్దేశించిన ఎడల, ఆరోగ్యవిషయములందును, పునర్నిర్మాణ విషయమునందును, చాల కఠినమైన నిర్బంధములకు సమ్మతించిననే అనుజ్ఞ నిచ్చుటకును, నిశ్చయింపబడినట్లు భారతప్రభుత్వ ప్రకటనము తెలుపుచున్నది.

ఉత్తర, వాయవ్య భాగములందు గల అన్నిస్థలముల కంటెను క్వెట్టా ప్రాంతమే మిగుల పదిలమైనట్టియు, సురక్షితమైనట్టియు స్థలముగ నున్నదని ప్రావీణ్యులు అభిప్రాయపడుచున్నారు.

క్రొత్తఢిల్లీ, డిశంబరు 28:—

క్వెట్టాభవిష్యత్తునుగూర్చి భారతప్రభుత్వము ఇదమిత్థమని తేల్చినది. భారత ప్రభుత్వమువారు తేలిన పర్యవసానములు ముఖ్యముగ రెండు తెరగులుగ నున్నవి.

ప్రథమ తీర్మానము ననుసరించి, అధికారులుండు క్వెట్టానగరభాగము, ప్రస్తుతము వారుండు ప్రాంతమునకే, పునర్నిర్మాణము జేయబడును. ఇకమీద క్వెట్టాలో శాశ్వతముగ నుండి గవర్నమెంటు పనులను చేయు ఉద్యోగు లందరికిని, భూకంపములకు గురికాజాలని భవన రాజములు నిర్మించి యివ్వబడును.

ద్వితీయ నిశ్చితము ననుసరించి, క్వెట్టాపుర జనులు మరల క్వెట్టాకు రాదలచినయెడల వారెల్లరును ప్రాతనగరభాగమునందే పునర్నిర్మాణము జేసుకొన సంసిద్ధులై యుండవలెను. పురజనులు తిరిగివచ్చి పునర్నిర్మాణమునకు పూనుటకుమాందు, వారి శ్రేయస్సుకొరకే, అతిశ్రేష్ఠమైనట్టియు, అందుచేత అధిక వ్యయముతో గూడినట్టియు జీవితపద్ధతులపై నివసించుటకు మొట్టమొదటనే పూచీపడవలెను.

పై తీర్మానములకుగల కారణాతిశయములు

ప్రథమ తీర్మానము, సైనిక కారణములపైనను, భూకంపపు ఉపద్రవములగూర్చిన కారణములమీదను, ఆరోగ్య విషయములపైనను ఆధారపడియున్నది. భారత ప్రభుత్వము యీ కారణముల నన్నిటిని విశదపరచుచున్నది. విదేశీయులు దండెత్తి రాకుండ నిరోధించుటకు తగినట్టి స్థలమున క్వెట్టా యున్నదనియు, పశ్చిమ హిందూదేశమున క్వెట్టాచాల అనుకూలస్థలమనం దుండుట చేత సరిహద్దు జాతులను కట్టుదిట్టములలో నుంచుటకు అనుకూలముగ నున్నదనియు, తన్మూలమున ఉత్తర సరిహద్దు యొక్క ఆరువందల నిడివిగల భాగముయొక్క (దక్షిణ) ప్రాంతమున శాంతి భద్రతలనుక్రమముగ రక్షింపవీలగుచున్నదనియు, భారత ప్రభుత్వము తెలుపుచున్నది. క్వెట్టా విషయమున మరియొక అనుకూలముగూడ చూపబడుచున్నది. క్వెట్టా శీతోష్ణము సంవత్సరము పొడవునను అనుకూలముగ యుండుటచే పటాలములు అచ్చటనే యుండగలుగుచున్నవి. తమ తరిఫీదులను సంవత్సరము పొడవునను నిరాటంకముగపటాలములు సాగించుకొన గలుగుచున్నవి. సివిలుండి సరిహద్దు వరకుగల ప్రదేశములలో మరెచ్చటను లేని చాల అనుకూలవిమానాశ్రయస్థలము క్వెట్టాలోనే గలదు. భూకంపములు, ప్రవాహములు అడ్డులై యేర్పడ కుండుటకై, అన్నిరకముల యుద్ధ సామగ్రుల ఉగ్రాణమంతయు క్వెట్టాలోనే యుంచదగియున్నది. ఈ సందర్భములలో యిప్పుడున్న పటాలపు బలమంతటి సైన్యము క్వెట్టాలో నుండవలసిన అవసరమెంతయో గలదు. మిలిటరీ దళములు క్వెట్టాలో నుంచబడవలసియుండుటచేత, సివిల్ పాలనా ప్రధానకార్యాలయములను క్వెట్టాలోనే యుంచుట చాలమంచిది.

అపాయమునకు గురిచేయుటకై గవర్నమెంటు తమ సేవకులను బుద్ధిపూర్వకముగ క్వెట్టాకు మరల పంపదు

ఇటీవల జరిగిన పిడుగువంటి భూకంపపు ఉపద్రవమునకు మరల గురిచేయుటకైనచో, గవర్నమెంటువారు తమ సేవకులను బుద్ధిపూర్వకముగా క్వెట్టాకు పంపజాలరు. బెలూచిస్థానము నందు ఎచ్చటగాని ముందుగ జాగ్రత్త పడియుండుటకై భూకంపములకు తొణకని పద్ధతులపై నిర్మాణములు జరుగవలెనని సర్వేల డైరెక్టరు జనరలుగారు అభిప్రాయపడిరి. ఆ యభిప్రాయముతో గొప్ప అనుభవజ్ఞులగు ఇంజనీరులుగూడ యేకీభవించుచున్నారు. వారి యభిప్రాయములను మన్నింపవలసినఅగత్యము గలదేని, బెలూచిస్థానమున మరేచోటనైన పునర్నిర్మాణము జేసిన లభింపగలమేళ్లు, భద్రతలకన్నను హెచ్చునట్టివే క్వెట్టా పునర్నిర్మాణమువల్ల చేకూరబడగలవు. మరియు భూకంపపుపుసుల కేంద్రీకరణము బెలూచిస్థానమునుండి మెల్లమెల్లగా వాయవ్యదిక్కుగా వెడలిపోవుచున్నది. కావున ఇకపై భూకంపములు కలిగినను మేసెల 31-వ తేదిన జరిగిన భూకంపపు మార్గముపై నుండజాలవని తెలియజేయుచున్నది.

క్వెట్టావంటి ఆరోగ్యస్థలము ఆప్రాంతమున వేరొండు లేదు

బెలూచిస్థానము అంతయును భూకంపములు జరుగుటకు అనుకూలస్థలమై యున్నది. అప్పుడప్పుడు భూకంపములు తిటస్థించుచునే యుండగలవు. అయినప్పటికిని యిదివరకు వచ్చినంతటి తీవ్రతతో ఇకపైసంభవించుట అసాధ్యము. భూకంపము జరిగినచోట మరల సంభవింపదని తోచుచున్నది. క్వెట్టాలో ఇటీవల సంభవించిన వినాశము మహా విపరీతమై యుండెను. దానికి కారణము క్వెట్టాలోని భవనముల నిర్మాణమునందలి గొప్పలోపములే. చక్కనిపద్ధతులపై కట్టబడనిగృహములకే అపారనష్టములు వాటిలియుండెను. కాని భూకంపములతాకుడు తగులని తెరగున సృష్టింపబడిన భవనములు చెక్కుచెదరక నిలిచి యుండెను. అంతేగాక, ఘనదివ్యభవన రాజములు గూడ కట్టుకదలక యుండెను.

క్వెట్టానగరప్రాంతమును, నగర ప్రదేశమును ప్రవీణులు యిటీవల పరిశీలించి యుండిరి. క్వెట్టాచుట్టుపట్టనుండు లోయలలోని ఇతర ప్రదేశములన్నిటికన్నను, క్వెట్టానగర ప్రదేశమే ఆరోగ్యకరమైనదని ఆనిపుణులభిప్రాయపడిరి. క్వెట్టాలోనున్న పల్లములలో నీరు నిలిచియుండుటచేత దోమలు అచ్చటపుట్టి వ్యాపించుచుండెను. భూకంపమువల్ల యిపుడు యేర్పడిన దిబ్బలనెల్ల త్రవ్వితీసి, అనుట్టితో పల్లములనెల్ల పూడ్చివేసినయెడల, ఆరోగ్య సౌభాగ్యవిషయమున క్వెట్టానగరము మరి యేనగరమునకును తీసిపోజాల దని ఆప్రవీణులు తెలిపిరి.

పునర్నిర్మాణమునకు క్రొత్తస్థలము కోరబడిన, జనామోద ముండదు; పైగా పెక్కుచిక్కు లేర్పడగలవు

క్వెట్టా పునర్నిర్మాణమును గూర్చి భారతప్రభుత్వము రెండు మార్గములపై చర్చించిరి. తత్ఫలితముగా, క్వెట్టానగరము ఉండిన ప్రదేశమునకే పునర్నిర్మాణము చేయుటకు నిశ్చయించిరి. ఏలనగా పటాలములకు సమీపముగా తమ నివాసములను యేర్పరచుకొని, నగర పునర్నిర్మాణమును శాంతముగ గావించుటకు వర్తకులను, ఇతర పౌరులను సహజముగ గోరుదురు. క్వెట్టాస్థలము గాక, వేరొకస్థల మేదైనను, అందు ప్రకృతిసిద్ధముగ ఎన్ని అనుకూల్యము లున్నను, పటాలముల సంరక్షణమునకు దూరమైయుండినయెడల ఆస్థలము ప్రజామోదమును బడయనేరదు. మరియు, ప్రాతస్థలములో పునర్నిర్మాణము జేయరా దని నిషేధించిన పక్షమున వ్యక్తుల హక్కులు నాశనమై పెక్కు చిక్కు సమస్యలు విజృంభింప గలవు. కంటోన్మెంటుకు దగ్గరగ నగర నిర్మాణము జేయుటకు, ప్రాత క్వెట్టా నగరస్థలము తప్ప వేరు కనబడ కున్నది. మరియే స్థలము నందైన పునర్నిర్మాణమును జేసిన ఎడల రైల్వే స్టేషనుకు దూరముగ నుండగలదు, అందులకు కాగల ఖర్చు తక్కువగను నుండజాలదు, మీదుమిక్కిలి అందు నివసించుటకు సాహసించువారును అరుదుగ నుందురు.

కాబట్టి చేయదలచియున్న కార్యములు

కావున క్వెట్టాలోని దిబ్బలు త్రవ్వితీయబడును. ఆప్రాంతమంతయు చక్కబేయబడును. అనేక బాటల వెడల్పు చాలహెచ్చు చేయబడును. భవననిర్మాణమునకు ఏర్పరుచబడు కఠినమైన నిబంధనలు కచ్చితముగ అమలులోనుంచబడును. భూకంపము జరుగక పూర్వము క్వెట్టాలోనుండినంత జనసంఖ్య మరల ఏర్పడినచో, క్రొత్తక్వెట్టా పట్టణము అతి విశాలమై యుండగలదు. భావికాలమున భూకంపపు విపత్తు సంభవింపకుండునట్లును, సంభవించినను దాని ఉపద్రవము మట్టగింపజేయునట్లును, రోగములు, అంటువ్యాధులు తలజూపకుండునట్లును, ఆధునిక శాస్త్రీయ పద్ధతులపై క్రొత్త నగరమును నిర్మింప జేయుటకై నగర నిర్మాణ నిపుణుని ఇండియా గవర్నమెంటువారు నియమించిరి. ప్రస్తుత క్వెట్టా నగరమునకు దక్షిణమునను, ఆగ్నేయమునను నున్న ప్రదేశములను క్రొత్త నగర నిర్మాణమునకై సంపాదించుటకు భారత ప్రభుత్వమువారు ఆలోచించుచున్నారు. భూమిని ఆర్జించు చట్టముక్రింద నోటీసులు పంపబడుచున్నవి. 1937 వ సం॥ ఏప్రిల్ నెలలోపున అధిక సంఖ్యాకులగు ఉద్యోగేతరులు పునర్నిర్మాణములకు పూనుదు రనుట అసంభవము. ఆస్తి యజమానులకు కలిగిన అపారకష్టమును తగ్గించుటకై, ప్రాతస్థలములను చక్కబరుచుటకయు ఖర్చులను భారత ప్రభుత్వమే భరింపగలదు. కాని ఆ ప్రదేశములందు చిక్కగల భవననిర్మాణమునకు పనికి వచ్చు సామానులెల్ల ప్రభుత్వమువారికి ఉచితమని తోచిన విధమున ఉపయోగపరచుకొనబడును. ఆ సామానులు ఒకవేళ అమ్మివేయబడిన పక్షమున, వచ్చు మొత్తము రాజప్రతినిధిగారి క్వెట్టా భూకంప సహాయ నిధికి యిచ్చివేయబడును. ఈ విధముగ వచ్చు మొత్తము ప్రత్యేకపరచి యుంచబడును. క్వెట్టా నగర ఆస్తి యజమానులు భూకంపముచే నష్టపడియుండిన, వారికి అవసరమున్న ఎడల ఆ నిధిలోనుండి సహాయము చేయబడును.

(అ. ప్రె.)

ట్రేడు యూనియన్ కాంగ్రెసు ఆఫీసు సోదా

కలకత్తా, డిసెంబరు 28:—

ట్రేడు యూనియను కాంగ్రెసు ఆఫీసులను పోలీసువారు నేడు సోదా చేసిరి. కార్పొరేషను ఉద్యోగులలో కొంత మంది సమ్మె కట్టెద రని బెదరించిరి. దీనికి సంబంధించిన కరపత్రములను పోలీసు వారు స్వాధీనపరచుకొనిరి. పోలీసు వారు ప్రింటింగు ప్రెసునుగూడ సోదాచేసి అందుండి కొన్ని పుస్తకములను స్వాధీన పరచుకొనిరి. ఒక ఇంటిని గూడ వీరు సోదాచేసి అందున్న ఒక యువకుని పోలీసు స్టేషనుకు తీసుకొనివెళ్లిరి. (అ. ప్రె.)

నమ్మకముగాను, మితవ్యయముగాను, లాభదాయకముగాను జరుగగల మోటారు రవాణా వ్యవహారములో మీకు సంబంధము కలిగియున్నయెడల, ఈ పుస్తకమునకై వ్రాసి తెప్పించుకొని చదువుడు.



అడిసన్ అండ్ కో, లిమిటెడ్.,
మద్రాసు అండ్ బ్రాంచీలు.

A FAIRER, WHITER SKIN—OVERNIGHT!

MONEY BACK Guarantee

ఇది పనిచేయనిచో మీ సొమ్ము వాపసుచేయబడును.

ఈ క్రీమును వాడినచో శరీరము మృదువుగానుండి మంచి అందము చేకూరును. మొటిమలు మచ్చలు వగైరా మటుమాయమగును. ఇది నిజముగా సాటిలేనిది.

CHEVALIER BEAUTY CREME
The Miracle Bleach!

ఖరీదు రు 2-8-0 బజారులో దొరకును. లేదా పీపిద్వారా రు 2-14-0లు సోల్ యేజంట్లు.

బ్యూట్సు ప్రొడక్ట్సు (ఇండియా) ఏజన్సీస్. 36, Opp. G. P. O. Bombay.

సోల్ స్టాకిస్టులు: యస్. దేశాయిగాండర్, 41, బందరువీధి, మద్రాసు.

మడతపెట్టె కెమేరా



ఇపుడు మీరు ఫోటోగ్రాఫు సులభముగా నేర్చుకొనవచ్చును. 1935 టాయి కెమేరా రు 1. నిజమైన పెట్టె కెమేరా రు 2-12-0 మేలురకము రు 3-12-0. మడతగలది రు 5 లు. మేలురకము రు 7 లు. స్పెషల్ రు 10 లు. ఒకడజను ప్రింటింగు పేపర్లు 4 ఫిలిములు, డెవలపింగు ద్రావకములతో, వాడువిధము తెలుపబడును. మావద్దకొన్న ఫిలిములకు ఉచితముగా డెవలపింగుచేయబడును. ఇతర యింగ్లీషుకెమేరాలు 8¼ × 2¼ సైజు బాక్సు 020 రు 5 లు. D-16 రు 8 లు. మడతగలది రు 17-8-0 స్టాకులోనున్నవి.

BHARAT UNION, TRADING CO,
1 (138-35) Post Box No- 2394, (Sec. A.P.) Calcutta.

అమెరికన్ ఎయిర్‌గన్ (తుపాకి)



ప్రతి తుపాకితో 50 గుండ్లు ఉచితము. ఆకారములోను పనిచేయుటలోను యిది నిజమైన తుపాకులతో సమానముగా నుండును. పెద్దశబ్దముకలుగును. 200 గజముల దూరములోనున్న వస్తువును సరి చూచి కాల్చవచ్చును. లైసెన్సు అవసరములేదు. ఖరీదు సింగిల్ షాట్ రు 6/- లు. 350 గుండ్లు రు 8/- లు. 500 గుండ్లు రు 10/- లు. 1000 గుండ్లు రు 14/- లు. మేలురకము రు 25/- లు ఎయిర్ పిస్టల్ రు 2/- లు. పోస్టేజి ప్యాకింగు ప్రత్యేకము. పైతెలిపిన గుండ్ల సంఖ్య ఒకసారి అమర్చబడియుండును. కాల్చునపుడు అని ఒకటివెంబడి ఒకటి వరుసగా ప్రేలుచుండును. వాడు విధము తెలుపబడును. S. BROTHERS, Post Box No. 2412 Sec A. P. Calcutta.

జాగ్రత్తగల యిల్లాండ్లు కుటుంబ నిమిత్తము ఈమందును ఇంటిలో ఉంచుకొందురు.

సిరోల్జిన్ "రోచె"

దగ్గులకు, కైత్యములు, అొమ్ము పడిశము ఇన్‌ఫ్లూయెంజా జ్వరములకు ఇది ఒక్కటే ఔషధము.

వైస్రాయి క్వెట్టా నిధి

క్రొత్తఢిల్లీ, డిశంబరు 19:—

వైస్రాయి క్వెట్టా భూకంప సహాయనిధికి ఇంతవరకు రు 48,95267,-1-7." 45 పవునులు వసూలైనది. (అ. ప్రె.)

వార్తావళి

దేశీయవార్తలు

క్వెట్టానగరము తిరిగి ఆస్థానము నిర్మించవలెనని ప్రభుత్వమువారు నిశ్చయించి, ఆ విషయమై ప్రకటించిరి 5

అంతర్జాతీయమైత్రి సంఘసభ గాంధిగారు హాజరగుటకు గాను వార్ధాలో జరుగును 5

కలకత్తాలోను, బొంబాయిలోను రెండు త్రోత్తరంకు హత్యకేసులు బయల్పడినవి 6

లాహోరులో శిక్కుని హత్య గావించిన మహమ్మదీయునకు ఉరిశిక్ష విధించబడెను 6

కుంభకోణంలో కాంగ్రెసు ప్రచారకులకు 6 నెలల శిక్ష విధించబడెను 7

విదేశవార్తలు

నైజీరియాకు యింధుక నెమ్మదించినట్లు వార్త వచ్చెను 7

ఇటలీ - ఈజిప్టు సంఘర్షణనూనులు 7

ఈడెనుగారి నియామకము ఇటలీ కిష్టములేక ప్రతికూలాభిప్రాయము వెలువడెను 7

స్థానికవార్తలు 8

న్యాయానుక్రీడలు 8

ఆంధ్రపత్రిక

1935-వ సం॥ డిసెంబరునెల 24-వ తేది మంగళవారము

స్థానికసంస్థలు - దేశీయమహాసభ యేబదవవర్ధంతి

దేశీయ మహాసభ యేబదవ వర్ధంత్యుత్సవము వచ్చే శనివారము దేశమంతటను జరుగనున్నది. ఈయుత్సవమునందు జాతిమతభేదములు లేకుండ పక్షభేదములు లేకుండ సర్వులును బాల్గొనునటుల దేశీయ మహాసభాధ్యక్షుడు యిదివరలో గావించిన ప్రకటన మందరకును దెలిసియేయున్నది. ఇందు వ్యక్తులు మాత్రమేగాక సంస్థలును బాల్గొనదగును. అందు రాజకీయపక్షమును ప్రోత్సహించు భావ మేమాత్రమును లేదనియే నమ్ముచుంటిమి.

ఈ దేశమున గల రాజకీయపక్షమేదియైనను భారత స్వాతంత్ర్యము నపేక్షించనిది లేదు. అందుల కనుసరించు మార్గముల భేదాభిప్రాయము లుండవచ్చును. దేశీయ మహాసభ జననమును అభివృద్ధిని గమనించిన యెడల, ఈ సంస్థ జేసిన యాందోళము వల్లనే భారతదేశమున రాజకీయముగ గలిగిన సంస్కరణములన్నియును నేర్పడెనని యందరు నంగీకరింపవలసియున్నది. ఉన్నతాదర్శముతో నున్నత వాంఛితములను ప్రదర్శించుచుండ వానిని నెరవేర్పకున్నను యేదోవిధముగ నొక యభివృద్ధిమార్గము క్రమక్రమేణ ఏర్పడుచుండెను. వానితో దేశీయ మహాసభ తృప్తిగాంచలేదు. కాని ద్వంద్వవిధానమున నేర్పడిన స్థానిక స్వపరిపాలనము మాత్రము కేవలము నేతిబీరకాయచందమై తద్వ్యతిరేకముగ నాచరణయందు ప్రత్యక్షమయ్యెనని యిప్పటికి 16 సంవత్సరములనుండియు గలిగిన యనుభవము స్పష్టముజేయుచున్నది. ఇతరరాష్ట్రములపాట యెటు లున్నను యీ రాష్ట్రమున నియ్యది యనర్థముగ నుండెను. చట్టమునందున్న లోపములటుండ యీ సంస్థ లెవరి యధీనమున నుండెనో వారును సంతకన్న నధ్వాన్నముగ ప్రవర్తించుచుండిరి.

ఎటులున్నను యీ సంస్థలు గొన్ని నేడు విశాలాదర్శములును భావములును గల దేశీయవాదులతో నిండియుండుట వలన భారతస్వాతంత్ర్యోద్యమము నభినందించుచు యేబది సంవత్సరముల నుండియు నందులకు సేవజేసిన దేశీయ మహాసభ యుత్సవములందు పాల్గొనదీర్మానించినవి. అట్టి తీర్మానమున కంగీకరింపని సంస్థలు కొలదిమాత్రముగ గాన్పించును. వాని కేమియును చిక్కులేదు. దేశీయమహాసభ యుత్సవములందు పాల్గొని యందులకు కొంత ద్రవ్యమును వినియోగించుటకు దీర్మానించినసంస్థల కిపుడు ప్రభుత్వమువారు గావించిన యుత్తరువువలన నాటంక మేర్పడుచున్నది. ఇదివరలో భారతీయ పతాకములవిషయమై యొక యుత్తరువు గావింపబడెను. ఇపుడు యీ యుత్సవములకు గాను జేయు ఖర్చునకు ప్రభుత్వమువా రంగీకరింపరని ప్రకటింపబడినది. కారణ మేమి? ఖర్చుపెట్టునది రేటుపేయర్లడబ్బు. ప్రయోజనము రాజకీయ పక్ష గౌరవార్థము. అందువలన స్థానికసంఘములు గాని పంచాయతీబోర్డులు గాని దమధనమును యేవిధముగను దేశీయ మహాసభ యుత్సవములకు గాను ఖర్చు జేయరాదు. లోకలుబోర్డుచట్టప్రకారము అయ్యవి చేయు ఖర్చు అంతయును ప్రభుత్వమువారి యనుమతి బడయవలసియున్నను రేటుపేయర్ల దమ డబ్బును యిందులకుగాను ఖర్చుపెట్టవచ్చునందురో, రాదందురో కనుగొన్నయెడల ప్రతికూలాభిప్రాయము నెవ్వరును జెప్పరనియే మావిశ్వాసము. అయినను ఒక విషయము. ఇయ్యది పోటీకి మేము సూచించుట లేదు. జస్టిసుపక్షమును రాజకీయపక్షమే. ఆపక్ష ప్రచారమును జేయు మిషతో మంత్రులు రాష్ట్రమున వివిధప్రాంతములకు బోయినపుడు స్థానిక సంస్థలు యెంతెంతయో ఖర్చు బెట్టి సన్మానముల నేల జేయవలెనని యడిగెదము? ఆర్థికముగ జూచిన యెడల స్థానికసంస్థ లేవియు నిట్టి ఖర్చులను రేటుపేయర్లడబ్బునుండి పెట్టగూడ దని యుత్తరువు జేసినయెడల యుక్తముగ నుండెడిది. ఇకను దేశీయమహాసభ రాజకీయపక్షము గావున వ్యయము గూడదందురా యీ విషయమున దేశీయమహాసభాధ్యక్షుడు గావించిన ప్రకటనమును గాంచినయెడల రాజకీయ పక్షభేదముల కెట్టి యవకాశమును లేదనియు నీయుత్తరువు నిర్నిమిత్త మనియు తెలియగలదు.

ఇతరరాష్ట్రములం దెచ్చటను యిట్టి యుత్తరువులు బుట్టినటుల నింకను దెలియదు. ఖర్చుచేసినపిదప సర్‌చార్జి జేయవచ్చునని యూరకుండెనేమో! ఇచటను అటులజేయకుండ ముందే ప్రభుత్వమువారు అట్టి ఖర్చున కసమ్మతిని దెల్పియిందులకుగాను రేటుపేయర్ల డబ్బును వృథ జేయరాదని ఆర్థిక నిర్ణయము జేయబూనిరి. ఇపుడిదివరలో నీ యుత్సవములకుగాను వెచ్చింపదీర్మానించినసంస్థ లేమి చేయవలెననునది ముఖ్యాంశము. డబ్బును ఖర్చుపెట్టవల దన్న యుత్సవము లాగిపోవలసినదేనా? ఈ యుత్సవములు జరుపుటకు సమ్మతించిన యా యా స్థానిక సంస్థల సభ్యులందరును యిందులకు వలయు ధనమును సమకూర్చి నిర్ణీతపద్ధతి నా యుత్సవమును జరిపెద రనియే నమ్మెదము. జాతీయమహాసభ యేబది సంవత్సరములు జేసినసేవ నభినందించుచు తీర్మానింపవచ్చునని యుత్తరువు నందున్నటుల దెలియుచున్నది. అంతవరకైనను అంగీకరించినందులకు ప్రభుత్వమువా రభినందనీయులగుచున్నారు. ఖర్చు యెవరు బెట్టినను డబ్బు యెంత జేరినను యీ అభినందన సంతోషమును యేదోవిధముగ స్థానిక సంస్థలన్నియును బ్రకటించుననియే విశ్వసించెదము. రాజకీయపక్షవాసన లేనివియు, దేశీయమహాసభ యాదేశించినవియు నగు ఖద్దరు, అస్పృశ్యతానివారణము, గ్రామ పరిశ్రమల కేవిధముగ ప్రోత్సాహము నీయదగునో అటుల జేయవచ్చును. హరిజనులకు స్వదేశ వస్తువులను ఖద్దరును గొని పంచియీయవచ్చును, లేదా వారలకు మిఠాయీలనే పంచవచ్చును. అస్పృశ్యతానివారణమును గూర్చియు గ్రామ పారిశ్రామికాభివృద్ధినిగూర్చియు నుపన్యసింపవచ్చును. ఖద్దరులో రాజకీయ వాసన యున్నదని యనుమానమైన యెడల వదలివేయ వచ్చును. సర్‌సి. వి. రామనుగారు పారిశ్రామిక ప్రదర్శనమును బొంబాయిలో ప్రారంభము జేయుచు జెప్పినటుల యిపుడు దేశము నాక్రమించిన సమస్యయు వెంటనే పరిష్కారము గావలసినదియు రాజకీయమును సాంఘికమును గాక ఆర్థికమైయున్నది. ఈ యుత్సవమును గూడ దేశము యొక్క ఆర్థికపరిస్థితుల గమనించియే నిరాడంబరముగ మితవ్యయముతో జరుపవ లెననియు కాంగ్రెసు అధ్యక్షుని సందేశమై యుండెను. అట్టి తరి, రేటుపేయర్ల డబ్బు యిందులకు వృథ జేయునదియు నెక్కువయుండెడిది గాదు. ఎటులైన నేమి ప్రభుత్వమువారట్టి నిర్ణయమునకు గడంగిరి. అప్పటికిని మేము దెల్పిన విధమున స్థానికసంస్థలీ యుత్సవమును జయప్రదముగ నిర్వహించుననియే యాశించుచున్నాము.

రైలు - రేవు వ్యాపారము పోటీ

ఇదివరలో రైలుకును రోడ్డు మోటారుబస్సులకునుమాత్రమే పోటీ యుండెననుకొనుచుంటిమి. ఇపుడు మొన్న ఢిల్లీలోజరిగిన రైలు, రేవు నౌకావ్యాపారస్థుల సమావేశమున దెల్పిన యంశముల జూడ, యీ రెండువిధములవానికి గూడ తీవ్రమగు పోటీయే యున్నటుల గాన్పించుచున్నది. ఈ సభను సమావేశపరచినది భారత ప్రభుత్వమువారే. పోటీగూడ సముద్రతీరవ్యాపారము జేయు కంపెనీలకును ప్రభుత్వమువారికే యని చెప్పవచ్చును. ఎందుచేతననగా, చాలవరకు రైల్వేలు ప్రభుత్వపరిపాలనముక్రిందనే గలవు.

ఈనభయందు ఢిల్లీలో నుభయపక్షములవారును దెల్పిన వారివారి కష్టములను ప్రభుత్వమువారు గావించిన ప్రకటనమునందు వివరింపబడినవి. వారి తప్పనీసు వీరి తప్పనివారు దెప్పకొనుటగాన్పించును. రైల్వేలు రేట్ల నెంతెంత మోతగ్గించి సముద్రతీరమునకు ఓడలలో బోవలసిన సరుకుల నటు మరల్చుకొని తమకును యెదుటివానికి గూడ లాభము లేకుండ జేసి రని ఓడవ్యాపారస్థులవాదము. రైల్వేవారు పోటీకేమియు నటుల జేయలేదనియు, తమకు గిట్టినంతవరకు మాత్రము తగ్గించినట్లును యీ ఓడ వ్యాపారముగూర్చి కంపెనీలతో సమాధానము జేసికొనుటకు అభ్యంతరము లేదనియు దెలుపుచున్నారు. ఏ యేర్పాటుజేసికొన్నను దమరేట్ల నెక్కువ జేయవలసి యుండునని తెల్పిరి. తుదకు నెచట నైన ముఖ్యముగ నీ పోటీ తీవ్రముగ నున్న దని తలంచిన చోట నేయే పద్ధతు లవలంబింపడగునో యుభయులును రాయబారముల జరుపదగునని తీర్మానింపబడెను.

ఉభయులును యెవరికివారు దమ వ్యాపారము అభివృద్ధి గావలెననియు లాభముల గడించవలెననియు నాశించుట సహజము. పోటీ యనునది ప్రకృతిలోనే యున్నది. శక్తియున్నది తగినదే జయించుచున్నది. బండ్లదగ్గర నుండియు చూచినయెడల, రెండెడ్ల బండ్లు పోయి, ఒంటెద్దుబండ్లు, తరువాత జట్కాబండ్లు, మోటారుకారులు, బస్సులు, రైళ్లు, విమానములు వచ్చునరికి యేవిధముగ మొదటివానికి వాడుక వ్యాపారము తగ్గెనో అనుభవముమీద తెలియగలదు. టాక్సీలు బస్సులు యెక్కువైన పిదప మద్రాసులో జట్కాబండివా డెంత కష్టపడుచుండెనో ఎద్దుబండి వాడేస్థితిలోనున్నాడో యోచించువా రెవరును లేరు. పెద్దపెద్ద మూలధనము బెట్టి పనిజేయుచున్న ఓడ వ్యాపారస్థులు రేవు వ్యాపారమువారు దమ కష్టములను దెల్పుటవలన భారత ప్రభుత్వమువారీ విచారణ జేయవలసి వచ్చెను. ఏదైనను వాడుకొను వాని విషయముగూడ ఆలోచించ వలసియున్నది. ఎంత తక్కువఖర్చుతో సరుకు ఒకచోటనుండి యింకొకచోటునకు జేరిన అతనికి అంతమేలు. సరుకులుగొను వారికి గూడ వస్తువులు చౌకగ లభింపగలవు. పోటీ యున్నపుడే రేట్లు తగ్గుగగూడ నుండగలవు. రైల్వేలకు పోటీ లేకున్నయెడల రేట్లు యేమాత్రమును వారు తగ్గించరు. బస్సు పోటీవలన ననేకచోట్ల రేట్లను తగ్గించి బస్సులను పడగొట్టవలెననుప్రయత్నములు గనబడుచున్నవి. ఒక వ్యాపారమున కింకొకటి తోడ్పాటుగ నుండునటుల నాలోచించుట కష్టమైన విషయమేగాని అందువలన నొక పోటీని తప్పించుటకు రేట్లను దగ్గించుటయు నార్థికముగ నుత్తమమైన మార్గము గాజాలదు. రైల్వే ఆదాయములును యీ కారణములచేత గానిండు యితర కారణములచేత గానిండు లాభకరములుగ లేవను వార్తలు వినవచ్చుచున్నవి. అట్టి పరిస్థితులలో దేశాభివృద్ధికిని ఆర్థికముగ వ్యాపార పరిస్థితు లభివృద్ధి గాంచుటకును, రేవులును సముద్రతీరవ్యాపారమును రైల్వేలును గూడ దోడ్పడునటుల జేయుట ప్రభుత్వాదర్శమై యున్నది. ఇందులకు ఢిల్లీలో జరిగినసభయం దెట్టి ప్రయత్నమును జరిగియుండలేదు. మున్ముందీ సమస్యను విశాలదృష్టితో వీక్షించెదరనియే నమ్మెదము.

ఆంధ్రనాటక కళాపరిషత్తు

మరల నీపట్టణముననే ఆంధ్రనాటక కళాపరిషత్తు వచ్చే ఆదివారమునుండియు జరుపుటకు నిశ్చయింపబడినది. గత వత్సర మిచట పరిషత్తు జరిగినపుడు యీ సంవత్సరము బెజవాడ కాహ్వానింపబడెను. అచట నెట్టి ప్రయత్నములు జరుగకుండుటచేత గాబోలును గతవత్సర పరిషదధ్యక్షులును కార్యదర్శులును యితర కార్యనిర్వాహకులును మద్రాసులోనే జరుపుటకు నిర్ణయించిరి. మద్రాసులో నీరోజులలో క్రిస్టమసు వేడుకలతోబాటు నాటకములు, గానసభలు, పీపిల్సుపార్కు యేర్పడినవి. ధనమును వ్యయము జేయుటకుగా నీపట్టణమునకు వచ్చేడివారి కనకాశము లెన్నియో ప్రత్యేకముగ నేర్పడుచున్నవి. ఈరోజులలో యీసభలందును పరిషత్తులందును తీవ్రముగ చర్చించి యొక కార్యప్రణాళికను సిద్ధము జేసి సంవత్సరమంతయును దాని కొరకు బనిజేయుట కింతమాత్రమవకాశము గలుగునను సంశయమునుగూర్చి సందేహము గలుగకపోదు. ఇదివరలో నీ పట్టణమునకువచ్చి యాడిన నటకులే తయారయ్యెదరు. వారు చాలవరకు నాటకములాడుటను వృత్తిగ బెట్టుకొనినవారు. పరిషత్తువారల ఖర్చులను బెట్టుకొని యిచట నాటకముల నాడించి బహూకరించి పంపవలసియుండును. పరిషత్తునకును యిది యవసరముగనున్నది. ఇట్టి స్థితి పోవలయును. దేశమున రాజకీయముగ సంస్కరణములు గావలయునని యుత్సాహముతో దేశీయమహాసభను ఒక్కొక్క రాష్ట్రము ప్రతియేడును ఆహ్వానించి యందులకు దగిన యేర్పాటులను జేసి యెటుల జయప్రదముగ జేయుచుండిరో యట్టి యాదర్శము నిందుగూడ గైకొని ఆంధ్రదేశమున గల మండలము లన్నియు శ్రద్ధవహింపవలయును. పరిషత్తు ప్రత్యేకముగ నాటకములను ఆదర్శపూర్వకములుగ నుండువానిని సిద్ధము జేయించి యందులకు దగిన నటకులను దయారు జేయించి పరిషత్సమయమున ప్రదర్శింపవలయును. ఈపని తీర్మానములద్వారా యగునదికాదు. ఉపన్యాసములద్వారా జరుగదు. ఇందులకు ప్రత్యేకముగ గొందరు బూని సుప్రసిద్ధనటకులు గ్రంథకర్తల సహాయముతో జేయవలయును. గత వత్సరము పరిషత్తువారు దీర్మానించినటుల పత్రిక యొకటియు, నాటక బహూకృతి ప్రకటనమును నేర్పడెను. ప్రకటనము ననుసరించివచ్చిన నాటకములలో నొకదాని సుప్రసిద్ధమైనదని నిర్ణయించి యీ పరిషత్తుకాలమున దానిని ప్రదర్శించుటకు ప్రయత్నములు జరిగిన బాగుండెడిది. అది యంత సులభముగ జరుగదగిన కార్యము గాకపోవచ్చును. అయినను యీ పరిషత్తుయెడలను పరిషత్తు ఆదర్శములయెడలను ఆంధ్రదేశమునకభిమానముగలుగవలెను. కేవలము నిమర్శనలతోను ఖండనమండనములతోను గాలము బుచ్చక కవులును, గాయకులును, నటులును యీ కార్యమును సఫలము జేయుట విధి యని దెలుపగోరెదము. ఆంధ్రవిశ్వ విద్యాలయము ఆదర్శకమగు నాటకశాలను నిర్మించవలెననియు, గానశాస్త్రమున డిప్లొమాను బెట్టవలెననియు మున్నగు విషయములను గూర్చి డాక్టరు కనకరాజుగారు యీ మధ్య ఆంధ్రవిశ్వవిద్యాలయపు సెనేటు సమావేశమున నుపపాదించినదియు త్రోసివేయబడినదియు ఆంధ్రలోక మెరింగినదే. అతీర్మానము లేవిధముగ నుండవలెను, అందు విశ్వవిద్యాలయముల బాధ్యత యెట్టిది, కళాభిజ్ఞులును రసజ్ఞులు నగు ఆంధ్ర జమీందారులును, రాజులును యిందులకేల సాయము జేయరాదు, ప్రజా సహాయముతోనే నాట్యరంగము నేల నిర్మింపరాదు అను విషయముల జర్చించి యీ పరిషత్తు కార్యకరణ విధానమును నిర్ణయించి యొక్కొక్క కార్యమున కొక యుపసంఘమును నిర్ణయించునని తలంచెదము. ఇందులకు దేశమున గల ధనవంతులును, నటకులును, గాయకులును, కవులును దగినంత ప్రోత్సాహ మొసంగెదరనియే నమ్మెదము. ఇందలి ఆంధ్ర జాతీయతను విస్మరింపక ఆంధ్ర మండలము లన్నియును చేయూత నొసంగుట ధర్మమైయున్నది.

హుస్సేన్ మహమ్మదుకు ఉరిశిక్ష

బిషెకాసింగును హత్యచేసిన నేరారోపణకు

లాహోరు, డిసెంబరు 23:—

బిషెకాసింగును హత్యచేసిన నేరారోపణపై హుస్సేన్ మహమ్మదుకు సెషన్సుజడ్జి ఉరిశిక్ష విధించిరి. అక్టోబరు 23 తేదీ హుస్సేన్ పిస్టలొకటి పట్టుకొని బిషెకాసింగును తీవ్రముగాను ఇద్దరు శిక్కులు, వేరొక హిందూను స్వల్పముగాను గాయపఱచెను. ఆనాటి సాయంకాలమే వీనిని అరెస్టుచేసిరి. ముద్దాయి తానేచేసిన నేరమును ఒప్పుకొనెను. ఆవేశములో తానాపనిచేసితినని ముద్దాయి చెప్పెను. విచారణ సమయమున ముద్దాయి ఉల్లాసముగా నుండెను. తీర్పుచెప్పిన తర్వాత "మీకు తృప్తిగలిగినదా" అని ప్రశ్నించెను. కోర్టుచుట్టు పోలీసువారు కాపలాయుండిరి.

(అ. ప్రె.)

ట్రంకులో శవమునుంచిన నేరము

రహస్యము నేటికి వెల్లడియగుట

బొంబాయి, డిసెంబరు 23:—

ట్రంకులో శవము కన్పించిన నేరము సందర్భమున ముద్దాయిలను పట్టుకొనుటకు పోలీసు ఉద్యోగులు నెల 15 రోజుల నుండి విచారణ పలుపుచుండిరి. రతిలాల్ బిర్జీ, కాంతిలాల్ బిర్జీ అను ఇద్దరు సోదరులను ప్రధాన రాజధాని మేజస్ట్రేటు ఎదుట హాజరు పెట్టిరి.

ముద్దాయిలు జాహూబాలాబస్టాండ్ డ్రైవరు సహాయము కోరిరి. ఈ డ్రైవరు సహాయమున రహస్యము వెల్లడియైనది. హుంజు చేరుపరికి ముద్దాయిల వద్ద రెండు ట్రంకులుండెననియు మరలివచ్చునపు వారిలో పెద్ద ట్రంకును బావిలోను, చిన్నట్రంకును సముద్రములోను పారవేసి రనియు డ్రైవరు చెప్పెను.

పోలీసు వారు విచారింపగా రతీలాల్ ఒక యువతిని ప్రేమించియుండెననియు, ఆయువతినే హత్యగావింపబడినవాడు గూడ ప్రేమించుచుండెననియు తెలసినది. హత్యగావింపబడినవాడు అబ్దుల్ రాహ్మాను పీఠిలోనున్న రతీలాల్ ఇంటికివచ్చెననియు, రతీలాల్ వీనిని తన ఇంటిలోనే హత్యచేసి శవము ఒక పెట్టెలో పెట్టి పారవేసినటుల తెలిసినది.

జనవరి 3 తేదీవరకు ముద్దాయిలను పోలీసు రిమాండునం దుంచిరి. (యూ. ప్రె.)

భారతకాంగ్రెసు స్వర్ణోత్సవము

మదరాసు ఆంధ్రమండల కాంగ్రెసు సంఘ కార్యదర్శుల విజ్ఞప్తి

మదరాసులో జాతీయపతాకములు విక్రయింపబడు స్థలములు

మదరాసు, డిసెంబరు 24:—

కాంగ్రెసు స్వర్ణోత్సవ సందర్భమున పౌరులు ధరించుటకును, కారులు సైకిళ్లు గృహములు మున్నగు వాటిమీద నెత్తుటకును యీదినమవను... తెలుపబడిన స్థలములలో జాతీయపతాకములు విక్రయింపబడును గాన నగరవాసు లందరును వీటిని కొని 28 వ తేదీ శనివారమునాడు వాటిని విస్తారముగా సుపయోగింప గోరెదము.

1. డాక్టరు జంబులింగం దేవరుగారు 41 మింటు సుబ్బరాయలు స్ట్రీటు వామరుమనుసేట.
2. గద్దె రంగయ్యనాయుడుగారు పిడారియారు కోవెలస్ట్రీటు జార్జిటవును.
3. నామి వెంకటాచలం శ్రేష్ఠిగారి ఆఫీసు గోవిందప్ప నాయకను స్ట్రీటు, జార్జిటవును.
4. వానిళ్ల వెంకటేశ్వర శాస్త్రిగారి ఆఫీసు చీనాబజారు రోడు.
5. రామానుజులు నాయుడుగారు 70, స్ట్రీతామ్సు రోడు పెరంబూరు జార్కన్.
(6) వేమవరపు రామదాసు పంతులుగారి ఆఫీసు, సంధోము, మైలాపూరు.
7, డాక్టరు టి. రాఘవాచారిగారు హైరోడు, ట్రిప్లికేను.
8. భావ్యం కంపెనీ 105 దేవరాజమొదలి స్ట్రీటు పార్కుటవును.
9. ఆంధ్రపత్రిక ఆఫీసు, 6-7 తంబుచెట్టి స్ట్రీటు.

అని కార్యదర్శులు పి. ఎస్. భావ్యం, జి. రంగయ్యనాయుడుగార్లు వ్రాసిరి.

మైసూరులో కాంగ్రెసు పతాకముల నెత్తగూడదు

అది మహారాజుగారి ఘనతకు అగౌరవకరము

మైసూరు, డిసెంబరు 21:—

మైసూరు మహారాజువారి ప్రభుత్వమువకు ప్రత్యేకముగా నొకపతాకమున్నది. గాన మైసూరు సంస్థానములో యిల్లమీదను యితర స్థలములలోను కాంగ్రెసు పతాకమునెత్తివచో సంస్థాన ప్రభుత్వము నవమానించినట్లగును గాన దానివరును ఎత్తగూడదు. అని మైసూరుజిల్లా కేజస్ట్రేటు ఉత్తరువు చేసెను. ఎస్. రంగరామయ్య, కే. జీవన్నరావు, ఎస్. శ్రీరంగాచారిగార్లు మున్నగు కాంగ్రెసు నాయకుల కీనోటీసులు ప్రత్యేకముగా పంపబడెను. (ఎ. వి.)

ట్రంకులో స్త్రీశవము

పోలీసు విచారణ

కలకత్తా, డిసెంబరు 22:—

రైల్వేలైను దగ్గర ఒక ట్రంకుపెట్టె కన్పించెను. దీనిస్వంతవారు కన్పించనందున పోలీసువారు దానిని తెఱచి చూచుపరికి అందు స్త్రీశవము, ఆడపిల్లశవము కన్పించెను. స్త్రీమెడపై కత్తి పోట్లుండెను. పిల్లను గొంతుపిసికి చంపినట్లుండెను. పోలీసువారు విచారించుచున్నారు.

(అ. ప్రె. పె.)

బాబు రాజేంద్రప్రసాదుగారు

25 తారీఖు సాయంత్రము బొంబాయి వెళ్లుచుండుట

వార్ధా, డిశంబరు 23:—

స్వాతంత్ర్యవహోరముల విషయమై బొంబాయిలోనుండుట యవసర మగుటచే బాబురాజేంద్రప్రసాదుగారు అనుకొనినదానికిముందే బొంబాయి చేరెదరు. అవగా వార్ధాలో 25 తారీఖు సాయంత్రము బయలుదేరి 26 తారీఖు ఉదయము బొంబాయి చేరెదరు. 29 తారీఖు సాయంత్రము వరకు వారు బొంబాయిలో నుందురు.

(యూ. ప్రె.)

ఆస్ట్రేలియనులు కలకత్తా చేరుట

కలకత్తా, డిశంబరు 24:—

ఆస్ట్రేలియను క్రికెటు జట్టు ఆటకాండ్రు నేడుదయమున కలకత్తాకు వచ్చిరి.

అ. ప్రె.

క్రిస్టుమస్ పండుగ

న్యాయభోముని కభినందనము

కలకత్తా, డిసంబరు 23:—

మానవవర్షారంభిమయమగు క్రిస్టుమస్ పండుగ సందర్భమున భారతదేశపు ప్రజలతరపున సంస్థానాధిపతుల తరపున, వైస్రాయిగారు చక్రవర్తి కభినందనములు పంపిరి.

చక్రవర్తిగారి రిట్లు బదులుపంపిరి:—ప్రజలతరపున సంస్థానాధిపతుల తరపున మీరు తెలిపిన మనఃపూర్వక అభినందనములకు కృతజ్ఞుడను.

(అ. ప్రె.)

"ఇటలీకి చెంప దెబ్బ"

ఏడను నియామకముపై ఇటలీ అభిప్రాయము

ఏడనుగారు ఇటలీకి విరోధి యనియు, బాల్డ్విన్‌గారిచర్య ఇటలీపట్టుదలను అధికముచేయుననియు రోమ్‌ప్రముఖులు అభిప్రాయము తెలుపుట

నూతన విదేశాంగమంత్రి నియామకమువిషయమై పత్రికలవ్యాఖ్యలు

మధ్యధరాసముద్రమున బ్రిటను యుద్ధనావలను సంరక్షించువిషయమై ఆలోచనలు

టెంచియనుప్రాంతమున అబిసీనియనుల పరాజయము

ఈజిప్టు-ఇటలీ సంఘర్షణము

లిబియాసరిహద్దులయొద్ద ఇటలీ ఈజిప్టుసేనలకు పోరాటము జరిగినదను వదంతి

ఉపద్రవకరమగు విషమ పరిస్థితి

రోమ్, డిసెంబరు 23:—

పారిసు సంధిషరతులు అంతరించిన వని పార్లమెంటు సభలో బాల్డ్విను గారు ప్రకటించుట చేతను, ఏడను గారు విదేశాంగమంత్రిగ నియమింపబడుట చేతను ఇటలీ బ్రిటను పరస్పర సంబంధములందు గొప్ప ఉపద్రవమునకు దారిచూపగల విషమ పరిస్థితి ఏర్పడిన దని ఇచ్చటివారు అభిప్రాయపడుచున్నారు.

ఏడనుగారి నియామకము ఇటలీకి చెంపదెబ్బగ పరిగణింపబడుచున్నది. ఏడనుగారు విదేశాంగ మంత్రిగ నియమింపబడి రనువార్త అధికారవర్గ మునకు చేరిన వారినేకాక సామాన్య ప్రజలనుకూడ తీవ్రమగు ఆందోళనమునకు పాలొనర్చినది. ఏడనుగారు ఇటలీకి ప్రబలమగు విరోధియనియు, వారిచర్యలను జాగ్రతతో పరిశీలియుట అవసర మనియు అధికారవర్గమువారి అభిప్రాయమై యున్నది. అబిసీనియా విషయమై ఇటలీ పట్టుదలను అధికము చేయుటకు బాల్డ్విన్‌గారి కింత కన్న చక్కనిమార్గము దొరకియుండ దని ప్రముఖుల అభిప్రాయము తెలిపిరి.

అల్లరులు జరుగవచ్చు నను భయము

ఏడనుగారి నియామకమువల్ల ప్రజలయందు వ్యాపించుచున్న ఉద్రేకలేశములు ఏవిధముగ వ్యక్తమగునో ఊహించుటకు వీలు లేకున్నవి. బ్రిటనుపట్ల ప్రతికూలభావములను ప్రకటించుచు నగరమునందు అల్లరులు జరుగునే మోయని బ్రిటిషురాయబారి భయపడుచున్నాడు. మరల రాజీవిషయమై ప్రస్తుతము ప్రయత్నములు జరుగుటకూడ అసంభవమని తోచుచున్నది. అబిసీనియాలో మరల ఉభయసేనలకు సంఘర్షణము ప్రారంభమై అచ్చటచ్చట పోరాటములు జరుగుచున్నదని వార్తలువచ్చుచుండుటచే రాజకీయ రంగమునందలి కలవరమున్న ఆఫ్రికా యుద్ధరంగమునందలి పరిస్థితులు ప్రపంచదృష్టిని అధికముగ ఆకర్షించునని తోచుచున్నది. ఆర్థికపు టాంక్షలను ఇటాలియనులు చులకనచేయుచున్నారు. ఇటలీదేశమునకు నిజముగ ఒత్తిడికలుగజేయు కిరసనాయిలు అంక్ష అంతరించినదనియే ఇచ్చటి వారి అభిప్రాయమై యున్నది.

ఆస్ట్రియా అభిప్రాయము

వియన్న, డిసెంబరు 23:—

ఆస్ట్రియా ప్రధానగరమగు వియన్నవార్తా పత్రికలు ఏడనుగారి నియామకము విషయమై ఇటలీ పత్రికలధోరణిని అనుసరించుచున్నవి

లావలుగారి అభినందనములు

పారిసు, డిసెంబరు 23:—

నియామకమువిషయమై సంతోషమును ప్రకటించుచు ఏడనుగారిని అభినందించుచు లావలు గారు ఏడనుగారికి తంతివార్త పంపిరి. ఈ తంతి వార్తయందు లావలుగారు, ఉభయులకుగల స్నేహసంబంధములను గురించి ప్రస్తావన యొనర్చి, ఇకముందుకూడ ఈ స్నేహసంబంధములు స్థిరపడవలయునను ఆశను ప్రకటించిరి.

బ్రిటిషు పత్రికలవ్యాఖ్యలు

లండను, డిసెంబరు 23:—

ఏడనుగారి నియామకము విషయమై అన్ని బ్రిటిషుపత్రికలు సంతృప్తిని ప్రకటించుచున్నవి. అంక్షలను ఆమలనందుంచు విషయమై వ్యతిరేకాభిప్రాయము గల పత్రికలు కొన్ని మాత్రము ఈ నియామకమును ఖండించుచున్నవి. వీరు అత్యల్పకాలములోనే గొప్ప కీర్తిని గడించిరనియు, 1851 వ సంవత్సరమున విదేశాంగమంత్రిగ నియమింపబడిన గ్రిస్‌విలిగారు అనంతరము ఇంతవరకు విదేశాంగమంత్రులుగ నియమింపబడినవా రందరు వయస్సుచెల్లినవారుగ నుండిరి. ఇంత తక్కువ వయస్సులో విదేశాంగమంత్రిగ ఎవ్వరుపనిచేసి యుండ లేదు. 1836 సంవత్సరమున విదేశాంగమంత్రిగ పనిచేసి వయస్సులో చాల చిన్నవారని ప్రతీతి గాంచిన రోస్‌బరిగారి వయస్సుకన్న ప్రస్తుతము ఏడనుగారి వయస్సు రెండుసెలలు తక్కువగ నున్నది. లండను టైమ్సుపత్రిక ఇట్లు వ్రాసినది:—

ఏడనుగారు వయస్సునందు చిన్నవాడైనను అంతర్జాతీయ రాజకీయములందు గొప్ప అనుభవము గలవారై యున్నారు. వీరి నియామకము ప్రభుత్వమునకు అధికమగు బలమును కలుగజేయునని చెప్పరచ్చును. దౌర్జన్యమునకు పూనుకొనిన రాజ్యమును ప్రతిఘటించుట, శాంతమగు విధమున యుద్ధమును పరిష్కరించుటకై ప్రయత్నించుట ప్రభుత్వధర్మమని ప్రజాభిప్రాయము వ్యక్తపరుపబడినది. ఏడనుగారు ఈ ధర్మమును నెరవేర్చగలరని విశ్వసించుచున్నాము.

డెయిలీ టెలిగ్రాఫ్ పత్రిక ఇట్లు వ్రాసినది:— పారిసు రాజీ షరతుల ప్రకటనవల్ల ప్రభుత్వము పట్ల ప్రజలకు గల విశ్వాసము కొంతవరకుతగ్గెను. ఈ పరిస్థితులలో ఏడనుగారినియామకము ప్రజలకు సంతృప్తిని విశ్వాసమును కలుగజేయు నని చెప్పరచ్చును.

మార్నింగుపోస్టుపత్రిక ఇట్లు వ్రాసినది:—ఏడనుగారి నియామకము విషయమై ఆశ్చర్యము చెందవలసిన అవసరము లేదు. ఈ దేశమునందే గాక విదేశములందు కూడ ఈ నియామకము సంతృప్తిని కలుగజేయగలదు. మరల ఐరోపాఖండపు రాజకీయములందు అర్హస్థానము నాక్రమించుకొనుటకు బ్రిటనుకు మరల చక్కని అవకాశము ఏర్పడిన దని చెప్పవచ్చును మధ్యవర్తిగ పని చేయుటయందు ఏడనుగారు ప్రకటించిన ప్రతిభా విశేషములు నిర్మాణ కార్యములందు ఏడనుగారు ఉపయోగించినచో వీరి ఉద్యోగ కాలము కీర్తి వంతమై యుండ గలదని చెప్పవచ్చును.

డెయిలీ మెయిలు పత్రిక ఇట్లు వ్రాసినది:— సమితి ప్రతిష్ఠను కాపాడు విషయమై గట్టి పట్టుదలను ఏడనుగారు చూపుచుండిరి. కాని ఇట్టి పట్టుదల గొప్పచిక్కులకు దారిచూపునని ఇటీవల సంఘటనములు విశదపరచినవి. సమయానుకూల్యముగ ఏడనుగారు తన ఉత్సాహమును అణచుకొనె దరని నమ్ముచున్నాము.

డెయిలీ ఎక్స్‌ప్రెస్ పత్రిక ప్రతికూలాభిప్రాయమును ప్రకటించుచు ఇట్లు వ్రాసినది:— ఏడనుగారు స్థిరమగు అభిప్రాయములు గల వారైనను ఆ అభిప్రాయములను ఆచరణయం దుంచువిషయమై పట్టుదల సంకల్ప బలము లేదని ఇటీవల జరిగిన సంఘటనముల వల్ల వ్యక్తమగుచుండుటచే వీరి నియామకము అంత శ్రేష్ఠమైనది కాదని చెప్పవలసి యున్నది.

న్యూస్ క్రానికలు పత్రిక ఇట్లువ్రాసినది:— సమితి ప్రతిష్ఠను కాపాడు విషయమై బ్రిటిషు ప్రభుత్వమువారి విధానమునం జెట్టిమార్పు కలుగ లేదని ప్రజలకు నచ్చజెప్పుటకై బాల్డ్విన్‌గారు ఏడనుగారిని విదేశాంగమంత్రిగ నియమించి అస్వీయమగు రాజతంత్ర నైపుణ్యమును ప్రకటించిరి.

డెయిలీ హెరాల్డు పత్రిక ఇట్లువ్రాసినది:— బాల్డ్విన్‌గారు అన్నివిధముల న్యాయమైనకార్యమును గావించిరి.

ఏడనుగారు ఉద్యోగమును స్వీకరించుట

సార్వభౌముని సందర్శించుట

లండను, డిసెంబరు 23:—

నేటిదినము ఏడనుగారు సార్వభౌముని సందర్శించి విదేశాంగమంత్రి అధికారచిహ్నములు సీలును పైకొనిరి.

మధ్య ధరాసముద్రమున బ్రిటను యుద్ధనావల సంరక్షణ సమస్య

లండను, డిసెంబరు 23:—

మధ్య ధరాసముద్రమున ఇటలీ నావలు బ్రిటను యుద్ధనావల నెదిరించి నోఫ్రెంచి నావికాదళము తోడ్పడు విషయమై ఫ్రాన్సుబ్రిటను నావికాదళశాఖల ఉద్యోగులు రెండు సెలలనుండి వివరముల నుగురించి ఉత్తరప్రత్యుత్తరములు సంభాషణలు జరుపుచున్నారు. ఈ సంభాషణలు ఉత్తరప్రత్యుత్తరములు ఇంతవరకు తృప్తికరముగ నేమొన్నవని తెలియుచున్నది.

టర్కీప్రభుత్వమువారి ప్రత్యుత్తరము

అంకార, డిసెంబరు 23:—

మధ్యధరాసముద్రమున బ్రిటను యుద్ధనావలను ఇటలీనావలు ఎదరించినచో సహాయపడు విషయమై అభిప్రాయము తెలుపవలయునని బ్రిటిషు ప్రభుత్వమువారు వ్రాసినలేఖకు టర్కీప్రభుత్వమువారు అనుకూలమగు ప్రత్యుత్తర మొసగుచు ఈ లేఖయందే డార్డినెల్సుసంధి సంరక్షణము విషయమై కొన్ని సూచనలు గావించె నని తెలియుచున్నది.

డొడకనీసు ద్వీపములందు ఇటలీ సంరక్షణ ప్రయత్నములు

ఏథెన్సు, డిసెంబరు 23:—

టర్కీగ్రీసు మధ్యనున్న ఎడ్రియటిక సముద్రమునందలి డొడకనీసు ద్వీపములయందు ఇటలీవారు గావించుచున్న సంరక్షణపు సేర్పాటుల విషయమై వార్తలు వచ్చుచున్నవి. 120 టన్నుల ముళ్లతీగలు ఇటీవలనే రోడ్సుద్వీపమునకు పంపడినవి. లీబ్రాస్‌ద్వీపమున 900 ఇటలీ విమానములుంచబడినది. ప్లాంపేలియా ద్వీపమున కోటలను రిపేరుచేయుటకై ఎక్కువమంది కూలీలు ఈ ద్వీపమునకు తేబడుచున్నారు. రోడ్సు ద్వీపమున 18 వేలమంది సైనికులు పీరోస్ ద్వీపమునద్ద 7 క్రూయిసర్లు మూడు యుద్ధనావలు 10 చిన్ననావలు యుంచబడిన వనియు వార్త వచ్చినది.

చైనా సైనిక పునర్నిర్మాణము

చైనా ఇటలీదేశములకు ఒడంబడిక కుదిరిన దనువార్త నిరాధార మైనది

రోమ్, డిసెంబరు 12:—

చైనా సైనికశాఖ పునర్నిర్మాణము గావించుటకై పూనుకొనవలయు నని చైనా ప్రభుత్వమువారు ఇటలీ ప్రభుత్వమువారిని కోరిరనియు, ఇందులకు ఇటలీ ప్రభుత్వమువారు అంగీకరించిరనియు ఈ విషయమై రెండు ప్రభుత్వములకు ఒడంబడిక కుదిరిన దనియు ఇటీవల ఒకవార్త ప్రకటింపబడెను:

ఈవార్త కేవలమునిరాధార మైనదనియు ఈ విషయమై ఇటలీ చైనా ప్రభుత్వముల కెట్టి ఉత్తర ప్రత్యుత్తరములు జరుగలే దనియు ఇటలీ ప్రభుత్వమువారు ప్రకటించుచున్నారు.

షాంగ్‌హే, డిసెంబరు 22:—

ఈ వార్త కేవలము నిరాధారమైనదని చైనా ప్రభుత్వమువారు కూడ ప్రకటించుచున్నారు. సైనికశాఖకు అవసరమగు విమానములను తయారు చేయుటకు కర్మాగారము నేర్పరచు విషయమై చైనాప్రభుత్వమువారు ఇటలీ ప్రభుత్వమువారితో ఉత్తర ప్రత్యుత్తరములు జరిపిరి. ఇటలీ నుండి వైమానికశాఖానిపుణులుకూడ కొందరు ఇందులకై చైనాకు వచ్చియుండిరి. కాని ఆఫ్రికాలో యుద్ధము ప్రారంభముకాగానే వీరు ఇటలీకి తిరిగి వెళ్లిరి. దీనివల్ల ఈవార్త ఊహింపబడిన దని తోచుచున్నది.

ఇటలీ ఈజిప్టు సంఘర్షణము

లిబియాసరిహద్దువద్దపోరాటము

కైరో, డిసెంబరు 23:—

లిబియా సరిహద్దువద్ద ఇటలీ ఈజిప్టు సేనలకు సంఘర్షణ మేర్పడిన దనియు, ఒకసేవకుడు మరియొకసేనపై తుపాకులను ప్రేల్చి రనియు వదంతి యున్నది.

అలెక్జాండ్రియాకు 175 మైళ్లు పడమటనున్న మట్రూసనగరమునందున్న పురజనులందరు నగరము ఖాళీచేసి వెళ్లవలయునని ప్రభుత్వము వారు ఉత్తరువు లిచ్చిరనికూడ తెలియుచున్నది. కాని ఈ విషయమై ఇంతవరకు రూఢివార్త తెలియకున్నది.

ఈజిప్టుసైనిక సన్నాహములు

కైరో, డిసెంబరు 23:—

అంతర్జాతీయ పరిస్థితులు సామ్యముగ లేనందును ఈజిప్టుప్రభుత్వమువారు అంక్షల విధానమును అమలునందుంచు చున్నందును ఈజిప్టు సంరక్షణ విషయమై కొన్ని ప్రయత్నములు గావించుట అవసరమని ప్రభుత్వమువారు తీర్మానించుకొనిరని తెలియుచున్నది. 4 వేల మంది సైనికుల ఉద్యోగ కాలపరిమితి డిసెంబరు 31 వ తేదితో అంతమొందును. కాన వీరి ఉద్యోగ కాలపరిమితిని 6 నెలలు అధికము చేయుచు ప్రభుత్వమువారు ఉత్తరువులను ప్రకటించిరి. సైనికుల సంఖ్యను ఇంకను అధికము చేయుటకై ప్రభుత్వమువారు త్వరలోనే ఉత్తరువులను ప్రకటించెదరని తెలియుచున్నది.

భారతదేశమునందలి ఇటాలియనులు బంగారపుటుంగరములను కాన్సులుకుపంపుట

బొంబాయి, డిసెంబరు 23:—

బొంబాయినందలి ఇటలీ కాన్సులు గారీ క్రింది ప్రకటన గావించుచున్నారు:—ఇటలీ ప్రభుత్వమునకు పంపుటకై పశ్చిమ భారతదేశమునందున్న ఇటాలియనులు 33 బంగారపు వివాహపు టుంగరములను పంపియున్నారు. ఇవికాక 10 ఫకీరములు, 115 పౌనులు విలువగల కరన్సీనోట్లు రూ 3388 రొక్కము పంపబడినది. ఇతర ప్రాంతములందున్న ఇటాలియనులు ఇట్టి నిరాశములనే కలకత్తాయందలి కాన్సులు జెనరలుగారికి పంపియున్నారు.

టెంబియను ప్రాంతమున ఘోరయుద్ధము

అబిసీనియనులకు గొప్పనష్టము

రోమ్, డిసెంబరు 23:—

టెంబియను ప్రాంతమున అడ్డి అబ్బినగరము సమీపమున ఇటలీ అబిసీనియా సైనికులకు గొప్ప పోరాటము జరిగినదని వార్తవచ్చినది. అబిసీనియా సైనికుల సంఖ్య 5000 గ నుండెను. ఇటలీ సేనలలో తెల్లజాతి సైనికులేగాక ఆస్కరి సైనికులు కూడ నుండిరి. ఎతియోపియ సైనికులు ఇటలీ ఎడమభాగపు సేనల నెదిరించిరి. రెండు సేనలకు ఘోరమగు ద్వంద్వ యుద్ధము జరిగినది. కత్తులతోను సన్నీలతోను ఒకరి నొకరు పొడుచుకొని చంపుకొనిరి. ఇటలీసేనల వెనుక భాగమునుండి ఎత్తుగ కొండలమీదనున్న ఇటలీఫిరంగులు అబిసీనియా సైనికులపై తుపాకిగుండ్లవర్షమును కురిపించినవి. ఈతుపాకిగుండ్లవర్షమును భరించలేక అబిసీనియనులు టాంకలోయావరకు పారిపోవుచుండ ఇటలీ అశ్వికదళములు వీరిని వెన్నంటెను. పైనుండి ఇటలీ విమానములు బాంబులు పడవైచెను. ఈవిధమున అబిసీనియా సేనలు చెల్లాచెదరై పోయెను. అబిసీనియా సైనికులలో 600 మంది మరణించిరనియు వెయ్యిమందికి గాయములు తగిలిన వనియు తెలియుచున్నది. ఇటలీ సేనలలో 5 మంది ఉద్యోగులు మరణించిరి. నూరుమంది అస్కారీలకు గాయములు తగిలినవి.

ఇంతవరకు అబిసీనియనులు టెంబియను ప్రాంతమున నుంచి పంటలలోగూడిన ప్రదేశమునందుండిరి. ఇప్పుడు వీరిప్రాంతమునుండి తరిమివేయబడుటచే అబిసీనియాసేనలకు ఆహారపదార్థముల సమస్యవిషయమై చిక్కు కలుగునని ఊహింపబడుచున్నది.

రాజీసూచనలు

ఇటలీప్రత్యుత్తరమివ్వదు

పారిసు, డిశంబరు 24:—

ఫ్రాన్సు బ్రిటిషుప్రభుత్వములు తయారుచేసిన రాజసూచనల విషయమై ఎట్టి ప్రత్యుత్తరము ఇవ్వనక్కరలేదని ప్రభుత్వమువారు తీర్మానించుకొనిరి. ప్రభుత్వనిర్ణయమును ఇటలీరాయబారిసీనరు సెరూటిగారు నిన్నసాయంకాలము లావలుగారికి తెలియజేసిరి. (రూటరు)

ఉత్తర చైనా స్వతంత్రవాదులు

విద్యార్థులు ప్రదర్శనములనుగావించి ఒత్తిడిని కలుగజేసిరి

చైనా ప్రభుత్వమువారు విశ్వవిద్యాలయముల అధ్యక్షుల కోరికించుట

షాంగై, డిసెంబరు 23:—

ఉత్తరచైనా స్వతంత్రవాదులకు విద్యార్థులెంతియు ఒత్తిడి కలుగజేసిరి. ఆదివందలమంది విద్యార్థులు ప్రదర్శనములను గావించిరి. నాంకింగునకు బోవుచున్న రైలుబండిని విద్యార్థులు వశపరచుకొని కొన్నిగంటల వరకు బండిని ఆపుదలచేసి పిమ్మట వదలిరి. జపానువారితో పోరాటము జరుగునను భీతి కలుగుటచే చైనాప్రభుత్వమువారు విశ్వవిద్యాలయముల అధ్యక్షులకు ఈసంగతి తెరిగించిరి. నాంకింగులో సభను గావించి విపరిస్థితులను పద్దుబాటు చేయవలసినదని చైనాప్రభుత్వమువారు విద్యార్థుల ప్రతినిధులను, విశ్వవిద్యాలయముల అధ్యక్షులను కోరిరి.

విద్యార్థులపై చర్య తీసికొనబడుట

టోంట్‌సిన్, డిసెంబరు 22:—

విద్యాశాఖామాత్యులగు వాంగ్‌షిషీ గారు, షియాంగ్ కైషేకుగారు శాంగ్‌పోకు వచ్చి విచారణపలి పెదరనియు, విద్యార్థులను అధికారవర్గమువారు తరిమివేయవలచిరనియు తెలియుచున్నది. విద్యార్థులు నాంకింగ్‌నకు గొనిపోబడగూడదని రైల్వే అధికారులకు ఉత్తరువుచేసిరి. కమ్యూనిస్టు అల్లర్లను, ప్రదర్శనములను గావింపకూడదని అధికారవర్గమువారు విద్యార్థులకు ఉత్తరువుచేసిరి. వైమానిక వశమునకు, రక్షణశాఖకు, మిలిటరి, ఇంజినీరింగ్, వైర్‌లెస్ శాఖలకు నష్టము కలుగజేయవలెనని విద్యార్థులు తలపెట్టినట్లు తెలియుచున్నది. (రూ. ప. తం.)

లండన్ మార్కెట్టు

లండన్, డిసెంబరు 23:—

క్రిస్మస్ దినములవుటచే స్టాక్ మారకమున వ్యాపారము కొలది మాత్రమే జరిగెను, గిల్టు యెడ్జి సెక్యూరిటీలు తగ్గవలలో నుండెను. ఇంటర్నేషనల్స్ మొదట పెరుగుదలలో నుండెను. పోను పోను కొంచెము తగ్గవలలో నుండెను. యుద్ధవస్తువులలో విశేషము లేమియులేవు. వాల్‌స్ట్రీటు వాటాలు నిలుకడగాలేవు. పోను పోను కొంచెము పెరుగుదలలో నుండెను.

(రూ. ప్ర. తం.)

లిండ్‌బర్గ్ దంపతులు అమెరికాను వదలి పోవుట

న్యూయార్క్, డిశంబరు 23:—

లిండ్‌బర్గ్ దంపతులు, తమ కుమారుడుజూన్ అను నాతనితో కూడ అమెరికాదేశమును వదలి ఇంగ్లండునకు సముద్రమునపై ప్రయాణమయిరి. దొంగలచే అపహరింపబడుదుమను భీతి కలుగుట చేతను, ప్రాణమునకు హాని కలుగునని భీతి యేర్పడుట చేతను లిండ్‌బర్గు దంపతులు యెచ్చటికి పోదలచినది ప్యాసుపోర్టువందు వ్రాయలేదు. హాప్టుమన్ అను నాతనికి పురిశిక్షవిధింపబడినప్పటి నుండియు లిండ్‌బర్గు దంపతులకు భీతియెక్కువాయెను. అమెరికాదేశపుపౌరసత్వపు హక్కులను విడనాడకుండ వారుఇంగ్లండునందుకాపురముండి బాలునకు సరియైన పోషణ నొసగవలెనని లిండ్‌బర్గు దంపతులు నిశ్చయించుకొనిరి.

లిండ్‌బర్గు దంపతులు అమెరికా దేశమునుండి రహస్యముగ ప్రయాణమయిరను వార్తయెంతయు సంచలనమును కలిగించెను. యెవరు వార్తనునమ్మలేదు. డిట్రాయిట్‌లో నున్న లిండ్‌బర్గు గారి తల్లియే అవార్తను మొదట నమ్మియుండలేదు. పిమ్మట అట్టి వార్త నిజమే యని ఆమె గారు తెలిసికొనిరి.

యెంగిల్‌ఉడ్ (న్యూజెర్సీ:—

లిండ్‌బర్గు దంపతులు యెల్లకాలము ఇంగ్లండులో నుండదలచలేదనియు, హాప్టుమన్ అనునాతని సమాచారము పూర్తిగ మరపునకు వచ్చుపర్యంతమువారు ఇంగ్లండునందు నివసించెద రనియు, పిమ్మట అమెరికాకు వారు తిరిగివత్తు రని తలంపబడుచున్నవి. ఈనెల 30 వ తేదిన లివర్‌పూల్‌నకు చేరనున్న అమెరికాదేశపు స్టీమరులో లిండ్‌బర్గు దంపతులు ప్రయాణము చేయుచున్నారు.

హాప్టుమన్ అనునాతడు అప్పీలుచేయుట

లిండ్‌బర్గు దంపతులు అమెరికాదేశమును వదలిపోయినవెంటనే తనపై కరుణించవలసినదని హాప్టుమన్ అనునాతడు న్యూజెర్సీబోర్డు ఆఫ్ పార్డన్స్‌వారికి అప్పీలు దాఖలు చేసికొనెను. అప్పీలు వివరములు రహస్యముగ నుంచబడినవి.

(రూ. ప్ర. తం.)

శ్రీమతి కమలానెహ్రూ స్థితి

ఆశ కెడమిచ్చుచుండుట

లండను, డిసెంబరు 23:—

శ్రీమతి కమలా నెహ్రూస్థితి ఆశ కెడమిచ్చుచున్నది. డా॥ స్టీఫెనుగారు రూటరుతో ఈక్రింది విధముగా చెప్పిరి:—

కమలానెహ్రూకు కొంచెము నింపాదిగా నున్నది. నీరసము తగ్గినది. రోగి మరల కొంచెము ఆహారము సైకొనుచున్నది. (రూటరు)

ఫ్రాన్స్, దక్షిణ అమెరికాలనడుమ వైమానిక తపాల్ సర్వీసు

పారిస్, డిసెంబరు 23:—

ఫ్రాన్స్, దక్షిణ అమెరికాల నడుమ వారమునకొక పర్యాయము వైమానిక తపాల్ గొనిపోబడువనియు, అట్టి వైమానిక సర్వీసు జనవరి 5 వ తేదినుండి యేర్పాటు చేయబడుననియు తెలియుచున్నది. యింతవరకు వైమానిక తపాలుపది హేను దినముల కొక పర్యాయము గొనిపోబడుచున్నది. యికనుండి వైమానిక తపాల్ వారమున కొక పర్యాయము గొనిపోబడును.

(రూ. ప్ర. తం.)

గ్రేట్ బ్రిటన్‌నుండి గొనిపోబడిన వైమానిక తపాలు

లండన్, డిసెంబరు 23:—

గ్రేట్ బ్రిటన్‌నుండి షుమారు 5 లక్షల ఉత్తరములు సామ్రాజ్యపు క్రిస్టమస్ వైమానిక తపాలు గొనిపోబడినది. ఇంగ్లండు, ఇండియా, ఆస్ట్రేలియా, సర్వీసులకు, దక్షిణ ఆఫ్రికా సర్వీసునకు ఈ సంవత్సరం 17572 పౌనులు తూకముగల తపాలు కొనిపోబడును. 1934 వ సంవత్సరం 12807 పవుండులు తూకముగల క్రిస్టమస్ వైమానిక తపాలు గొనిపోబడెను. క్రింద టి సంవత్సరం కంటె ఈ సంవత్సరం 37% వరకు యెక్కువ తపాలు గొనిపోబడినది. దక్షిణ ఆఫ్రికాకు క్రిస్టమస్ తపాల్ క్రిందటి సంవత్సరముకంటె ఈ సంవత్సరం 73% వరకు యెక్కువ గొనిపోబడినది. (రూ. ప్ర. తం.)

పిరీస్ ఖైదీల విడుదల

డబ్లిన్, డిసెంబరు 23:—

అర్బర్ హిల్ జైల్ నందుంచబడిన ఖైదీలు కొంతమంది విడుదల గావింపబడుదురని అధికార వర్గమువారు ప్రకటన గావించిరి. ఈనాడు 35 మంది ఖైదీలు విడుదల చేయబడిరని తెలియుచున్నది. (రూ. ప్ర. తం.)

జనవరి 3 వ తేది సెలవు

వంగరాష్ట్రమునకు

కలకత్తా, డిశంబరు 24:—

జనవరి 3 వ తేది వైస్రాయి కలకత్తానుండి బయలుదేరి వచ్చెదరు. వైస్రాయి, గవర్నరు-జనరలు హోదాలోనుండి వీరు కలకత్తా సందర్శించుట కిదే కడపటిసారి. అందుచే వంగరాష్ట్రమున ఆ నాడు సెలవుదినముగా పరిగణింప నిశ్చయించిరి. (అ. ప్రె.)

రాజుగారి రజతోత్సవ యూరేగింపు ఆపిన నేరము

5 గురు కాంగ్రెసు ప్రముఖులకు శిక్ష

కుంభకోణం, డిసెంబరు 23:—

రాజుగారి రజతోత్సవ యూరేగింపును ఆపిగ్రామ మునసబుపైకి కొట్టిన నేరమునకు పలు మేజస్ట్రేటు సుబ్బయ్యపిళ్లై, మరి నలుగురు కాంగ్రెసు ప్రముఖులకు ఒక్కొక్కరిని 6 నెలలు కఠినఖైదు విధించిరి.

ముద్దాయిలు అపీలు చేయదలచిరి. జాయింటు మేజస్ట్రేటు వీరిని జామీను పై విడుదలచేసిరి.

(ఆ. ప్రె.)

జర్మనీలో ఆంగ్లయుద్ధవీరుల గోరీలు

సంరక్షణకై ఉపసంఘము నియమింపబడుట

ఇండియా ప్రభుత్వమువారి ప్రకటనము

ఢిల్లీ, డిసెంబరు 23:—

బర్లినులో అక్టోబరు 9,10,11 తారీఖులలో జరిగిన సభయందు మాన్సీర్ ఇంటెండెంటు, సర్ ఫెబియన వేరు, జనరల్ విక్‌సెన్ సీసీగారలు జర్మనీ ప్రతినిధులను కలిసికొని ఆంగ్ల యుద్ధవీరుల గోరీల రక్షణవిషయమై చూచాయగా చించిరి. ఆంగ్ల దేశము, కెనడా, ఆస్ట్రేలియా, న్యూజిలెండు, దక్షిణ ఆఫ్రికా, న్యూఫౌండ్లెండు, ఇండియా, జర్మనీ ప్రభుత్వము, ఫ్రాంసు ప్రభుత్వముల ప్రతినిధులతో గూడినవారికి ఈగోరీల పరిపాలనకై నియమింపవలెనని సలహానిచ్చుటకు పైమువ్వురును తీర్మానించి, ఈతీర్మానము అన్ని ప్రభుత్వములవారి చేతను అంగీకరింపబడెను. వెంటనే జాయంటుకమిటీ యేర్పరుపబడును. ఈఉపసంఘము ఇంపీరియల్‌వారీకిమనువా చేర్పరచియుండిన ఆంగ్లో-ఫ్రెంచి, ఆంగ్లో-బెల్జియన్, ఆంగ్లో-ఇటాలియను మున్నగు కమిటీలవంటిదిగా నుండును. ఆయాదేశములవారితో చేసికొనబడిన ఒడంబడికవంటి యొడంబడిక యిప్పుడు జర్మనీతో కుదురుట చాల సంతోషప్రదమయుద్ధములో మరణించినతమదేశస్థులను వివిధదేశములవారును గౌరవించుటకు అవకాశ మేర్పడును. (అ. ప్రె. స్పె.)

కాంగ్రెస్ మహాసభవారి మహానేవ

శ్రీమతి సరోజినీదేవిగారి ప్రశంస

సికింద్రాబాదు, డిసెంబరు 24:—

కాంగ్రెసు జుబిలీ ఉత్సవములలో పాల్గొనుటకు శ్రీమతి సరోజినీదేవిగారు నేటి సాయంకాలము బొంబాయికి వెళ్లుచున్నారు.

యునైటెడ్ ప్రెస్‌వారి కామె ప్రత్యేకముగా నీ క్రిందిసందేశ మొసంగెను:—

మహాత్యాగము జాతి దేశస్వాతంత్ర్యమునకై ప్రజలు పోరాడుచున్న సమయమున కాంగ్రెసు మహాసభవారికి ఉత్సాహమును, ఆత్మవిశ్వాసమును కలిగించి స్వాతంత్ర్యసంపాదనకై తోడ్పడియుండెను." (యు. ప్రె.)

హజాజ్ యాత్రికులకు హెచ్చరిక

కొత్తఢిల్లీ, డిసెంబరు 23:—

భారతదేశమునుండి హజాజ్ రాష్ట్రానికి వచ్చిన యాత్రికులకు జెడ్డాలోని బ్రిటిషు లెగేషన్ ఇండియన్ మెడికల్ ఆఫీసరు ఈ క్రింది హెచ్చరిక గావించిరి:—

హజాజ్ యాత్రికులు బొంబాయిలో బయలుదేరుటకు ముందు టీకాలను వేయించుకొనవలెను. రోగములు రాకుండునటుల మంచినీటిని యాత్రాప్రదేశములలో కాచి త్రాగవలెను. కాయగూరలను వాడుటకుముందు మంచినీటితో కడుగవలెను. పండనికూరలు తినగూడదు. మాంసాహారము సాధ్యమైనంతవరకు తగ్గింపవలెను. పచ్చికాయలు, ముదరపండిన పండు తినగూడదు. యాత్రికులు దోమతెరలను ఉన్నివస్త్రములను తెచ్చుకొనవలెను. మెక్కా మిన్సు మున్నగుప్రాంతములలో దుమారముఎక్కువగా నుండును. యాత్రికులు ముక్కును, నోటిని కొద్దిగా ఉప్పు కలిపిన నీటితో కడుగుకొనవలెను. నిత్యము స్నానము చేయవలెను. చలి ఎక్కువగా నున్నను, ఎండవేడిమిగూడ ఎక్కువగా నుండును. అందుచే గొడుగులుగూడ అవసరమగును. జెడ్డా, మెక్కా, మిన్సులోని భారత ప్రభుత్వ చికిత్సాలయములలో ఉచితముగా వైద్యసహాయముండవచ్చును. (యు. ప్రె.)

జయపూరులో కాంగ్రెసు జుబిలీ ఉత్సవము ఏర్పాటు

జయపూరులో కాంగ్రెసు జుబిలీ వుత్సవములు జరుపుటకు శ్రీ రామచంద్ర పాత్రో (అధ్యక్షుడు) రాధాకృష్ణ బీశ్వరోరాయి, (కార్యాధికారి) ఏ. వెంకటేశం, నీలకంఠం సాహూ (కార్యదర్శులు) గార్లతో ఒక కమిటీ నియమింపబడెను. ఈ క్రింది కార్యక్రమము ననుసరించి వుత్సవములు జరుగును. 28 వ॥ తేదికి బీదల అన్నప్రదానము, సాయంత్ర 4 గంటలకు భజన.

వ్యాయామక్రీడలు

క్రికెటు

వైస్రాయిజట్టు వార్సిటీ అకేషనల్సు జట్ల పోటీ డ్రాయగుట

అమరనాథ్‌గారు 149 పరువులతో అవుటు కాకుండుట

కలకత్తా, డిశంబరు 23:—

కలకత్తాలో వైస్రాయిగారి క్రికెటు జట్టుకును, యూనివర్సిటీ అకేషనల్సు జట్టుకును జరిగిన మూడురోజుల క్రికెటు పోటీ డ్రాతో ముగిసెను. వార్సిటీ అకేషనల్సు జట్టువారు తమ 1 వ ఇన్నింగులో 4 గురికి 419 పరువులతో ఇన్నింగును మూసుకొనిరి. (వాజిర్ అలీగారు అవుటు కాక 263 పరువులు జేసిరి.) వైస్రాయి జట్టు తమ మొదటి ఇన్నింగులో 264 పరువులు జేసిరి. అమరనాథ్ గారు 78, వాజిర్ అలీగారు 77 పరువులు జేసిరి, వారే రెండవ ఇన్నింగుకూడా ఆడవలసి వచ్చి 83గి ఆడిరి. ఈ ఇన్నింగులో అమరనాథ్‌గారు ఆశ్చర్యకర సామర్థ్యముతో ఆడి అవుటుకాక 249 పరువులుద్దేజేసిరి. బాకాజిలానీగారు 76 పరువులు జేసిరి. వైస్రాయిజట్టువారు తమ 2 వ ఇన్నింగును మూడవరోజు టీకాలమపుడు ముగ్గురికి 274 పరువులతో మూసుకొనిరి.

తదనంతరము వార్సిటీ జట్టువారు గెలుచుటకు 120 పరువులు జేయవలసి యుండెను. కాలవ్యవధి 55 నిమిషములు మాత్రమే యుండెను. మిగిలిన కాలములో వార్సిటీ అకేషనల్సువారు యిద్దరికి 66 పరువులు జేయుటచే పోటీ డ్రాతో ముగిసెను.

* * * *

ఆస్ట్రేలియనులు సి. పి. జట్టును ఓడించుట

ఆస్ట్రేయనులకు ఇన్నింగు విజయము

నాగపూరు, డిశంబరు 23:—

ఆస్ట్రేలియను క్రికెటు జట్టుకును సి. పి. జట్టుకును జరిగిన క్రికెటు పోటీయందు ఆస్ట్రేలియనులు ఒక ఇన్నింగు 107 పరువులతో విజయము గాంచిరి. ఆస్ట్రేలియనులు 1 వ ఇన్నింగున 351 పరువులు జేసి 8. సి. పి. జట్టు 1 వ ఇన్నింగులో 121, రెండవ ఇన్నింగులో 128 పరువులు జేయుటచే ఒక ఇన్నింగు 107 పరువులతో ఓడింపబడిరి.

* * * *

మద్రాసు విశ్వవిద్యాలయ జట్టు బొంబాయికి వెళ్లుట

ఆటకాండ్రపేర్లు

మద్రాసు, డిశంబరు 24:—

అంతర్విశ్వవిద్యాలయ క్రికెటుపందెముల నిమిత్తమై వల్సులో రాబోవు 27, 28, 29, తేదీలందు బొంబాయి విశ్వవిద్యాలయపు జట్టుతో ఆడవలసిన మద్రాసు విశ్వవిద్యాలయపు జట్టు ఆటకాండ్రు నేడుదయమున బొంబాయికి వెళ్లిరి. క్రికెటు అభిమాను లనేకులు వారికి స్టేషనునందు విడ్కోలొసగి సాగనంపిరి. ప్రొ. సి. కే. కృష్ణస్వామి పిళ్లగారు ఆటకాండ్రతో బొంబాయికి వెళ్లిరి.

జట్టు ఆటకాండ్రపేర్లు:—ఆర్. ఏ. గార్డన్ (కేప్టెన్) యస్. వి. టి. చారి, ఏ. వి. రాజగోపాలన్, మారుక్ రంగబాషన్, పి. వి. రామనాథన్, బి. యస్. త్యాగరాజన్, ఆర్. దొరైరాజు, గాడ్‌ఫ్రే, నికొలాస్ ఇక్బల్చందుగార్లు.

రిజర్వులు:—టి. గ్రేబిలు, ఆనందరావు ఎం. రామరావుగార్లు.

* * * *

అంతర్రాష్ట్రీయ క్రికెటు పందెములు

మద్రాసు హైదరాబాదువోట్లకు పోటి

మద్రాసు ఆటకాండ్రపేర్లు

మద్రాసు, డిశంబరు 24:—

రాబోవు 29, 30, 31, తేదీలందు యం. సి. సి. ఆవరణలో జరుగు మద్రాసు,హైదరాబాదు జట్ల క్రికెటుపోటీలో, మద్రాసుజట్టు తరపున యీక్రింది ఆటకాండ్రు ఆడెదరు.

సి. పి, జాన్‌స్టన్ (కేప్టెను) హెచ్. పి వార్డు ఏ. ఆర్. సి. పౌల్బీ, సి. రామస్వామి. యం. జే. గోపాలన్, ఏ. జి. రామ్సింగు ఏ. వి. కృష్ణస్వామి, యం. కృష్ణప్ప, యం. యస్. గోపాల్, టి. యస్. పరాంకుశం, సి. కే. నైనాకణ్ణుగార్లు

రిజర్వులు సి. డి. పార్థసారథి సి. జనార్దన్ గార్లు.

వాతావరణస్థితి

1935 సం॥ డిసంబరునెల 24 వ తేది

మంగళవారము ఉదయము 8 గంటలు

పట్టణములు	అత్యధికోష్ణము	అత్యల్పోష్ణము	గత 24 గంటలలో వర్షము	నవంబరు 1-వ తేదినుండి వర్షము	సామాన్యము కన్న ఎక్కువ, తక్కువ వర్షము
గోపాలపూర్	80	53	0	0	—9.7
విశాఖపట్టణము	81	68	0	0.9	—8.6
కాకినాడ	90	68	0	0	—8.2
మచిలీపట్టణము	0	0	0	0	— 0
కర్నూలు	85	60	0	0	—1.4
బళ్లారి	84	60	0	0	—3.8
కడప	84	68	0	0	—4.8
నెల్లూరు	80	73	1.8	16 5	—4.5
కడలూరు	78	71	1.9	14.7	—5.7
చెన్నపురి	79	65	0.4	4.1	—4.9
సేలము	85	67	0.1	2.8	—2.2
కోయంబుత్తూరు	88	70	0.1	2 8	—1 9
తిరుచునాపల్లి	81	72	.2	9 8	—1.6
నాగపట్టణము	78	73	1.6	43 5	15.2
తంజూరు	8	74	0	4.2	—2.1
పాంబన్	80	76	0.9	16.7	—0.7
పాలంకోట	0	0	0	6.1	—3.8
తిరువేండ్రము	87	77	0	9.8	+0.6
కొచ్చిన్	89	77	0	4 5	—3.5
మంగళూరు	92	70	0	0.1	—3.8
మెర్కారా	76	60	0	0.4	—3.5
మద్రాసు	81	70	1.5	8 4	—10.9
బెంగుళూరు	82	62	0	0 8	—3.0
కూనూరు	69	49	0.2	10.2	— 0
కొడైకెనాల్	62	54	0.7	21 8	+9 8
కాలికట్టు	84	68	0	1.7	—4.6
కొలంబో	91	75	8 8	21.1	+4.2
బొంబాయి	91	69	0	0.2	—0 8
కలకత్తా	79	58	0	0	—0.9
కాన్పూరు	74	47	0	1.6	+1.1
ఢిల్లీ	77	45	0	0.5	+0.1
కరాచి	81	68	0	0	—0.1
లాహోరు	70	46	0	0.5	+0.1
లాహ్నో	76	48	0	0.9	+0.6
మైసూరు	85	67	0	0.6	—2.3
నాగపూర్	82	48	0	0	—1.2
పెషావర్	67	48	0	0	—1.2
రంగూన్	92	78	0	7.8	+4.8
సిమ్లా	58	40	0	2.5	+1.8
అనంతపూర్	0	0	0	0	— 0

పూనా, డిసెంబరు 24:—

మద్రాసుకు ఆగ్నేయమూల ఎక్కువగాను, వుత్తర మద్రాసు సముద్రతీరమున కొద్దిగాను వర్షముకురిసెను. పడమటితీరమునందుండి పీచిన వర్షపుగాలి వలన బెలూచిస్థానమున వర్షము కొద్దిగా కురిసెను.

కడలూరు 2, నాగపట్టణము, మద్రాసు ¼, క్వెట్టా ¼ అం. వర్షము కురిసెను.

సూచన:— మద్రాసుకు ఆగ్నేయ మూల వర్షము తగ్గును. బెలూచిస్థానమున ఎక్కువగును. పరిహద్దు రాష్ట్రము, కాశ్మీరము, పంజాబులో వర్షము కురియును. (అ. ప్రె.)

బొంబాయి మార్కెటు

నేటి ధరలు

బొంబాయి, డిసంబరు 24:—

మా ఆనందజీ దేవుజీ కంపెనివారు బొంబాయి మార్కెటునందు 1 గంటవరకు నేటిధరలనుగురించి ఈక్రింది తంతివార్త పంపుచున్నారు.

బ్రోచ్ 1936 ఏప్రిలు మే వాయిదారు	217-0-0
అవిసెగింజలు 1936 సం॥ మేవాయిదా	7-8 0
గోధుమలు 1936 సం॥ ,,	4-8-9
నండి ,,	53-0-0
బంగారు పువ్వుమాసము ,,	34-18 9
ఆముదపుగింజలు (112 పౌ)	
1936 సం॥ మేనెల ,,	7-9-0
పేరుసెనగలు 1935-1936 సం॥ ఫిబ్రవరి	8-2-8
వత్తివిత్తులు 1936 జనవరి ,,	8-6 6

ఆస్ట్రేలియనులతో మైసద్దాలా జట్టుపోటీ

భారతీయ ఆటకాండ్రకు ఆహ్వానము

సికందరాబాదు, డిసెంబరు 24:—

రాబోవు జనవరి 24-వ తేదీని ఆస్ట్రేలియనుల నెదుర్కొను మైసద్దాలా జట్టునాయకునుగ నుండ పటౌడి నవాబుగారు అంగీకరించి యున్నారు. వకీర్ అలీ, అమర్సింగు, ఎమిర్ ఇలాహి, నఖుడామహ్మద్ నిస్సార్‌గార్లు మైసద్దాలాజట్టులో ఆడుటకు ఆహ్వానము సంపాదించి యున్నారు. మేజరు సి. కే. నాయుడు, అమరనాథ్, మర్చంటు, బోటావాలా, ముస్టాక్ అలీగార్లకు కూడా ఆహ్వానములు పంపబడియున్నవి. తక్షిణస్థానములలో లెఫ్ హుసేను, యస్. యం. హాడ్ గారు ఆడెదరు. (యు. ప్రె.)

నెల్లూరు మునిసిపాలిటీ

కాంగ్రెసు జూబిలీ జరుపకూడదని తీర్మానించుట

(స్వకీయవిలేఖరి)

నెల్లూరు, డిసెంబరు 23:—

నెల్లూరు మునిసిపల్ కౌన్సిలు స్థానిక మీటింగు నేడు (23-12-35) సాయంకాలము 5-45 గంటలకు శ్రీయుత రేబాల లక్ష్మీనరసారెడ్డి (వైను చెర్మెను) గారి అధ్యక్షత క్రింద సమావేశమైనది. ఈ సభ పదమూడు (13) మంది కౌన్సిలరు రిక్విజిషనుమీద జరుపబడినది. రిక్విజిషనులో జాతీయ మహాసభ జీవితము యేబది సంవత్సరములు నిండినందులకు ఈ కౌన్సిలువారు ఈ వార్షికోత్సవము జరుపవలసినదిగాను జాతీయ మహాసభను అభినందించునట్లును, సామాన్యముగా ఇండియా జనులందరు స్వాతంత్ర్యప్రాప్తియొక్క స్వయం నిర్ణయ సూత్రముయొక్కయు, భావములను హిందూదేశములో నాటునట్లుచేసిన కృషిని, ఈ కౌన్సిలువారు ఆనందముతో రికార్డుచేయుచున్నారు అని తీర్మానాంశములు గలవు.

ముంగమూరు వెంకటసుబ్బరావుగారు జాతీయ మహాసభను అభినందించుచున్నారని తీర్మానించిన మంచిదనిరి.

శ్రీయుత తిక్కవరపు రామిరెడ్డిగారు:-రిక్విజిషనులోని తీర్మానము ఉపపాదించిరి.

శ్రీయుత ముంగమూరు విశ్వనాథరావుగారు తీర్మానమును బలపరచిరి.

శ్రీయుత ముంగమూరు వెంకటసుబ్బరావుగారు, "జాతీయ మహాసభను అభినందించుచున్నారు" అను పదములు యుండవలెనని ఉపపాదించిరి.

శ్రీయుత ఖాజా మేహిదీను సాహెబుగారు శ్రీ సుబ్బరావుగారి సవరణను బలపరచిరి.

శ్రీ ఖాదరు మెహిదీనుగారు సవరణను బలపరచుచూ మాట్లాడిరి.

తీర్మాన ఉపపాదనలు జవాబులు చెప్పిన పిదప అధ్యక్షుడు ఓటుకు పెట్టునపుడు సుబ్బరావుగారు పెట్టినది, సవరణకాదనియు చర్చకు రాగా దానిలో శ్రీయుతులు ముంగమూరు సుబ్బరావుగారికిని, ముంగమూరు, విశ్వనాథరావుగారికిని తీవ్రమైన వాదనలు జరిగినవి.

అధ్యక్షుడు:—ముంగమూరు సుబ్బరావుగారి సవరణకు చేతులెత్తనగా 11 పదకొండుమంది అనుకూలురును 10 ప్రతికూలురును కలరు. పొలుగైకొనగా 21 అనుకూలురుయుండిరి.

శ్రీ విశ్వనాథరావుగారు తీర్మానము వోటుకు పెట్టవలయునని చెప్పిరి.

చెర్మెను వోటుకు పెట్టగా "జాతీయ మహాసభ జీవితము యేబది సంవత్సరములు నిండినందులకు యీ కౌన్సిలువారు ఈ వార్షికోత్సవము జరుపవలసినదిగాను."

"సామాన్యముగా ఇండియా జనులందరు స్వాతంత్ర్యప్రాప్తియొక్క స్వయంనిర్ణయ సూత్రముయొక్కయు, భావములను, హిందూ దేశములో నాటునట్లుచేసిన కృషిని ఈకౌన్సిలువారు ఆనందముతో రికార్డుచేయుచున్నారు," అను తీర్మానమునకు అనుకూలముగా 12 (పదిరెండు)మందియు వోటుచేసినందున శ్రీయుత రామిరెడ్డిగారి తీర్మానము వోడిపోయెను.

నెల్లూరు మునిసిపల్ చేర్మను ఖానుబహదూరు యాహియారీ సాహెబుగారు సభకు రాలేదు.

శ్రీ భారతీతీర్థ విజ్ఞాపనము

శ్రీ భారతీతీర్థ Andhra Research University) సహాయమును మదరాసు యూనివర్సిటీ పక్షమున ప్రచురింపబడుచున్న "క్యాటలాగసు క్యాటలాగోరమ్" (Catalogus Catalogorum) అను ఆముద్రిత గీర్వాణ గ్రంథ సూచికను తయారుచేయుటలో తద్గ్రంథ సంపాదవర్గము వారుకోరుచు లేఖ ( ) నంపినారు ఈ గ్రంథము మనలోకి కృష్ణమైదై హైందవ గ్రంథ పరిశోధనలకే గాక హైందవ నాగరిక నిరూపణమునకును సాయపడును. ఈ తరుణములో మన ఆంధ్ర దేశీయులు రచించిన సంస్కృతంత గ్రంథముల వివరములను మనవారు పఠించుచువచ్చిన సంస్కృత గ్రంథ వివరణములును ఈ యుద్గ్రంథములో చేర్చబడుట మన గౌరవ ప్రతిష్ఠలకు ముఖ్యమైయున్నది. గనుక కటకము మొదలు నైజాం రాజ్యాంతము వరకును రాయలసీమతో కలిసిన ప్రదేశములలో గల యాంధ్ర మహాశయులను గ్రంథాలయాధికారులకు తమ తమ యధినములో గల అముద్రిత సంస్కృతగ్రంథముల వివరములనం దుదాహరింపబడిన ఫారములో నింపి "ఆంధ్ర భారతీతీర్థ కార్యస్థానము (Andhra Research University, Vizianagaram") అను విలాసమునకు పంపగలందులకు వినయపూర్వకముగా ప్రార్థించుచున్నాను.

ఆముద్రిత సంస్కృత గ్రంథ వివరణ:—నెంబరు, పేరు, కవిపేరు, విషయము, గ్రంథ రచన తేదీ, తాళపత్రమా కాగితమా, లేఖిపేరు తేదీ, గ్రంథముగల వారిపేరు విలాసము.

ఇట్టి పత్రికలంచేసిన తరువాత వాటిలో విశేషాంశములు కావలసిన యెడల తిరిగి వ్రాసి తెప్పించి ఇవి ప్రచురణ కాబోవు గ్రంథములో చేర్చబడవలసిన రీతిని సవరించి ఆంగ్లములో వ్రాయించి తద్గ్రంథ ప్రధాన సంపాదకులకు బ్రహ్మశ్రీ కుప్పస్వామిశాస్త్రి ఆచార్యులవారికి మదరాసు పంపుచున్నాము. ఈ పనిలో శ్రద్ధబూని అనియపడుట మన ఆంధ్రుల గౌరవము కొరకే సా వేరే మనవి చేయ నవసరములేదు.

చెన్నపురి గాయక మహాసభ

ప్రవీణుల సమావేశము

మద్రాసు, డిసెంబరు 23:—

చెన్నపురి గానకళ పరిషత్సభ వారిచే యేర్పాటు చేయబడిన గాయక మహాసభయొక్క తొమ్మిదవ సమావేశము సందర్భమున ప్రవీణుల సమావేశము నిన్న మధ్యాహ్నమున ప్రారంభమయ్యెను. మైసూరు విద్వాను సంగీత శాస్త్ర రత్న వాసుదేవాచారిగారు అధ్యక్షత వహించిరి.

ప్రారంభమున శ్రీయుత ఎల్. ముత్తయ్య భాగవతరుగారు యీ సమావేశము మొదట రాగ లక్షణములను చర్చించుటకు ముందుగా కొన్ని ముఖ్యమైన సాధారణ విషయములను చర్చించుట భాగ్యమనియు, గానకళా పరిషత్సభయొక్క తీర్మానములను ఆచరణలో పెట్టుట కేర్పాట్లు చేయవలెననియు. పరిషత్సభలో సంగీత ప్రదర్శనముల నిచ్చు విద్వాంసులు ప్రవీణులయొక్క నిర్ణయములకు కట్టుపడి యుండవలెననియు, సూచించిరి. శ్రీయుత బి. నారాయణస్వామయ్యరుగారు కీర్తనలుపాడు విషయమున ప్రవీణులయొక్క నిర్ణయముల నొక పుస్తక రూపమున ప్రకటింపవలెనని సూచించిరి.

విద్వాను సుందరమయ్యరుగారు అట్టి పుస్తకము ఆచరణలో పెట్టుటకు పరిషదనున్నచో, యింక నెక్కువ చిక్కులుదయింప వచ్చునని అభిప్రాయపడిరి.

విద్వాను మైసూరు వదరాచారియరుగారు వేరు వేరు గాయకులు వేరువేరు పాఠభేదములను అనుసరించుటవల్లనే అట్టికష్టముదయించునని రి.

శ్రీయుత టి. ఎల్. వెంకటరామయ్యరుగారు గానకళాపరిషత్సభ పైయుద్దేశములోనే గాయక సభల నన్నిటిని కలుపుటవిధాన మొకటి తయారు చేసి యున్నదనియు, యీవిషయమును విచారించుటకు వచ్చే గురువారమున కమిటీ సమావేశము నిరుము, చెప్పిరి.

కొన్ని 15 రాగములను తీసికొని, వానిలక్షణములను నిర్ణయించి, ఆరాగములలో మాదిరికృతులను స్వరసాహిత్యములతో పుస్తక రూపమున ప్రకటించుట భావ్యమని చాల మంది అభిప్రాయపడిరి.

3-వ కర్నాటక గానసభ

ఇండియన్ ఫైన్ ఆర్ట్సు సంఘవారి యాజమాన్యమున ఏర్పాటు గావింపబడిన పైగాన సభ ప్రారంభోత్సవము రేపు బుధవారము ఉదయము 8-30 గంటలకు రాయబహదూర్ ! సర్. కె. వి. రెడ్డి నాయడుగారిచే, గోకల్ హాలులో జరుపబడును.

శ్రీమతి డి. కె. పట్టమ్మగారు కచ్చేరి గావింతురు. ఎల్లరును విచ్చేయ ప్రార్థితులు.

సాయంకాలము 4-30 గంటలకు సెమ్మంగుడి శ్రీనివాస అయ్యర్ గాత్రపు పాట, రాజమాణిక్యంపిళ్ళై ఫిడియల్, పాల్‌ఘాట్ మణి అయ్యర్ మృదంగము, పుదుకోట్ట దక్షిణామూర్తిపిళ్ళై కంజీరా వాయిద్యములతో కచ్చేరి జరుగును.

దక్షిణఆర్కాడు జిల్లాబోర్డు ఎన్నికలు

కాంగ్రెసువాదుల విజయము

కళ్లకుర్చి, డిసెంబరు 23:—

కళ్లకుర్చినుండి ఒకవిలేఖరి యిట్లు వ్రాయుచున్నాడు:—

కాంగ్రెసు అభ్యర్థులను శ్రీయుతులు పద్మనాభరావు, దయాలరెడ్డియారు, వైలమ్‌పంబన్‌గారలు దక్షిణ ఆర్కాడు జిల్లాబోర్డుకు ఎన్నుకొనబడినట్లు ప్రకటింపబడెను. తక్కిన రెండు స్థానములకు వోట్లు లెక్కింపబడు చున్నవి.

అధ్యక్షుడు జంబులింగ మొదల్యారుగా రెన్నుకొనబడుట

దక్షిణ ఆర్కాడుజిల్లాబోర్డు ఎన్నికలలోఅధ్యక్షుడగు రావుబహద్దూరు జంబులింగ మొదల్యారుగారు నెల్లికుప్పం, త్యాగదుర్గం సర్కిళ్లలోచాల హెచ్చువోట్లతో సభ్యుడుగా నెన్నుకొనబడెను. అని కడలూరునుండి ఒక విలేఖరి తెలుపుచున్నాడు. (అ. ప్రె.)

కాంగ్రెసు సంగీతఉత్సవము

కాంగ్రెసు ఖాదీ ప్రదర్శనము ఆవరణలో నిర్మింపబడియుండు ప్రత్యేక పందిరిలో (జనరలు పాటర్సన్‌రోడు) రేపు 25 వ తేదీని యీ క్రింది సంగీతప్రదర్శనములు జరుగును.

సాయం. 4-15 గం:—శ్రీ. ముడికొండన్ వెంకట్రామయ్యరుగారు (గాత్రము), శ్రీ. టి. సుందరేశయ్యరుగారు (ఫిడేలు), శ్రీ. పళని సుబ్రహ్మణ్య పిళ్లగారు (మృదంగం), శ్రీ ఏ. హరిహర భాగవతులవారు (ఘటవాద్యం).

రాత్రి 9 గం:—శ్రీ నారాయణ అయ్యంగారు (గోటువాద్యం), శ్రీ జిన్. రామదాసుగారు (మృదంగం), శ్రీ వెంకటేశ్వరగారు (స్వరగత్).

కాంగ్రెసు భవనము యొక్క హాలులో సాయం. 6 గం. ఉచిత సినిమాప్రదర్శనములు జరుగును. నాగపట్నంనివాసి యగు ప్రొ. పొన్నుస్వామిగారి యక్షిణీప్రదర్శనము కూడ జరుగును.

మద్రాసు పార్కు వేడుకలు పారిశ్రామిక ప్రదర్శనము

బ్రౌనింగు సతిగారు ప్రారంభోత్సవము జరుపుట

మద్రాసు, డిశంబరు 24:—

దక్షిణఇండియా వ్యాయామసంఘమువారి యాజమాన్యమున ప్రతివర్షము క్రిస్‌మసు సెలవులలో జరుపబడు పార్కువేడుకలు, పారిశ్రామిక ప్రదర్శనముల ప్రారంభోత్సవమును నేడు దయమున బ్రౌనింగు సతిగారు మూరుపెవెలియనులో జరిపిరి. సంఘభవనమంతయు రంగుకాగితముల తోరణములతో రమ్యముగ అలంకరింపబడియుండెను. సంఘకార్యదర్శులగు శ్రీ. ఏ వెంకటసుబ్బయ్యచెట్టి, యస్. కృష్ణబాబూగార్లు ఆహ్వానింపబడిన పురప్రముఖులకు స్వాగత మొసంగిరి. బ్రౌనింగు సతిగారు రాగానే యస్. ఏ. ఏ. కార్యవర్గ సభ్యులు వారితో పరిచయము గావింపబడి, అతిథులందరు హాలులో సమావేశమైరి.

సంఘముయొక్క ఉపాధ్యక్షులలో నొకరగు శ్రీ. యం. యస్. విశ్వనాథ మొదల్యారుగారు అతిథులందరికినిస్వాగత మొసగుచూ, క్రీసుమసు సెలవులలో మద్రాసుకు వచ్చెడు వేలకొలది ప్రజలు వినోదముగ ప్రొద్దుపుచ్చుటకు దక్షిణ ఇండియా వ్యాయామ సంఘమువారు 34 యేండ్లనుండి ఈపార్కు వేడుకలు జరుపుచున్నారనియు, యీవేడుకలలో వ్యాయామక్రీడలు, బాణసంచా మొదలగు యితరతమాషాలు కలవనియు, యీతమాషాలు గాక 14 యేండ్లనుండి సంఘమువారు పారిశ్రామిక ప్రదర్శనముకూడా జరుపుచున్నారనియు, సంఘమువారు ఈవేడుకలు జరుపుటలో కార్పొరేషనువారు సహాయ్యమునకు కృతజ్ఞతజెలిపి, బ్రౌనింగుసతిగారు ప్రారంభోత్సవము సలుప అంగీకరించి వచ్చినందులకు ఆమెకునూ యితర అతిథులకును కృతజ్ఞతాపూర్వక వందనములు జెలిపి ప్రారంభోత్సవము జరుపవలెనని బ్రౌనింగుసతిగారిని కోరిరి.

బ్రౌనింగు సతిగారు లేచి పార్కువేడుకలను ప్రారంభోత్సవము చలిపినటుల పలికిరి.

యస్. ఐ. ఏ. ఏ. కార్యవర్గసభ్యులు బ్రౌనింగుసతిగార్లు కలిసి ఛాయాపటము దీసికొనిన పిదప పారిశ్రామిక ప్రదర్శనమున నుండు అంగళ్లను చూపివచ్చిరి. పారిశ్రామిక ప్రదర్శనములో ఎప్పటివలె సువాసన వస్తువులు, సబ్బులు, స్వదేశి వస్త్రములు బొమ్మలు, గ్రామోఫోనులు, బిస్కోతులు మొదలైన వస్తువుల అంగళ్లు అనేకములు గలవు. ఈమారు అమృతాంజనంవారి ప్రదర్శనము మిక్కిలి ఆకర్షణీయముగా అమర్చబడియున్నది. ఎప్పటివలె లాటరీకొట్లు కూడా యున్నవి. ఒకే శరీరముగల యిద్దరు బాలికల తమాషా వేడుకలలో నొకటిగా యున్నది.

చిత్తూరుజిల్లా విద్యాబోర్డు:—శ్రీ డి. పురుషోత్తం నాయుడుగారు చిత్తూరు జిల్లా విద్యాబోర్డు సంఘ సభ్యులుగ ఎన్నుకోబడిరి.

ఆంధ్ర నటీనటకుల దావా

తే 1-3-35 దీని బెజవాడ కాపురస్తురాలు మిస్ పాతరూకల రామతిలకంగారు, తెనాలి కాపురస్తుడు శ్రీయుత పులిపాటి వెంకటేశ్వర్లుగారికి అగ్రిమెంటు వ్రాయించి యిచ్చి ఆ అగ్రిమెంటుకు వ్యతిరేకముగా నడచినందుకు వెంకటేశ్వర్లుగారు తెనాలి డిస్ట్రిక్టు మున్‌సిఫ్‌కోర్టు ఫయిల్ అసలు నె 447/35 రుసు బాబా తెచ్చి యిన్‌జంక్షన్ సహా పొందినారు. రామతిలకంగారికి కొల్లూరికి, బెజవాడకు, నెల్లూరుకు, పమ్మనులం పోయిన వి. జనవరినెలలో వాయిదా వేయబడి వున్నది. వాదిగారి తరపున శ్రీయుత కోపల్లె నారాయణరావు పంతులుగారు, బి.ఏ., బి.ఎల్., వేదాంత లక్ష్మీనారాయణ బి. ఏ., యల్. యల్. బి. గారున్నూ వకీళ్లుగా నున్నారు. (ప్ర. వి.)

నేటి ప్రత్తిధర

బొంబాయి, డిసెంబరు 24:—

చివరధరలు:—

బ్రోచ్ ఏప్రిల్, మే	రు 216-8-0
ఉమ్రా డిసెం, జనవరి	198 0.0
,, మార్చి	193-0-0
బెంగాలు డిసెం, జనవరి	144 0-0
,, మార్చి	143-0-0

(అ. ప్రె.)

విహారముచేయుచున్న వానిపై రివాల్వరు పేల్చుట

బ్రాంబుబార్, డిసెంబరు 23:—

కలితియూరు రత్నంపిళ్లై అను నతడు తన ఇంటి సమీపమున విహారము చేయుచుండగా వీనిపై ఎవరో రివాల్వరును ప్రేల్చిరి. వీనిని మాయవరం ఆసుపత్రికి చేర్చిరి. వీరికి షియాలి తాలూకాలో ఎక్కువ పలుకుబడిగలదు. ఇదివరలో షియాలి తాలూకాబోర్డు సభ్యుడుగా నుండిరి. జిల్లా పోలీసు సూపరింటెండెంటు విచారణ సలుపుచున్నారు. (అ. ప్ర.)

స్థానికవార్తలు

చెన్నపురియందు దీపములు వెలిగించువేళ

రేపు 25 వ తేదీ సాయం 6-19 గం.

మద్రాసు కార్పొరేషను రేడియోసంగీతము

రేపు 25 వ తేదీ సాయంకాలము 5 గంటలకు ప్రొ. దక్షోపంతు పత్తీకరుగారు హిందూస్థానీ సంగీతము (గాత్రము).

26 వ తేదీ సాయంకాలము 5 గంటలనుండి 7 గంటలవరకు శ్రీ యస్. కృష్ణమూర్తి శాస్త్రిగారు - దక్షిణదేశపు సంగీతము (గాత్రము).

రాత్రి 7 గంటలనుండి 8 గంటలవరకు డా॥ ఏ. జే. పాండ్యనుగారు అర్పస్ట్రా.

సుగుణ విలాససభ:— పై సభవారు రేపు 25 వ తేదీ సాయంకాలము 5-15 గంటలకు విక్టోరియా పబ్లికు హాలులో "రాజభక్తి" యను నాటకమును ఆరవమున ప్రదర్శింతురు.

మద్రాసు కార్పొరేషను సభ:— మదరాసు కార్పొరేషను సాధారణ సభ రాబోవు జనవరి 7 వ తేదీని సాయంకాలము 4-15 గంటలకు రిప్పను భవనములో జరుగును.

చెంగల్పట్టుజిల్లా కాంగ్రెసు కమిటీ:- నూతన చెంగల్పట్టు జిల్లా కాంగ్రెసు సంఘసభ రాబోవు 29 వ తేదీని మధ్యాహ్న 3 గం కంజీవరమందు డా॥ పి. యస్. శ్రీనివాస్‌గారి వైద్యశాలలో కార్యనిర్వాహకుల ఎన్నికకుగాను జరుపబడును.

తపాలాప్రకటన:—వాతావరణ స్థితి బాగులేనందున లండనునుండి ఇండియాకు గత 10 వ తేదీని రవాణా చేయబడిన టపా 25 వ తేదీని బొంబాయికిరావలసిన చిత్రాల్ అను స్టీమరుకు అందలేకపోయెననియు, ఆటపా రాబోవు జన 2 వ తేదీని బొంబాయికి రానుండు "సర్కుండా" యను స్టీమరులో రాగల దనియు పోస్టుమాస్టరు జనరలుగారు తెలుపుచున్నారు (అ. ప్రె)

వేదపరిషత్సమావేశము

వేద పరిషత్సమావేశము రాబోవు 30, 31, జనవరి 1 తేదీలందు జార్జిటౌనున, నారాయణ మొదలి వీధి నెం 71 గృహమందు జరుగబడును. రాష్ట్రములోని ప్రముఖజనులందరు సమావేశమునకు రాగలరు. టికెట్లు ఉచితము. పూర్వాచార సిద్ధాంతములను నమ్మువారలకే ప్రవేశ మొసగబడును. ఆస్థిక హిందువు లందరు విచ్చేయ ప్రార్థితులు.

చెన్నరాష్ట్రీయ ఎక్సైజు బంట్రోతుల సమావేశము

చెన్నరాష్ట్ర ఎక్సైజు బంట్రోతుల సంఘముయొక్క 8 వ వార్షిక సమావేశము చెన్నపురి తిరువల్లిక్కేణియందు రాబోవు 29, 30, తేదీలలో జరుపబడును. డి. బ. డా॥ సి. నటేశ మొదల్యారుగారు సమావేశ ప్రారంభోత్సవము జరిపెదరు శ్రీ ఆర్ మదనగోపాల నాయుడుగారు అధ్యక్షత వహింతురు.

మద్రాసు సంగీత పరిషత్సమావేశము

మద్రాసు సంగీత పరిషత్సమావేశము సందర్భమున నేడూరు జమీందారు యాజమాన్యమున రేపు 25 వ తేదీ సాయం. 8 గం. శ్రీమతి డి. కే. పట్టమ్మాళ్‌గారి సంగీతప్రదర్శనము సాయం. 5 గం మహారాజపురం విశ్వనాథయ్యరు (గాత్రము) కుంభకోణం సీతారామయ్యరు (ఫిడేలు) యస్. గణేశయ్యరు (మృదంగం) గార్ల సంగీత ప్రదర్శనము రాత్రి 9 గం. తిరుపాంబరంసోదరుల నాగస్వర వాద్య ప్రదర్శనము జరుగును.

రాక పోకలు

మద్రాసు, డిసెంబరు 24 —

శ్రీ కే. నాగేశ్వరరావుపంతులుగారు బెజవాడనుండి నేడుదయమున చెన్నపురికి వచ్చిరి

టి. జే. జే. రాప్సబర్గుగారు బెంగాలు ప్రభుత్వజాడిషియలు శాఖ కార్యదర్శి కలకత్తానుండి నేడుదయమున చెన్నపురికి వచ్చిరి.

లె॥ కర్ణ సి. న్యూఖోంబుగారు పర్జను జనరలు తన సతితో బెంగుళూరుకు నిన్న రాత్రి వెళ్లిరి.

మేజరు కే. ఆర్. కే. అయ్యంగారు ఐ. యం. యస్. కూనూరునుండి నేడుదయమున చెన్నపురికి వచ్చిరి.

జి. టి. బోగ్ ఐ. సి. యస్. గారు నిన్న రాత్రి ఉదకమండలమునకు వెళ్లిరి.

డా॥ ఏ. జి. పాగ్ గారు కలకత్తానుండి నేడుదయమున చెన్నపురికి వచ్చిరి.

శ్రీ యస్. సి. మిత్రాగారు టెల్మిగాపు ఇంజనీరింగు డైరెక్టరు నిన్నరాత్రి వాల్తేరుకు వెళ్లిరి.

కర్ణ బోలానాథ్, డా॥ యం. రామారావుగార్లు నేడుదయమున నాగపూరుకు వెళ్లిరి

సర్ సి. పి. రామస్వామిఅయ్యరుగారు నిన్న రాత్రి తిరువనంతపురమునకు వెళ్లిరి.

ఆంధ్రరాష్ట్రీయ హోమోపతికు మెడికలు కాన్ఫరెన్సు

విశాఖపట్టణము, డిశంబరు 28:—

ఆంధ్రరాష్ట్ర హోమోపతికు మెడికలు కాన్ఫరెన్సు డాక్టరు శరత్ చంద్రబోసు, ఎం. డి. ఎం. ఆర్. ఎస్. ఎల్. (లండను) గారి అధ్యక్షతక్రింద విచట మొన్నను నిన్నను జయప్రదముగా జరిగినది.

నిన్న సాయంకాలముతో సభ ముగిసినది. ఘోషుగారి అధ్యక్షోపన్యాసమున హోమోపతి డాక్టరులును, డాక్టరు తిరుమూర్తిగారు మున్నగు అలోపతి డాక్టరులునుగూడ చాలమెచ్చుకొనిరి. చాలవ్యాసములుగూడ చదువబడెను. ఆంధ్రదేశమునం దన్నిమండలములనుండియును చాలమంది హోమోపతి డాక్టరులు వచ్చిరి. "ఆంధ్రరాష్ట్ర హోమోపతికు మెడికలు అసోసియేషను" అను పేరుగల సంఘము ఆంధ్రజిల్లాలకు చేరిన 20 సంఘముల ప్రతినిధులతో నేర్పరుపబడెను. మరుసటి సభను పశ్చిమ గోదావరిజిల్లా యేలూరులో జరుపవలెనని వా రాహ్వానించిరి. నేడు కలకత్తామెయిలులో ఘోషుగా రిటనుండి బయలుదేరెదరు.

కార్యదర్శి కే. రామశాస్త్రిగారు నివేదికను చదివిరి.

కాకినాడలోనున్న ఆంధ్రహోమోపతిక అసోసియేషను వారు మాతో కలసి పనిచేయుట కంగీకరించలేదు. ఆంధ్రరాష్ట్ర హోమోపతికు సంఘము నేర్పరుచుట మా ముఖ్యసంకల్పము. అందులకు కాకినాడవారు సమ్మతించలేదు. కావున యీ నెల 21, 22 తేదీలందు నిచట మొదటి ఆంధ్రరాష్ట్ర హోమోపతికు కాన్ఫరెన్సు జరుపబడెను.

కాకినాడ సంఘము ఆంధ్రదేశములో చాల విఖ్యాతమైనదిగాన వారు మాతో కలియనందులకు మేము చాల చింతిలుచున్నాము. కలకత్తాలో నున్న విఖ్యాతగల హానెమను పట్టిపించు కంపెనీవారు యీ సభ అధ్యక్షోపన్యాసమును 500 ప్రతులు ఉచితముగా ముద్రించి మా కొసగినందులకు మేము ఆకంపెనీ యజమాని డాక్టరు భాటుగారికి కృతజ్ఞతను తెలుపుచున్నాము" అని కార్యదర్శి సభలో తెలిపెను.

శ్రీయుత బి. వేంకటపతిరాజు సి.ఐ.ఇ. గారు స్వాగతోపన్యాసమును చదివిరి.

"హోమోపతి వైద్యవిధానమును మొదట నైరోపాఖండమున ఒర్మనీదేశమున సామ్యులు హానెమను అను విఖ్యాత పురుషుడు కనిపెట్టెను. అతడు కనిపెట్టిన దానిలో ముఖ్యతమైనది. 'ఆర్దనము' మనదేశమున ప్రాచీనకాలమున ఆయుర్వేద వైద్యపారంగతులలో అత్రేయ, హారిత, చరక, సుశ్రుత, వాగ్భట, మాధవాచార్యులు చాల విఖ్యాతులుగా నుండిరి. వ్యాధిని కనిపెట్టుటలో మాధవాచార్యుడును, సిద్ధాంతములోను చికిత్సావిధానములోను వాగ్భటాచార్యుడును, శస్త్రచికిత్సలో సుశ్రుతాచార్యుడును, తెరపుచికిత్సలో చరకాచార్యుడును ప్రత్యేక ప్రావీణ్యమును కలిగియుండిరి. పూర్వకాలమున రాజులు దానిని ప్రోత్సాహపరుచుచుండిరి. యూనానీ డాక్టరులు ఆయుర్వేదము నుండియే అనేక ముఖ్యవిషయములను గ్రహించిరి. ఆయుర్వేద గ్రంథములను అరేబిక్కు, లాటిను, జర్మనుభాషలలోని కనువదించిరి.

అలోపతికు విధానము పాశ్చాత్యదేశములో ప్రబలినది. దానిలోని లోపములను తొలగించుటకు హానెమెనుగారు హోమోపతిని యేర్పరచిరి. "ఉష్ణం ఉష్ణేన శీతలం" అను ఆయుర్వేదసిద్ధాంతి మే హోమోపతికి మూలాధారముగా నున్నది. ఒకనికి జ్వరము చాల హెచ్చుగా వచ్చినచో అతనికి వేడిని కలిగించు జ్వరాంకుశము వంటిమందు నిచ్చినచో యీమందువేడి ఆ జ్వరవేడిని తగ్గించును గాని అతనితలకు మంచుగడ్డను కట్టినచో దానిశీతలమువలన జ్వరముయొక్క వేడి తగ్గదు. వేడి వేడివలనకి తగ్గును గాని శీతము వలన తగ్గదు. యూరపులో జర్మనీ, ఫ్రాన్సు, బ్రిటను మున్నగు చాల దేశములలో చాలమంది హోమోపతీడాక్టరులు పనిచేయుచున్నారు. అమెరికా మున్నగు పెక్కు దేశములలో చాల హోమోపతి కళాశాలలున్నవి.

ఇండియాలో డాక్టరు మహేంద్రలాలు సర్కారు, డాక్టరు పి. సి. మజుందార్, ఈశ్వరచంద్ర విద్యాసాగరు, డా॥ రాజేంద్రదత్తగార్లు మున్నగువారు హోమోపతిని బాగుగా వాడుకలోనికి తెచ్చిరి. 30 యేండ్లక్రితము కలకత్తాలో వా బంధువులలో నొకరికి ముజుందారుగారే చికిత్సచేసిరి. దొరతనమువారు ప్రోత్సాహపరచియున్నచో మనదేశమున హోమోపతి యింకను వేయిరెట్లభివృద్ధి చెందియుండును. దొరతనము జారును చాలకాలమునకును ఆయుర్వేదమునకు గూడ ప్రతికూలురుగానే యుండిరిగాని యిటీవల వారికి అనుకూల భావము కలిగినది. మనదేశమున 503 మందికి తక్కువగా జనసంఖ్యగల ప్రతిగ్రామమున ఒక డిస్పెన్సరీయుండవలెను. కావున దొరతనమువారు హోమోపతికిగూడ చేయూత నీయదగును. భారతదేశములు నిరుపేదలగుటచే హెచ్చు ఖరీదులను అలోపతి మందులను కొనజాలరుగాన ప్రతి గ్రామమునను ఆయుర్వేదవైద్యశాలగాని హోమోపతివైద్యశాలగాని యుండవలెను. ఈ మందు ఖరీదు చాల స్వల్పము. అనుకూలమైన శీతము నిచ్చినచో వైద్యులుగూడ లభించెదరు. ఇపుడు వైద్యులలో చాలమందిగూడ హోమోపతీ ఆయుర్వేదపద్ధతులనే అవలంబించుచున్నారు.

ఈసభకు అధ్యక్షత వహించుటకు పటుతో బలగీకరించిన డాక్టరు ఘోషుగారి చాలసమర్థులు. వీరు ప్లేగును అతిసూక్ష్మవ్యాధినిగూర్చి వ్రాసిన వ్యాసము 1900 సం॥లో ప్యారిసులో జరిగిన అరవ అంతర్జాతీయ హోమోపతి కాంగ్రెసులో చదువ ప్రశంసించిరి. నంజూను, జస్టిసియా అధతోడను గూర్చి ఘోషుగారు వ్రాసిన వ్యాసములు 1911 లో లండనులో జరిగిన ఎనిమిదవ హోమియో కాంగ్రెసులో చదువబడెను. 1927 లో లండనులో జరిగిన హోమియోపతి కాంగ్రెసులో ఘోషుగారిని ఉపాధ్యక్షునిగానెన్నుకొనిరి. ప్రపంచమునం దన్ని దేశములలోను గల హోమియో సంఘములలో ఘోషుగారు విఖ్యాతసభ్యులుగానున్నారు. వీరు హోమియోను గూర్చి చాల గ్రంథములను వ్రాసిరి. 40 యేండ్లనుండి వీ రధికముగ సేవ చేయుచున్నారు. కలకత్తాలో హానెమను పత్రికకు వీరు ప్రధానసంపాదకులుగా నున్నారు. అఖిల బెంగాలు ఆసాము హోమియోకాన్ఫరెన్సు మొదటిసారి 1931 లో జరిగినపుడు ఆసభకు ఘోషుగారె అధ్యక్షత వహించిరి. ఘోషుగా రీసభకధ్యక్షత వహించుట మన అదృష్టమే. డాక్టరు ముకర్జీగారి తల్లిగారికి అస్వస్థతగానున్నది. ఆమెకు తొంచెము కులుపుగా నున్నచో తాను వచ్చి యీసభను ప్రారంభించెదనని ఆయన వాగ్దానము చేసిరి. అని రాజుగారు సుడివి సభ్యులకును అధ్యక్షునకును స్వాగతమొసగిరి. (స్వ. వి.)

కర్నూలు జిల్లాబోర్డు అధ్యక్షులు

శ్రీ నాయకంటి శంకరరెడ్డిగారు

కర్నూలు జిల్లాబోర్డుకు కాంగ్రెసు అభ్యర్థి శ్రీనాయకంటి శంకరరెడ్డిగారు అధ్యక్షులుగ యెన్నుకొనబడిరను ప్రకాశంపంతులుగా రిచ్చిన తంతివార్త అనంతపురం జిల్లాబోర్డు అధ్యక్షులుగ కాంగ్రెసు అభ్యర్థియగు శ్రీ ఓబిరెడ్డి యం. యల్. సి. గారు జయించిరని రామాచార్యులవారు యిచ్చిన తంతి ఒకే సమయమున యిచ్చట నిన్న మధ్యాహ్నము 3.30 గంటలకు చేరినది. ఈ విజయవార్తలు చేరగనే యిచ్చట సమావేశమైన సభ్యులకు, కాంగ్రెసు అభిమానులకు అత్యుత్సాహము కలిగినది. పట్టణమంతయు కరపత్రములతోడనే పంచిపెట్టబడెను. బస్సులలో గ్రామములకుగూడ సమాచారము తెలిసినది.

శంకరరెడ్డిగారు యువకులు. 33, 34 సంవత్సరములకన్న యెక్కువ వయస్సుండదు. అతిశాంతస్వభావులు. కోపమెరుగని కార్యనిర్వహణాదక్షులు. క్లిష్టపరిస్థితులలోగూడ స్థయిర్యమును వీడని ఉత్సాహులు. సత్యనిరతిగలవా రయ్యు బలహీనులుగారు. 1931 సంవత్సరములో ఆపహాయోద్యమమున బి. ఏ, చదువుమా, విరమించుకొనిరి. తిరిగి కళాశాలలో చేరలేదు. 1932 సం॥లో కర్నూలుబోర్డు అధ్యక్షులుగ ఏకగ్రీవముగ యెన్నుకొనబడిరి. ప్రస్తుతము కర్నూలుజిల్లా కాంగ్రెసు సివిల్ బోర్డు సభ్యులుగను, లక్నో కాంగ్రెసు ప్రతినిధుల యెన్నికలకై నియమింపబడిన జిల్లాయుద్యోగిగను యున్నారు. వీరి నిపోటీచేసిన జి. కామసుబ్బారెడ్డిగారును యువకులే. నంద్యాలతాలూకాబోర్డు అధ్యక్షులుగ నుండిరి. ఇటీవలవరకు ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసుసంఘసభ్యులుగ నుండిరి.

వీరి విరి విజయమునకు స్వామి వారాయణానందస్వామిగారి నిరంతరకృషి బారిష్టరు లక్ష్మణస్వామిగారి పలుసుబడి యెక్కువతోడ్పడినవి.

శంకరరెడ్డిగారి జిల్లాకాంగ్రెసు సివిల్ బోర్డు సభ్యులకును, బోర్డుమండలి కాంగ్రెసు సభ్యులకును యితర అభిమానులకును, కర్నూలందు కాంగ్రెసు విజయమునకు సహాయపడినవా రనుటచే, రాష్ట్రకాంగ్రెసు సివిల్ బోర్డు తరపున అభినందనముల తెలుపుచున్నాము. వీరి పరిపాలన జిల్లాలో కాంగ్రెసుకు యెక్కువ కీర్తిని తెచ్చునాక యనియు కోరుచున్నాము.

బెజవాడ గోపాలరెడ్డి
ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు సివిల్ బోర్డు సభ్యులు.
మకాం: పద్మప్రభాస, చిత్తూరు, 23-12-35.

సుప్రసిద్ధ నటీనటకుల సివల్ దావాలు

తెనాలి, డిసెంబరు 13:—

లోగడ శ్రీయుతులు పులిపాటి వెంకటేశ్వర్లగారును మిస్ రామతిలకంగారును పత్రికాముఖమున ఒకరిపై నొకరు ప్రకటించుకొన్న హెచ్చరికలు పాఠకులు చదివియే యుందురు. ప్రస్తుతము పులిపాటి వెంకటేశ్వర్లగారు పదరు, పాతరూకల రామతిలకంగారు తమకు వ్రాసియిచ్చిన యెగ్రిమెంటు మర్తుల ప్రకారం జరుపక వ్యతిరేకముగా నడచినందున, తెనాలి డిస్ట్రిక్టు మునసబు కోర్టులో సదరు రామతిలకంగారిపై దావా దాఖలు చేసి యింజంక్షను ఆర్డరు పొందినారని తెలియుచున్నది. (స్వ. వి.)

ఆంధ్రమండల ఆయుర్వేద విద్వత్సమ్మేళన సభ చాగలమర్రి

ఆంధ్రమండల ఆయుర్వేద విద్వత్సమ్మేళన సభ అనునామధేయమున చాగలమర్రియందు 19 వ తేది సాయంత్రం ఘనూరు 4 గంటలకు మ. రా. రా. శ్రీ డాక్టరు యమ్. చెన్నప్పగారు ఆయుర్వేద యూనాని హోమోపతి ప్రొఫెసర్ అండ్ యిన్స్పెక్టర్ బర్వేలి రాయల్ మెడికల్ కాలేజి వారి యాధిపత్యమున యం. రామసుబ్బయ్యగారి భవనములో పురప్రముఖులచేతను, ఆయుర్వేద విద్వద్వరేణ్యులచేతను సభ ప్రారంభింపబడియెను. అందు వైద్యులనేకులు పాల్గొనిరి. (పి. వి.)

తూర్పు గోదావరిజిల్లా దేశీయ వైద్యసమ్మేళనము

ఇతర ఉపన్యాసములు, తీర్మానములు

(స్వకీయవిలేఖరి)

కాకినాడ, డిసెంబరు 23:—

నిన్న మధ్యాహ్నము యింకను కొన్ని ఉపన్యాసము లీయబడెను. "లంఘనము" నుగురించి రాజవైద్య, కవికంఠీరవ కాకరపర్తి కృష్ణశాస్త్రిగారు శాస్త్రోక్తమైన విధిసీమములు, లంఘనము యొక్క అగత్యము, ఫలితము, గుణము వీనినన్నిటిని చక్కగా విశదపరిచిరి. ఆయుర్వేదాచార్య చావలి రామమూర్తిగారు "ఆయుర్వేదసంఘములు – ప్రయోజనములు" గురించియు, ఆయుర్వేద భూషణ పీటూరి వాసుదేవశాస్త్రిగారు "ఓషధీ పరిశీలనము" మనురించియు, శ్రీయుత దంతులూరి శ్రీ రామచంద్రరాజుగారు "ఆయుర్వేదము – అఖిలభారత విజ్ఞానము" నుగురించియు నుపన్యసించిరి, మంత్ర తంత్ర వైద్యమునుగురించి శ్రీయుత రోళ్ళ సీతారామయ్యగారు చెప్పవలసియుండెను. తక్కువవ్యవధిలో దీనినిగురించిచెప్పవలసినదనిచెప్పి, శరీరపాటవము, కసరత్తు, పుష్టి మొదలగునవి చేయువారికి ఆరోగ్యకరముగ నుండదగిన భోజనపానీయములు, ఎట్టిస్థితిలో, ఏకాలములో ఏవిసేవించిన ఆరోగ్యకరమో – వీనినన్నిటిని తెలియబరచుచు ఆయుర్వేద సంఘమువారు గ్రంథముల వ్రాయవలెనని సలహాను సూచించిరి. ఆయుర్వేద విద్వాన్ మండలీక వెంకటసుబ్బారావు "ఆయుర్వేదాంతర్గత పునర్యౌవనము" నుగురించియు "త్రిదోషములు" గురించి భీమగాచార్య గొట్టుముక్కల సుబ్రహ్మణ్యశాస్త్రిగారును, ఆయుర్వేద పారంపర్య ప్రాశస్త్యము" నుగురించి శ్రీయుత రామాయణం సత్యనారాయణగారును, "వైద్యమిత్ర" నుగురించి శ్రీమాన్ రామానుజాచార్యులుగారును, "అల్లోపతీ-ఆయుర్వేదమునుగురించి" కాట్రెవు పైండా వెంకటరమణమూర్తిగారును ప్రభుత్వము ఆయుర్వేద వైద్యుల రిజిస్టరుచేయుటనుగురించి డాక్టరు తోలేటి కనకరాజుగారును, ఉపన్యసించిరి.

ఈ దినపతీర్మానములు చేయబడెను.

తీర్మానములు

1. మన ప్రాంతములలో కొంతమందివ్యక్తులు సంస్థలు నిఖిల భారత ఆయుర్వేద మహామండలిని ధిక్కరించి ధనాపేక్షచే సర్టిఫికెట్లను అమ్ముచు ఆయుర్వేదమును విధ్వంసము గావించుచున్నారు. అట్టివారిని ఈ సభవారు గర్హించుచు ప్రజలను, వైద్యులను అట్టి వారికి ప్రోత్సాహ మివ్వక నిరసించవలెనని ఈ సభవారు కోరుచున్నారు.

2. ఏ వైద్య విద్యాలయమునుగాని రికగ్నైజు చేయునపుడు ఆ విద్యాలయము యొక్క, ప్రిన్సిపాలు, అధ్యాపకుల వారిద్యోగ్యతలను, ఆవిద్యాలయము ఎంతకాలమునుండి పనిచేయుచున్నది. ఎట్టి అభివృద్ధిని గావించినది మున్నగు విషయములన్నియు నొక ఉపసంఘము ద్వారాజాగ్రత్తగా పరిశీలింప జేయవలెనని సెంట్రల్ బోర్డు ఆఫ్ యిండియన్ మెడిసను వారిని ఈ సభవారు కోరుచున్నారు.

3. రిజిస్ట్రేషను విషయమై దేశీయ వైద్యులకు సిపార్సులు వైద్య పరిచయము లేని రెవిన్యూ ఆఫీసర్లకంటె జిల్లా దేశీయ వైద్య సంఘముల ద్వారా కాని, అవిలేనిచోట్ల ఏర్పాటు చేయబడ్డ ఉపసంఘము ద్వారా గాని జరుగవలయు నని ఈ సభవారు కోరుచున్నారు.

4. ప్రస్తుతపు సెంట్రల్ బోర్డు ఆఫ్ ఇండియను మెడిసను వైద్యులచే ఎన్నుకొనబడినది కాదు, అందుచే జిల్లా వైద్యసంఘములు, రాష్ట్రవైద్యసంఘములు వీనిచే అది ఎన్నుకొనబడవలయునని గవర్నమెంటువారిని ఈ సభవారు కోరుచున్నారు.

5. ప్రస్తుతపు రిజిస్ట్రేషన్‌లో బి క్లాసులో రిజిష్టరు అయిన వారికి ఉద్యోగములను పొందుటకు ఏమియు అవకాశములు లేవు. అందుచే ఆ జి. ఓను మార్చించి అట్టి అవకాశములు కలుగజేయవలెనని గవర్నమెంటువారిని ఈ సభవారు కోరుచున్నారు.

6. ఆంధ్రదేశములో అన్నిజిల్లాల దేశీయ వైద్యులును తమతమ జిల్లాలలో జిల్లా దేశీయ వైద్యసంఘములను నెలకొలిపి దేశీయ వైద్యాభివృద్ధి గావించుటకు ఈ సభవారు కోరుచున్నారు.

7. దేశీయ వైద్య పద్ధతులు ప్రస్తుత కాలమునకు ఎంతమాత్రము ఉపయోగింపవనియు ఎల్లోపతి వైద్యమునే ప్రజలు ప్రోత్సహించవలెను. గాని ఇతర వైద్య పద్ధతులను నిరసింపవలెననుచు ఈ మధ్య కర్నల్ బోలానాథ్‌గారు దేశీయ వైద్యమునకు గావించుచున్న ప్రతికూల ప్రచారమును ఈ సభవారు గర్హించుచున్నారు.

8. దేశీయ వైద్యుల రిజిస్ట్రేషను విషయమై గవర్నమెంటువా రొనరించిన లోపములను, వైద్యులకు కలుగుచున్న కష్టములను నివేదించుటకుగాను ఇద్దరు సభ్యులు సెంట్రల్ బోర్డు ఆఫ్ ఇండియను మెడిసనువారికి డిప్యూటేషన్‌గా పంపుటకు ఈ సభవారు తీర్మానించుచున్నారు.

అధ్యక్షుని ఆంత్యోపన్యాసముతోను సంఘముతరపున కార్యదర్శి సుబ్బారావుగారు కృతజ్ఞతాపూర్వక వందనార్పణములతో రాత్రి 8 గంటలకు సభ ముగిసెను.

శ్రీ భారతీతీర్థ ప్రధానిత్వము మార్పు

వు॥ రా॥ రా॥ శ్రీ॥ ప్రధాని శేఖర బుర్రా శేషగిరిరావు పంతులు ఎం. ఏ., పి. ఎచ్. డి, గారు శ్రీ భారతీతీర్థ ప్రధానిత్వమును, కార్యకర్తృవర్గములో స్థానమును ఈ డిసెంబరు తే 17 దీ నుంచి వదలు కొన్నందున శ్రీ భారతీతీర్థకుల పతులు శ్రీ శ్రీ శ్రీ విక్రమ దేవవర్మ మహారాజావారు ఆ స్థానములకు శ్రీయుత కవిభూషణ పెట్టి లక్ష్మీనరసింహంనాయుడు బి. ఏ. ఎల్. టి. గారిని భారతీతీర్థ ప్రధానిగాను కార్యకర్తృ వర్గమున కధ్యక్షులుగాను నియమించుచు ఈ డిసెంబరు తే 17 దీని ప్రొసీడింగ్సు జారీచేయించినారు. గమన ప్రచురించదమైనది.

వి. అచ్యుతరావు,
రిజిస్ట్రారు.

శ్రీ లజపతిరాయ జాతీయ విద్యాలయము

కోనూరు (నత్తెనపల్లి తలూకా)

నత్తెనపల్లి, డిశంబరు 16:—

పవిత్ర శ్రీకృష్ణవేణీతీరమున నెలకొనియున్న కోనూరు గ్రామము పందు సుమారు రెండు సంవత్సరముల క్రితము నెలకొల్పబడి శ్రీ చాగర్లమూడి వెంకట్రామయ్యగారిచే హిందీ, తెలుగు బోధింపబడుచున్న విద్యాలయము ది 14-12-35 సాయంత్రము 6 గంటలకు శ్రీయుత పాటిబండ్ల గిరిరావుగారి అధ్యక్షతను కోనూరులో జరిగిన బహిరంగసభయందు తీర్మానింపబడిన విధమున నొక సంఘము క్రిందికి తీసికొనబడెను.

విజయనగరం చందాదారుల కొక విజ్ఞప్తి

16-12-5 తేది సోమవారం నుండి, మా దిన 'వారపత్రికకు' భారతి మాస పత్రికకు యిదివరకు మా యేజంటుగా నుండిన శ్రీయుత కె. శేషశాయిగారికి బదులు శ్రీయుత కందాళ నీలకంఠముగారిని యేజంటుగా నియమించియున్నారము. గాన చందాదారులందరును పైతారీఖు నండి వారికి చందాలను చెల్లించి వారి మూలముగా పత్రికలను స్వీకరించుచు వారి కన్నివిధముల తోడ్పడ ప్రార్థితులు.

వ్యవస్థాపకుడు

అద్భుతమగు క్రొత్తసంవత్సరపు విడుదల

మిస్టర్ టి. ఎస్. కణ్ణన్ (హార్మోనిస్టు)

S. N. 409 { మీ జానకి — కాంభోజి
భాగం 1 & 2

మిస్టర్ ఎస్. పి. లక్ష్మణస్వామి (కాకినాడ)

S. N. 410 { చరితార్థుడను — బేహాగ్
జీర్ణమా — అఠాణా

ప్రొఫసర్ బి. అప్పలస్వామి (కాకినాడ)

S. N. 411 { ఉత్సవాల గడబిడ — హాస్యము
రైటుపాట — "

కన్నడం మిస్టర్ సి. బసవరాజ్ (మైసూరు)

S. N. 412 { భాగ్యశాలియు గోపి
పాలిసు సతతం

అసాధారణమగు నాటక సెట్టు

హరిశ్చంద్ర (ఆరు రికార్డులు)

హచ్చిన్సు అండ్ కో,
రికార్డింగుశాఖ
మౌంటురోడ్, మద్రాసు.

శ్రీకృష్ణ ఆయుర్వేద ఫార్మసీ, ఏలూరు.
(మద్రాసు గవర్నమెంటువే ఆప్రూవుడు.)
శాస్త్రోక్తమైన సమస్త ఆయుర్వేదౌషధములు దొరకును. కేటలాగు ఉచితము. ఏజంటులు కావలెను.

ఆంధ్రపత్రిక
సచిత్ర
వారపత్రిక

ప్రతిబుధవారము ప్రకటింపబడును.

25-12-35 తేదీ వెలువడబోవు

మా స్వర్ణోత్సవ సంచికలోని కొన్ని ముఖ్యవిషయములు

అనంతశాశ్వతమైన సత్య సాక్షాత్కారముముందు ఈ ప్రపంచం దివిటీముందు దీపం (వ్రజేంద్రనాథశీలుగారితో సంభాషణ) — వేలూరి శివరామశాస్త్రిగారు
కాంగ్రెసు – సంఘసంస్కరణ — రాయసం వెంకటశివుడుగారు
కాంగ్రెసు అధ్యక్షత – ఆంధ్రులు — క్రొవ్విడి లింగరాజుగారు
కాంగ్రెసుయుగం – చిత్రకళ — ఆమంచర్ల గోపాలరావుగారు
నా కాంగ్రెసు అనుభవాలు — మొసలికంటి తిరుమలరావుగారు
జాతీయోద్యమము – భీమావ్యాపారము — శనివారపు సుబ్బారావుగారు
బ్రిటిషు డొమినియనులలో సంపూర్ణ స్వతంత్రముకొరకు పోరాటము — అయ్యదేవర కాళేశ్వరరావుగారు
కాంగ్రెసు – జాతీయత — గోవిందరాజు వెంకటకృష్ణారావుగారు
స్వర్ణస్వప్నము – వజ్రసంకల్పము — కోలవెన్ను రామకోటీశ్వరరావుగారు
హరిజనులు — పున్నవ లక్ష్మీనారాయణగారు
కాంగ్రెసు – కారాగారాలు — ఒక కాంగ్రెసు వాలంటీరు
తెలుగు నాటకాలు – ముందువెనుకలు — నీలంరాజు వెంకటశేషయ్యగారు
పారిసు సంధిసూచనలు
సినిమా, వివిధవార్తలు

ఆర్టువేపరు ముఖపత్రముతో, కాంగ్రెస్‌మహాసభాధ్యక్షులు, దేశనాయకుల, దేశసేవికల చిత్రపటములు, ఛాయాపటములు గలిగి అరువదిపుటలతో సర్వాంగ సుందరముగా నున్నది.

మీ సమీపమున గల మా యేజంటువద్ద దొరకును

_____ శే దా _____

మూడు వ్రాయుడు

"ఆంధ్రపత్రిక" కార్యాలయము
7, తంబుచెట్టివీధి, మదరాసు.

ప్రతి 1 కి ఖరీదు 2 అణాలు మాత్రమే

సాలుచందా రూ. 4-0-0 మాత్రము

కేంద్ర విద్యాబోర్డు సలహా

విద్యతోపాటు పొట్టపోసికొను సమర్థత కల్పించు విద్యావిధానము ఎట్లుండవలెనో వివరించుట

హైస్కూలుతరగతులకు సాధారణవృత్తి వ్యవసాయ పాఠశాలలు

క్రొత్తఢిల్లీ, డిసెంబరు 21.—

బోర్డు సూచించిన విద్యావిధానమునకు, ఇపుడున్న విద్యావిధానమునకు ఈ క్రింది భేదములుండును.

ఉండవలసిన విద్యావిధానము

1. ప్రాథమికవిద్య (అనగా 5 వ క్లాసువరకు) విద్యార్థికి వివిధవిషయములను భాషయు కొంత లోకజ్ఞాన మలవడి విషయగ్రహణము కలిగి జీవితక్షేమములో మెలగగలుగుట కవసరము గనంతవరకు నేర్పవలెను. అట్లు నేర్పునపుడో 5 వ క్లాసుకన్న ఎక్కువ ఒకడు చదువలేకపోయిన లేకువాత ఏదైనా పనిలో ప్రవేశించినను వృత్తి పేరయిన నేర్చుకొనుటకు పోయినను 5 వ క్లాసు వరకు చదివివిద్య అతని కుపయోగపడగలదు.

2. మాధ్యమికవిద్యాతరగతులు అనగా 5 వ క్లాసుపైబడి 8 ఫారం వరకు— ఇప్పటివలె గాక ఈతరగతులలో కేవలము విద్యమాత్రమే కాకజీవనోపాధులగు వృత్తులు నేర్పులు కొంతవరకు నేర్పవలెను. అన్ని పాఠశాలలును ఇట్టివి అవసరము. గ్రామపాఠశాలలో చాల ఎక్కువగా అవసరము. కాబట్టి 8 వ ఫారం పూర్తియైన విద్యార్థికి, పైకి చదువుటకును, వృత్తి విద్యలలో ప్రావీణ్యము సంపాదించుటకు గోరగల అస్థిరాధారము ఏర్పడగలదు. ఒకవేళ పైకి చదువక పోయినను అజ్ఞాన మతనికి తప్పక ఉపకరించును. 8 వ ఫారమునకు ఇప్పుడు స్కూలు ఫైనలు కున్నట్లు-గవర్నమెంటు పరీక్ష ఉండును.

(3) మాధ్యమిక విద్య (పైతరగతులు) 8 ఫారం పైబడి అనగా (4) వ ఫారంనుండి స్కూలు ఫైనలువరకు:—

ఇప్పటివలె గాక ఈ తరగతులలో అనేక బోధనలుండవు. విద్యార్థులు తమతమ అర్హతల ప్రకారము ఏదో ఒకదానిలో చేరవచ్చును. () స్కూలు ఫైనలు ప్యాసై ఎఫ్. ఏ. చదువగోరు వారికండుకు తగిన శిక్షణ మొసగుటకు కొన్ని పాఠశాలలు.

అట్లు చదువకోరనివారికి అర్హతలేనివారికి:— (2) వ్యవసాయవిద్యనేర్పు కళాశాలలు, (3) గుమాస్తాగిరికిలేయారుచేయు కళాశాలలు, (4) వృత్తి విద్య నేర్పు కళాశాలలు - మిల్లు యజమానులు ఇతర యంత్రశాలల పరిశ్రమల యజమానులు. వారి సంస్థలలో చేర్చుకొనువారి కేయేవిషయములు తెలియవలెనందులో తెలిసికొని ఆయావిషయములనుమాత్రమే నేర్పుదురు.

ప్రభుత్వమువారు అసంస్థల యజమానులతో సంప్రదించు వారు చెప్పినవిషయములలో శిక్షణ పొందినవారిని ప్యాసైనతరువాత తమ సంస్థలలో పనియిప్పించునట్లు ప్రోత్సాహపరుపవలెను అని బోర్డు తెలిపెను. ఈ పనిచేయుటకు ఉద్యోగసంస్థ అను ఒక ప్రత్యేక సంస్థను ప్రభుత్వమువారు ఏర్పరచవలెను. ఇతర విద్యార్థులవిషయమైనూడ ఈసంస్థ యత్నించగలదు. సలహాఇచ్చుట:—ప్రతిదశ దాటివచ్చుటకు పైకి చదువుటకు మంచిదో, మాధ్యమిక పైతరగతులలో ఏదో ధనపొందుటకు మంచిదో, లేక చదువు మాని ఏపనిలోనైనా ప్రవేశించుట మంచిదో విద్యార్థులకు పైసంస్థ సలహాలీయగలదు. ఇందులకు కొంతమంది నిపుణులనుగూడ ప్రభుత్వమువారు నియమింపవలెను.

ఈమార్పులకు ఆవశ్యకము

ప్రస్తుత విద్యావిధానమునందు పరీక్షలు ప్యాసైన విద్యార్థులు జీవనోపాధికవసరము ఏ పనిచేయుటకు అనర్హులయి యున్నారు. కారణము వారి విద్యార్థిదశలో వారికట్టి అర్హత కలించు విషయములు నేర్పుటలేదు. కేవలము పారమ్పర్యతము చరిత్ర గణితము మొదలగు విషయములను మాత్రమే నేర్పుచున్నారు. వృత్తి విద్యలు, డబ్బుసంపాదింపవీలగు చిత్రకళలు గ్రామస్థులకు సహాయకారియగు వ్యవసాయ విద్య నేర్పుచో డబ్బు లేకపోవుటవలననో, పైకి చదువ అర్హత లేకపోవుటవలననో పైకి చదువనివారు వారికొరకులలో నేర్పినవిద్య ఆధారముగా ఆయా పనులలో ప్రవేశించుట కర్హతగల్గినవా రగుదురు. వ్యవసాయవిద్య నేర్పినవారు తమ పొలములను బాగాపండించుటేగాక, గ్రామస్థులకు అమూల్యమగు సలహాలవలన గ్రామాభివృద్ధిని సమకూర్చగలవా రగుదురు.

ఎఫ్. ఏ. బి. ఏ. లలో అనర్హులగువారు డబ్బు లేనివారు ప్రవేశింపరుగావున వారు ఉన్నతవిద్యా విషయములను గ్రహణశక్తితోను, ధనాభావ మను అభ్యంతరము లేకుండను పఠింపగలుగుదురు. అందువలన అరరగతులపండవలసిన గౌరవము, గణతి చేకూరగలదు.

మార్పులలో ముఖ్యసూత్రము

కావునే ప్రస్తుత విద్యావిధానమునకు సూచించిన మార్పు లొక్క ముఖ్యసూత్రముపై ఆధారపడియున్నవి. అది ఏదన ప్రాథమిక మాధ్యమిక ఉన్నత మాధ్యమికవిద్యలు వేరుపేరు చేయబడి, నేటివరకు అవి పైనిబంధ నత్వనించకపోయినన ఉపయోగకరముగా నుండునట్లు సంస్కరించుట.

ప్యాసైనవారిపట్ల ప్రభుత్వబాధ్యత

హైస్కూలు తరగతులలో ముఖ్యముగా వృత్తివిద్యాశిక్షణను పొందినవారి కాసంస్థయజమానులతో సంప్రతించి పనులు కల్పించుటకు ఇతర విద్యార్థుల విషయమునగూడ అట్టియత్నము చేయుటకు ఉద్యోగసంస్థ అని ఒకసంస్థను ఏర్పరుపవలెను.

సబార్డినేటు ఉద్యోగములు ఎక్కువజీతములు లేని ప్రభుత్వోద్యోగములకు బి.ఏలు. ఎం. ఏలు. పోటీ చేయకుండ 19 ఏండ్ల కన్న ఎక్కువవయస్సుగలవారి ఉద్యోగములలో చేర్చుకొనబడరని శాసించుట బి. ఏ. ఎం. ఎ. పూర్తియగుటకు 19 ఏండ్లు దాటునుగాన అట్టివారు ఈ ఉద్యోగములలో చేరుట కవకాశ ముండదు. ఇందువలన ఈ ఉద్యోగములకు కొంత పోటీతగ్గును.

(3) విద్యాధికులకు ప్రభుత్వమువారు క్రొత్త ప్రభుత్వోద్యోగములు కల్పింపవలెను.

కమిటీలు

ఈక్రింది విద్యావిషయముల చర్చించుటకు బోర్డువివిధకమిటీలను తనసభ్యులనుండి ఏర్పరచెను.

(1) స్త్రీ విద్య గూర్చి విచారించుకమిటీ: ఈకమిటికన్నుకొనబడిన సభ్యులు. (1) రాజకుమారి అమృతకౌరు, డా॥ మెకన్జీ, భగ్వాన్దాసు, ఆనరబుల్ అజిజుల్ హక్. మాధ్యమికవిద్యాకమిటీ:—

సభ్యులు:—అబ్దుల్ అజీజు, శ్యామప్రసాద ముఖర్జీ, ఎఫ్. ఎఫ్. సాండర్సు, గ్రీవ్. కపర్దీ గార్లు.

దేశభాషా విద్యాకమిటీ:— పాక్కస్సను, శ్రీపర్సన్, అమృతకౌరు, సర్ రాధాకృష్ణన్, లాహోరుదివిషు.

వృత్తివిద్యాకమిటీ:—సర్ సప్రూ, శీవత్సవ, రామనిమోహన్, డా॥ జియాఉద్దిన్ అహ్మద్, శ్యామప్రసాదముఖర్జీ.

సూచనలవిలువ

ఈ బోర్డు ఇండియాప్రభుత్వమువారు నియమించినబోర్డు. ఉద్దేశ్యము అన్నిరాష్ట్రములలో ప్రవేశపెట్టుటకు వీలగు నూతన విద్యాపద్ధతి సూచించుటకు ఆ పద్ధతిని ప్రవేశపెట్టి తీరవలెనని రాష్ట్రప్రభుత్వములను నిర్బంధపెట్టుటకు బోర్డుకు అధికారములేదు. కాని ఉపయుక్తముగానుండినచో రాష్ట్రప్రభుత్వము తమంతటతామే బోర్డు సూచనల నమలులో జరుపగలరనియు, ఇండియా కంతటికి శ్రేయోదాయకమగు నూతన విద్యాపద్ధతి నిర్మాణమున కాధారమగుటకు తనకు వీలుగలదనియు బోర్డు భావించుచున్నది. (ఆ. ప్రె. స్వె.)

క్రొత్త ఒరిస్సా రాష్ట్రము

ఒరియా ఆఫీసరులే ముఖ్యముగ నియమింపబడెదరు

పాట్నా, డిశంబరు 21:—

బీహారు, ఒరిస్సా గవర్నమెంటుయొక్క ప్రకటనాధికారి యీ క్రింది హుకుమును జారీచేసెను:—

నూతనముగ నిర్మింపబడనున్న ఒరిస్సారాష్ట్రములో ఉద్యోగుల నియామకము విషయమున బీహారు, ఒరిస్సా గవర్నమెంటు అనుసరించుచున్న విధానమునుగూర్చి కొన్నిపత్రికలు దురభిప్రాయముల నేర్పడజేయు వ్యాఖ్యలను జేయుచున్నవి. నిజముగా, గవర్నమెంటు చేయదలచియున్నది. ఏమనగా, ఫిబ్రవరివరకు స్థానములన్నచో ఒరియా ఆఫీసరుల నందరిని ఆ క్రొత్తరాష్ట్రమునకే బదిలీచేయుటకును, ఒరియా ఆఫీసరులు చాలకపోయిన పక్షమున ఓఢ్రులు కానివారిని నియమించుటకును, ప్రభుత్వము తలపెట్టియున్నది. కొన్ని కేసులలో, ఒరిస్సా రాష్ట్రమునకు కావలసిన సంఖ్యకన్నను హెచ్చుగనే ఓఢ్రఆఫీసరులు గలరనియు, కావున కొందరు ఒరియా ఆఫీసరులు తమ మాతృరాష్ట్రసేవలో చేరజాలక పోవుదురనియు తెలుపదుచున్నది. (ఆ. ప్రె.)

936-37 వ సం॥పు ఒరిస్సా బడ్జెట్

దానినిగూర్చి చర్చించుటకు సంస్కరణములకార్యదర్శి ఢిల్లీకి వెళ్లుట

పాట్నా, డిసెంబరు 21:—

బీహారు - ఒరిస్సాప్రభుత్వపు సంస్కరణముల శాఖాంగపు కార్యదర్శి పి. టి. మాన్సుఫీల్డుగారు ఢిల్లీకి వెళ్లిరి. క్రైస్తవపండుగలను అచ్చట జరిపెదరు.

1939-37 వ సం॥పు ఒరిస్సా బడ్జెట్టుకు సంబంధపడిన విషయములనుగూర్చి మాన్సుఫీల్డుగారు భారతప్రభుత్వపు ఆర్థికశాఖాంగముతో చర్చించెదరు. (ఆ. ప్రె.)

దొంగతనపు నేరమునకై శిక్ష

మద్రాసు, డిసంబరు 22:—

పెరుమాళు నాయకన్ అనువాడు గత 19-12-35 తేదీని చాకలపేటయందు పచ్చయ్య అనువతని యింటిముందు 5 రూపాయిలు విలువగల యిత్తడి పాత్రను దొంగలించెనను నేరమునకై 4 వరాష్ట్రి మేజిస్ట్రేటు చే 1 సంవత్సరము కఠినశిక్ష విధింపబడెను.

జేబుదొంగతనమునకై శిక్ష

లక్ష్మయ్య మొదలి అనువతడు గత 4-11-35 తేదీని జనరలు ఆసుపత్రివద్ద బస్సులో సీతారామయ్య అనువతని జేబులోనుండిన పైకము దొంచి దొంగలించిన నేరమునకై యస్. కోయిల పిళ్లగారిచే రెండేండ్లు కఠినశిక్ష విధింపబడెను. విడుదలైన తరువాత మూడుసంవత్సరములకు అతడు పోలీసులకంట పడుచుండవలెనని కూడా ఉత్తరువు గావింపబడెను.

అసెంబ్లీ కమిటీల సమావేశము

అసెంబ్లీ సమావేశమునకు ముందు జరుగవు

(ప్రత్యేకవిలేఖరి)

క్రొత్తఢిల్లీ, డిసెంబరు 21:—

అసెంబ్లీ సమావేశమునకు ముందే జరుగునట్లిదివర కేర్పఱచిన అసెంబ్లీ కమిటీలు లా మెంబరుకు కంపెనీ చట్టపవరణనుగూర్చి పని యుండుటచే ఆప్రకారము సమావేశము కావు. అసెంబ్లీ సమావేశసమయమునకే ప్రతిసమావేశ మగును.

జాంజిబారు భారతీయ రాయబారము

డిసెంబరు 24-వ తేది ప్రభుత్వసభ్యుని సందర్శించును

(ప్రత్యేకవిలేఖరి)

క్రొత్త ఢిల్లీ, డిసెంబరు 21:—

తమ మొరలను ప్రత్యక్షముగా ఇండియా ప్రభుత్వములో విన్నవించుటకై జాంజిబారు భారతీయులు తమప్రతినిధులుగా పంపిన ఖాదర్ భాయి, ఎం. ఎస్. డాక్టరుగార్లు, ప్రస్తుతము ఇండియాప్రభుత్వసభ్యులగు బాజ్‌పాయిగారిని డిసెంబరు 24-వ తేది సందర్శింతురు. ఇతరపనులుండుటచే పురుషోత్తందాసు టాకూర్దాసుగారు (సౌరాష్ట్రభారతీయ పారపత్త్య సంఘసభ్యులు వీరితో బాజ్‌పాయిగారివద్దకు పోజాలరు.

ఒటోనియమియర్ గారి విచారణ

హెచ్.ఎస్. స్టీఫెన్సనుగారినియామకము

(మా ప్రత్యేక విలేఖరి)

క్రొత్త ఢిల్లీ, డిసెంబరు 21:—

ఒటోనియమియర్ గారి విచారణ సందర్భమున వారికి సహాయముచేయుటకు ఇండియాప్రభుత్వ ఆర్థికశాఖ కార్యదర్శియగు హెచ్. ఎస్. స్టీఫెన్సనుగారిని నియమింతురని తెలియుచున్నది.

శ్రీ ఉత్తరాది మఠము భవననిర్మాణనిధి

శ్రీ సత్యానందరామాచారిగారు గౌ॥ కార్యదర్శి నంబరు 13 సింగరాచారి వీధి తిరువల్లిక్కేణి మదరాసు

మదరాసు, డిసెంబరు 23:—

ఇదివరకు ప్రకటింపబడిన వివరముల మొత్తము 16066-8-7

చిల్లరవసూళ్లు	461-15 7
హుండీలు	325-1-9
పహాయ్యదర్శనములు	188-13-0
శ్రీ న్యాయపతి సుబ్బారావు పంతులు గారిధర్మపత్ని శ్రీమతి న్యాయపతి రామయమ్మగారు, రాజమండ్రి	100-0-0
శ్రీమతు వ. నేతుబాయిగారు 5 సుంకువారి స్ట్రీటు, ట్రిప్లికేను	100-0-0
ఆస్కామాలుక్కదారు, టి. వి. చక్రవర్తిగారు	25-0-0
చిత్తూరులో పెద్దమనరు రావుసాహెబు సి. పురుషోత్తమరావుగారు	20-0-0
బెంగుళూరులో కడ్డపకాపరీబాయిగారు	18-0-0
వారివాణం వానుమంతాచారిగారు	15-0-0
ఎస్. కృష్ణాచారిగారు 10, హెచ్. ఆర్. కోవెలవీధి, ట్రిప్లికేటి	10-0-0
ములబాగుల రాఘవేంద్రాచారిగారు	4-0-0
పి. చంచలరావుగారు దిగ్రోవు, తేనాంపేట	2-0-0
కాకూరి సుబ్బారావుగారు, ఎం.ఎస్.ఎం. రైల్వే	1-0-0
బెంగుళూరు అణ్ణాజీరావుగారు	1-0-0
మొత్తము	17288-6-11

అని రామాచారిగారు నాకు వ్రాసిరి.

మదరాసు బంగారు వెండి ధరలు

చెన్నపురి, డిసంబరు 24:—

పవరను 1-8 (టోపుధర)	22-1-6
పవరను 1-8 (చిల్లరధర)	22-2-0
వెండి తులము 100-8	54-12-0
వెండి (పెంచటి వాయిజా) వ్యాపారము జరుగలేదు	
వెండి తులము 1-8	—
మింటుబార్ గోల్డు తులము 1-8 (రెడి)	34-12-8
,, (వాయిజా)	34-12-9
మూసా గోల్డు	34-6-6

నవరం బంగారు నగలకు
శ్రీలక్ష్మీజ్యూయెలరీ కంపెనీ
ఎర్నేని లక్ష్మీనారాయణ చౌదరి
(7-2) ప్రొప్రైటరు, బెజవాడ. 2

కొచ్చిరేవువిధానము

తిరువాన్కూరు ప్రభుత్వ ప్రకటనము

కొచ్చిరేవుయొక్క ఆర్థిక పాలనా విషయములలో తిరువాన్కూరి శ్రేయము సంరక్షింపబడినది"

తిరువనంతపురము, డిశంబరు 21:—

కొచ్చిరేవువిధానమునుగూర్చి తిరువాన్కూరి ప్రభుత్వమువారు నేడొకపత్రికా ప్రకటనమును జేసిరి. కొచ్చిరేవు సమస్యనుగూర్చి క్లుప్తముగ తెలుపుచు, ప్రభుత్వమువారు యీక్రిందివిధముగ తెలుపుచున్నారు.

"కొచ్చిరేవు నిర్మాణమునకై తిరువాన్కూరు ప్రభుత్వమువారు యింతవరకు నిజముగా యిచ్చిన విరాళము రూ. 535 లక్షలు. నిర్మాణ వాల్లవ దశకై యిక యివ్వవలసియున్నట్లు అంచనా వేయబడిన మొత్తము రూ. 29.39 లక్షలు. కొచ్చిరేవు పనులవల్ల తిరువాన్కూరి ప్రభుత్వము యింతవరకు పొందిన అదాయము రూ. 70,05 లక్షలు విధిజించుటకై చేర్పయుంచబడిన జాఫ్నాపొగాకుపై సుంకమును విధింపరాదను మనవాదనాహస్క అంగీకరింపబడిన ఎడల, తిరువాన్కూరి గవర్నమెంటుకు 12 లక్షలు ముజరా రావలదు. ఇవ్వబడనున్న రూ. 29 39 లక్షలు రేవుయొక్క అధికారులకు ఋణముగ నొసగబడుచున్నది. ఈ ఋణమునకు శ్రీమెందటి పదిసంవత్సరములలో వడ్డీ యివ్వబడదు. తదనంతరము ముప్పైవార్షిక వాయిదాలలో, నూటికి సంవత్సరము 5 రూ॥ ల చొప్పున వడ్డీతో ఆ ఋణము చెల్లింపబడగలదు.

ఇంధుమూలమున కొచ్చిరేవు విధానమునుగూర్చి చేయబడిన రాయబారములవల్ల, కొచ్చిరేవుయొక్క ఆర్థిక, పాలనావిషయములందు తిరువాన్కూరి శ్రేయోదాయములు చక్కగ సంరక్షింపబడినట్లు విశద మగుచున్నది." (అ. ప్రె)

ఇంగ్లండుగుడ్డ తెప్పించు వర్తకులు

సుంకముల తగ్గింపకోరుట

బొంబాయి, డిసెంబరు 21:—

ఇంగ్లండు గుడ్డమాలు తెప్పించి మనదేశము లోవర్తకముచేయు వర్తకులు సభ్యులుగాగల బొంబాయి వర్తకమండలి ఇంగ్లండు బట్టనూలుపై సుంకములు తగ్గింపవలెనని సాక్ష్యమిచ్చెను. ఇంగ్లండువస్త్రములపై సుంకములు హెచ్చించును, అసుంకములు కట్టుటవలన ఇంగ్లండు గుడ్డధర భారతమిల్లులగుడ్డ ధరకన్న హెచ్చగుటకల్గి ఈదేశములో ఇంగ్లండు గుడ్డ అమ్మకము పడిపోవుచో అది వృత్తిగా కలవారికి నష్టము కలుగును. అట్లు గాక ఇప్పటున్న సుంకములుగూడ తగ్గించుచో, తక్కువసుంకము మాత్రమే చెల్లింపవలెనుగాన భారతీయ మిల్లుగుడ్డకన్న ఇంగ్లండు గుడ్డయే చౌకయై ఎక్కువగా అమ్ముడుపోవు వీలుండును. వారికి మంచిలాభము కలుగును.

కావున సుంకములు తగ్గింపవలెనని వారు కోరిరి. సుంకములరూపమున భారతీయ మిల్లుల రక్షణయొసగుటకు తమకెట్టి అభ్యంతరము లేదనియు, కాని ఇంగ్లండుపై ఇంత హెచ్చు సుంకముల విధించి రక్షణ యొసగవలసినంత, బలహీనస్థితిలో భారతీయ మిల్లులు లేవనియు, తక్కువ సుంకములు వాటిరక్షణకు చాలునని యు చెప్పిరి. ఇప్పటి సుంకము లుండుచో ఇంగ్లండునుండి దిగుమతులే అంతరించు ననిరి.

కోరిన తగ్గింపులు

కాని వీరు ఇంగ్లండులోనుండివచ్చిన ప్రతినిధులవలె పగటున అన్నికరములపైన ధరపై సుంకములో ఒకేపరిమితి తగ్గింపుకోరలేదు. వివిధ రకములవిషయమున వివిధ స్థాయిలతగ్గింపులను కోరిరి. ప్రత్తిబట్టల రకములపైన ధరపై సుంకము 100 కి 25 వంతు నుండి 100 కి 15 వరకు తగ్గింపవలెను.

నూలు ధరపైన నూటికి 5 వంతు వరకు మాత్రమే సుంకముండవలెను.

మాయపట్టు, నూలుపట్టు కలిరకముల ధరపై నూటికి 20 వంతుమాత్రము విధింపవలెను.

ధరపై పన్నులు గాక ఇతరసుంకము లేవియు ఉండరాదు. వాటిని రద్దుపరచవలెను.

భారతీయ మిల్లులకు తామెన్నడు మిత్రులమే యనిరి. తగ్గింపుకోరుట వారిపట్ల ప్రతికూలభావమువలన గాదనిరి. విదేశ మాయపట్టుగుడ్డలపై సుంకములవిధించి భారతీయమిల్లులకు రక్షణ యొసగవలెనని వెనుక ప్రభుత్వమునకు సూచించినది తామే అనియు, అన్యాయమైనకోర్కెలు కోరెదువారము గామనియు తెలిపిరి.

అదిగాక అనేకమార్లు నిజముగపోటీ ఇంగ్లండు వస్త్రములవలన కాదని భారతీయమిల్లువారులే తెలుపగా వినియుంటి మనిరి. నిజముగ పోటీ జపానువస్త్రములతోనే. ఆపోటీకి పట్టుకొనుటకు భారతీయ మిల్లుయజమానులు ఇంగ్లండు మిల్లుయజమానులు స్నేహభావముతోకలిసి వ్యవహరించుట అవసరము అని నొక్కి చెప్పిరి.

వీరి సాక్ష్యము విని నేను ప్రత్తిబట్ట నూలు సుంకములబోర్డు అహ్మదాబాదు మిల్లుయజమానుల సంఘముయొక్క ఇభిప్రాయము కనుగొనుటకు అహ్మదాబాదుకు పయనమయ్యెను.

(అ. ప్రె. స్వె.)

హోమియోపతి వైద్యము

:o:

ఆంధ్రదేశము

ఆంధ్రదేశమున ఈ వైద్యవిధానముయొక్క శైశవావస్థ దాటి బాల్యావస్థలోనికి దిగినది. బాలారిష్టకములు కొట్టుకుండ కాపాడుటకు పెక్కురు సమకట్టినట్లు వారివారి ఉపన్యాసములకములుగ తెలియునను. కావివారుచేయు క్రియలందుమాత్రము - స్వార్థము ఇమిడియుండుటచే కాబోలును బాలారిష్టకములే పొడచూపుచున్నవి. దానికి తార్కాణము- వాగర్థములోజరుగుచుండుటలో రెండు ఆంధ్రగ్రాస్ట్రీ హోమోపతీసభలు జరుపుటే.

కాకినాడనందును, విశాఖపట్టణమునందును సభలను వేరువేరుగా సమావేశపరచినవారి ఉభయులకశక్తములు ఒకటే - అని వారు ప్రచురించి వాటినుండి గ్రహింపనను. ఉభయులును భేదముండకూడదను వారే. నీతినియమములు - చెప్పుటయందు ఒకరిని ఒకరు తీసిపోరు. కాని రెండు సమావేశములకు కారణమునూత్రము రూఢ్యమగు.

సమావేశకర్త లిరువురును నా కపరిచితులే. ఎవరి అభిప్రాయమేమి నాకు తెలియదు. రెండు సభలతోను నా కెట్టిసంబంధమును లేదు. కాని శాస్త్రోక్తముగ హోమోపతి వైద్యవిధానము ఆంధ్రదేశ మంతటను వ్యాపింపవలెనని ఆశించువారిలో ఒకడను. దానికి ముఖ్యముగా రాజావరణ అనగా ప్రభుత్వ ఆదరణ అత్యంతావసరము. అందులకు గాను ఆంధ్రదేశ మందలి వివిధప్రాంతములవారు ఒకటిగా చేరి గట్టి ఆందోళన సలుపవలసియున్నది. దానికి కట్టుదిట్టముగ పద్ధతులవైపెలకొల్పబడిన ఒక రాష్ట్రసంఘము అత్యంతావసరము. అందులకుగాను నాకు తోచినవిధము ఈ క్రింద తెలుపుచున్నాడను.

ప్రతి గ్రామమునందును-అయిదుగురు లక్కువగాని ఒక హోమోపతి సంఘము స్థాపించుట. అందు ప్రతి సభ్యుడు సంవత్సరమునకు 1 రూపాయి రుసుము చెల్లించుట. ఇట్లు కొన్ని సంఘములకలసి జిల్లాసంఘ మగును. ప్రతి గ్రామసంఘమునుండియు - ఒక సభ్యుని చొప్పున ఎన్నుకొని రాష్ట్రసంఘమునకు పంపవలెను. దానికి ఆంధ్రరాష్ట్ర హోమోపతిసంఘ మని నామ మిడవలెను. ఆ సభ్యులనుండి - అధ్యక్షులను, కార్యనిర్వాహక వర్గమును సంవత్సరమునకు ఒకతూరి ఎన్నుకొనవచ్చును. ప్రతి సంవత్సరము హెచ్చుమంది సభ్యుల అభిప్రాయమును బట్టి ఏదో ఒక్కచోట రాష్ట్రసభ జరుపవచ్చును.

ఇట్టికట్టుబాటులు గల ఒక్కప్రణాళిక యుండినగాని, సక్రమముగా ఏకార్యము జరుగనేరదు. లేనిచో ఇల్లే అరాజకముగా నుండుటయు, ఫలితము లేకుండుటయు తటస్థించును. కాన దాని విషయములో పెద్దలెల్లరు ప్రయత్నింప ప్రార్థితులు. అంతియేకాని రిక్త ఉపన్యాసములవలన అంతగా ప్రయోజన ముండదు.

ఇట్లు ఏర్పడిన సంఘము చేయవలసిన పనులెన్నియేని కలవు. ప్రథమమున - కుక్కగొడుగులవలె ప్రతి గ్రామమునందు-ఏదో ఒక రూపాయి ఖరీదుగల ఒక తెలుగు హోమోపతి గ్రంథము చదివి-హోమోపతిడాక్టరు నని వైద్యముచేయుట అరికట్టవలెను. దీనివలన ఆంధ్రదేశమునకు తీరని నష్టము కలుగుచున్నది. ప్రజలలో హోమోపతి వైద్యముయెడల గల గౌరవమును పాడుచేయుచున్నారు.

హోమోపతి వైద్యము-ఇతర వైద్యములవలె సుళువుగా గ్రహింపకీలు లేదు. ఏ వైద్యమునైనను పెక్కు సంవత్సరములు చదువుటయు-కొన్ని ఏండ్లు అనుభవజ్ఞులవద్ద నుండుటయు అవసరము. మరియు-ఇది వ్యక్తిగతమైన వైద్యము - ఇరువురకు ఒక వ్యాధి ఉంచబడిన చికిత్సవేరు. ఇరువురు కలరాచే బాధపడుచున్న మందులు వేరువేరువి వాడవలెను. ఇరువురి మనస్సు లాకర్షితమై ఉండనట్లైన-ఇరువురు ఒక గ్రంథమును చదివిన ఏకాభిప్రాయమునకు రానట్లే - ఇరువురకు ఒకరోగమున్నను ఒకేమందు పనిచేయదు. ఈ వైద్యమునకు మనస్సు ప్రధానము. అట్టిచో హోమోపతి వైద్యమును-ఒక చిన్న పుస్తకమును చదివి వైద్యము చేయుట నిజముగా సాహసము. అందుకు హోమోపతి పేరిట పేటెంటు మందులు వాడు వారు శిక్షార్హులు. ఆంధ్రదేశమున - నిరుద్యోగియని ఎవరినైనను నీవేమి చేయుచున్నావనిన-హోమోపతి డాక్టరననియో, తప్పిన బీమాకంపెనీ ఏజెంటు ననియో, చెప్పును.

ఈ రోజులలో "వీరు హోమోపతి డాక్టరండి" అని చెప్పిన హేళనగా నున్నది. కాన ఆంధ్రసోదరులు హోమోపతి వైద్యమును హేళనలోనికి దింపక" (First deserve and then desire)" ప్రథమమున కష్టపడి సమర్థత సంపాదించి తరువాత ఆశించుట మంచిది. అంతియేగాక ఆశయమే ముందైన స్వవిషయములో హేళనగా యుండుటయే గాక పవిత్రమగు ఉద్యమముపట్ల తీరని అపకారము చేసినవా రగుదురు. ఆంధ్రసోదరులు లోపమును గుర్తించి సంస్కరింప సమకట్ట ప్రార్థన.

తోలేటి వేంకరాజు,
నర్సాపురం, 20-12-35.

నూతన ఔషధాలయము

ఉరవకొండ, డిసెంబరు 19:—

నేటిదినము శ్రీ హకీం పి. యం. సయదోద్దీను సాహెబ్ వైద్యభూషణ ఎ. జి. వి. ఎస్. గారు నూతనముగా స్థాపించిన "సత్యానంద ఆయుర్వేదౌషధశాల" ప్రారంభోత్సవమును గుత్తి ఆర్. ఎస్. శ్రీ శ్రీ డాక్టరు యం. వి. రమణప్ప ఎ. ఎమ్. ఎ. సి; ఎ. జె. వి. ఎస్. రాయలసీమ. నూపరెంటువారి ఆధిపత్యమున జరుపబడి సాయంత్రం 8 గం॥ లకు ఔషధశాల తెరువబడెను.

బెజవాడ

శ్రీ భ్రమరాంబామల్లేశ్వర ఆంధ్రగ్రంథాలయము 15 వ వార్షికోత్సవము

(స్వకీయవిలేఖరి)

బెజవాడ, డిసెంబరు 15:—

ఈపట్టణమందు 1920 సంవత్సరమున స్థాపింపబడి అప్పటినుండియు భాషసేవ చేయుచున్న శ్రీభ్రమరాంబామల్లేశ్వర ఆంధ్రగ్రంథాలయము యొక్క 15 వ వార్షికోత్సవము నిన్నటి సాయంత్రం వైభవముగ జరుపబడినది. రాజమండ్రి వాస్తవ్యులగు శ్రీయుత సాలపకాపనయ్యశ్రేష్ఠి బి. ఏ. బి. ఎల్. గారధ్యక్షత వహించిరి. అధ్యక్షులవారు శ్రీసందిపాటి వెంకటనరసింహారావుగారి గృహమునుండి ఊరేగింపుతో గ్రంథాలయమునకు గొంపోబడిరి. గ్రంథాలయాధ్యక్షులయొక్క యు, అభిమానులయొక్కయు, ఛాయాపటము తీయబడిన పిమ్మట సభ ప్రారంభింపబడెను. ఆర్యవైశ్యయువకుల వేదాధ్యయనముతో సభ ప్రారంభమాయెను. సందిపాటి వెంకటనరసింహారావుగారు గ్రంథాలయ పతాకోత్సవమును జరిపిరి. సోమనాథవెల్లటూరుగారు, సభాప్రారంభోత్సవమును గావించిరి. గ్రంథాలయ పక్షమున నమ, భారతీయ ఆర్యవైశ్య పత్రిక, పక్షమునను అధ్యక్షులవారికి స్వాగతపత్రము లొసంగబడెను. గ్రంథాలయమునకు రాజమహేంద్రవరపు శ్రీయుతులు తిరువళ్ళి నాగపాతురావు, గోపు శేషావతారం, బచ్చు కోటయ్యగారల ఛాయాపటములు బహూగ్రత మొనర్చబడినవి. గ్రంథాలయమును వారి ఆదరణ క్రింద నాగింప బడుచున్న హిందీ సాంకశాలయందు త్రీగ్రహణలైన వారలకు శ్రీయుత చుండూరు వెంకటరెడ్డిగారు పట్టములు నొసరిరి. గ్రంథాలయ వార్షిక నివేదిక కోట నాగభూషణం గుప్తగారిచే చదువబడినది. (గ్రంథాలయోద్యమమును గూర్చియు, యీ భ్రమరాంబామల్లేశ్వరగ్రంథాలయము చేయుచున్న సేవను గూర్చియు, ఈ గ్రంథాలయాభివృద్ధికి వైశ్యప్రముఖులు తోడ్పడవలసినవిధానమును గూర్చియు శ్రీయుతులు అయ్యదేవర కాళేశ్వరరావు, అయ్యంకి వెంకటరమణయ్య, పెద్దపాటి సూర్యనారాయణరావు, కొంకిమల్లి నాగభూషణరావు, ముత్తెల శ్రీరామమూర్తిగారులు ఉపన్యాసముల నొసంగిరి. వైశ్యులెల్లరు గ్రంథాలయమునకు విశిష్ట సాయ మొనర్చవలయు నని అధ్యక్షులవారు రుపన్యసించిరి.

అన్నివరపు సుబ్బారావుగారు, అధ్యక్షులకును, ఉపన్యాసకులను, ఇతరులకును వందనములర్పించిరి.

రు 604 లు పోయినవి

కొడాలి నరసింహారావుగారు (C/o పి. వి. రాఘవరావుగారు త్యాగరాయనగరు, మదరాసు) ఇటుల వ్రాయుచున్నారు: ఈనెల 22 వ తేదీ మధ్యాహ్నము 1 గం॥ కు పూనా వెళ్లుటకుగాను మదరాసు సెంటలుస్టేషనుకు వెళ్లి రైలుసెక్కవపుడు స్టాటుఫారమువద్ద నాతాలూకు రు 604 లు గల మనిపర్సు పోయినది. అందీక్రింద నువహరింపబడిన నూరురూపాయల నోట్లు అయిదున్నూ, రు 5,10 ల నోట్లు మొత్తము (10) లున్నూ మిగతా చిల్లరయు గలదు. సూరేసి రూపాయల నోట్లు నంబర్లు:—

మదరాసు సర్కిలు డి. డి./4 647 597, టి/ 12 నెం 892684, టి/20 నెం 860286 కలకత్తా సర్కిలు ఎస్/70 నెం. 068880, బొంబాయి సర్కిలు టి/16 నెం. 347802: ఇవి ఎవరికైనాదొరకిన యెడల తెలియపరచిన వారికిగాని, అమాంకీ నొసగినవారికిగాని తగినబహుమాన మొసగబడును.

మూర్ఛనివారిణి

మూర్ఛ అపస్మారము మొదలగు జబ్బులకు అమోఘముగా పనిచేయును. చిన్నపిల్లలకు గర్భిణీ స్త్రీలకుగూడ నిరభ్యంతరముగా వాడవచ్చును. 24 గంటలలో మూర్ఛతెరలను ఆపును. సీసా ఖరీదు రు 2/-లు పది

ఆర్థిక, వ్యాపార విషయములు

బంగారు వెండి ధరలు

(అసోసియేటెడ్ ప్రెస్)

బొంబాయి, డిసంబరు 23.—

వెండి 100 తులములకు తయారు	58-8-0
టంకాల బంగారు తయారు తు 1-8	34-18-8
పవరము ఒకటికి	22-0-0

(రూటరు) లండను, డిసంబరు 23 —

	కడపటిధర	నేటిధర
వెండి హాజరు	21-3/4	21-5/16
వాయిదా	—	Not Quoted
క్రొత్తబార్ బంగారు పా.	7-1-0½	7-1-1

పేరుసెనగలు

చెన్నపురి, డిసంబరు 24.—

బోరమాండల్ మెషీన్ పప్పు ఫ్రెంచి క్రొత్త పేపరింపు	34-8-0
పొడా, పేరుసెనగపప్పు చేతితో తయారు కాబడినది రు	29-8-0
పేరుసెనగనూనె (ఇంగ్లీషుకాండి 500 పౌనులుగలది 1-8) ఎక్సుపెల్లర్ స్టాకులేదు	
రేచూరు	రెడి 71-0-0
నేలం	స్టాకులేదు
తిరుదువనగరరకము	,,
పొల్లాచిరకము	,,
క్రిష్ణగిరి	76-0-0
ఎక్సుపెల్లర్	74-0-0
పెంకాయనూనె కొచ్చిరకము కాండి 500 పౌనులు గలది చెల	88-0-0
పువ్వులనూనె (89½ పౌనులు తూకము గల డబ్బా) వరంగల్ రకము	7-0-0
,, ఏలూరు ,,	6-4-0
,, వానియంబాడి	5-12-0
,, తూతోడు రు.	5-12-0
అముదము (మిల్ డిలివరి) ఎక్సుపెల్లర్ ఫర్ ఇంగ్లీషుకాండి 500 పౌనులు గలది	76-0-0

(రూటరు) లండన్, డిసంబరు 23:—

బోరమాండల్ తీరపు పేరుసెనగ టన్ను 1-8	కడపటిధర	నేటిధర
,,	18-18-9	18-18-9
	విక్రేతలు	విక్రేతలు
,,	18-17-6	18-17-6
	విక్రేతలు	విక్రేతలు

చక్కెరధరలు

చెన్నపురి, డిసంబరు 24 —

జావారెడి (2 హండ్రెడ్ వైట్లబస్తా 1 కి)	
స్వదేశి కృష్టల్ పంచదార	స్టాకులేదు
బిటిషు పంచదార బాసుచేయబడినది	26-8-9
జావా రెడి	26-8-9
మండ్యా చెక్కర	26-0-9

(రూటరు) లండను, డిసంబరు 23:—

	కడపటిధర	నేటిధర
హండ్రెడ్ వెయిట్ వెల		
జావా చక్కెర, మంచి తెలుపు డచ్ స్టాండర్డు వి. 25 రు కలకత్తా చేర్పులు.	×	×
		Not Quoted
డిసంబరు-జనవరి	7/-	
బొంబాయి చేర్పులు డిసంబరు-జనవరి	6/9	
కరాచీ చేర్పులు డిసంబరు-జనవరి	6/9	

నామకము

మార్కెటు నిలకడగా నుండెను.

విదేశధరలు

(రూటర్ ప్రత్యేకవర్తకులు)

లండను స్టాకుమూరకము

లండన్, డిసంబరు 23.—

	కడపటిధర	నేటిధర
కూపాయుపత్రములు 2½%	పా 71½	71½
కాన్‌సోల్స్ 2½%	పా 86⅝	85¾
కన్వర్షను లోను 3½%	పా 107⅝	107½
యుద్ధపత్రములు 4½%	పా 105¾	105½
ఇండియను లోన్ 4%	పా 117½	116¾
ఫాల్క్ లేనుపత్రములు 4%	పా 115¾	115⅜
కాక్టస్ బ్యాంకి జి. ఎ. అండ్ సి.	127	18/-
తుర్కిషుడెట్ బ్యాండు	పా 6-5/8	6-5/8
బోర్డాకాండ్ స్టాంగేబ్యాండు	పా 96/-	96/-
సేమసుడెట్ బ్యాండు బిస్ ఇండియా	పా 43/-	43/-

లండను మూలధనము

లండను, డిసంబరు 23.—

తంతెజాబు	కడపటిధర	నేటిధర
అండను-న్యూయార్కు	4.92-13/16	4.92-3/4
అండను-పోర్టుగేలు	74.79	74.79
అండను-బెల్జియము	12.27	12.26½
అండను-హాలండు	33.03	33.10
అండను-పారిస్	4.26⅝	4.26¾
అండను-అమ్స్టర్‌డమ్	7 27¼	7 27¼
అండను-బ్రస్సెల్సు	29.27½	29 27
అండను-మిలాను	61.25	61 25
అండను-బెర్లిను	15 19¾	15.18½
అండను-బొంబాయి	1/6-1/8	1/6-1/8
అండను-హాంగాయి(బ)	1/2-1/4	1/2-1/4
అండను-హాంగాయి (అ)	1/2-3/4	1/2-¾

ఇండియా దూది

లివర్‌పూల్, డిసంబరు 23 —

	నిన్నటిధర	నేటిధర
బ్రోచ్ శ్రేష్ఠము (మంచిరకం)	5 66	5 71
,, అతిశ్రేష్ఠము ,,	5 81	5 86
,, మేలు రకము ,,	5 93	6 01
ఉప్రా శ్రేష్ఠము(నం. 1 తుపాకి)	5.89	5.94
,, అతి శ్రేష్ఠము	6.04	6 09
,, మేలు రకము	6.19	6.24
బెంగాలు శ్రేష్ఠము	4 32	4.32
,, అతి శ్రేష్ఠము	4.42	4.42
,, మేలు రకము	4.54	4.54
సింధు అతి శ్రేష్ఠము	4.42	4.42
,, మేలు	4.54	4.54
,, అతి మేలు	4.66	4 65

లివర్‌పూల్ దూది

లివర్‌పూల్, డిసంబరు 23 —

		నిన్నటిధర	నేటిధర
డిసంబరు	1935	6.19	6.28
జనవరి	1936	6.21	6 24
ఫిబ్రవరి	,,	6.21	6.24
మార్చి	,,	6.21	6.24
ఏప్రిల్	,,	6.18	6 21
మే	,,	6.16	6.19
జూన్	,,	6.14	6.16
జూలై	,,	6.12	6.14
ఆగస్టు	,,	6.05	6.07
సెప్టెంబరు	,,	5.99	6.01
అక్టోబరు	,,	5.95	5.95
నవంబరు	,,	5.89	5.91
డిసెంబరు	,,	5.88	5.90
జనవరి	1937	5 88	5 90
మార్చి	,,	5 87	5.89
మే	,,	5.85	5.87
మధ్యరకము పోటరు		6.42	6.45

అమెరికా దూది

లివర్‌పూల్, డిసంబరు 23:—

	నిన్నటిధర	నేటిధర
మిడ్లింగ్ అప్లాండ్	9 19	9 84
జనవరి 1936	8 99	9.14
మార్చి ,,	8 78	8 88
మే ,,	8 63	8.70
జూలై ,,	8.58	8.59
అక్టోబరు ,,	8.43	8.49
నవంబరు ,,	8.26	8 31
ఎఫ్. జి. ఎఫ్. పోటరు	9.44	9.55

ఎగుమతిరకం పరకు

డిసంబరు		7.44	7.12
జనవరి	1936	7.44	7.12
మార్చి	,,	7 46	7.55
మే	,,	7 44	7 52
జూలై	,,	7.38	7 44
అక్టోబరు	,,	7.08	7.11
నవంబరు	,,	6.90	6.93
ఇతర వివరములు		7.61	7.71

మార్కెటు నిలకడగా నుండెను.

న్యూయార్కు దూది

న్యూయార్కు, డిసంబరు 23 —

	కడపటిధర	నేటిధర
జనవరి	11.62	11.63
మార్చి	11.28	11.28
మే	11.13	11.14
మధ్య రకము పోటరు	12.05	12.05

అవిసినూనె

లండన్, డిసంబరు 23:—

	కడపటిధర	నేటిధర
టూట్టు తీసినది లండన్-హుల్ వైటు		
,, జనవరి	26/6	26/10½
	విక్రేతలు	విక్రేతలు
,, జనవరి-ఏప్రిల్	27/1½	27/4½
	విక్రేతలు	విక్రేతలు

మార్కెటు నిలకడగ నున్నది.

లండను ధాన్యాదులు

(రూటరు) లండను, డిసంబరు 23 —

		కడపటిధర	నేటిధర
రష్యన్, బార్లియా			
టన్ను	డిసం-జనవరి	పా 18-2-6	18-2-6
		విక్రేతలు	విక్రేతలు
అమెరికా పుగింజలు లోంగాయి టన్ను			
	డిసం-జనవరి	18-2-6	18 2-6
		విక్రేతలు	విక్రేతలు
బొంబాయి వ్రత్తిగింజలు		తేరంలేదు	తేరంలేదు
ఈజిప్టువల్లి		6-12-6	డిసం 6-18-9
		విక్రేతలు	విక్రేతలు
,, పొట్టిరకము			
,,		6.0-0	నవం
		విక్రేతలు	
పొట్టి కరాచీ, లండను		నిర్ణయములేదు	

చెన్నపుదిధరలు

మదరాసు, డిసంబరు 24 —

మారకము

టి. టి. రేటు తంతి	పె 18 1/32
టి. టి. రేటు దర్శనము	18 1/32
బ్యాంకు తంతిమూలకము	18 3/32
అమ్మకము (లండనుకు)	18 3/32
బ్యాంకు దర్శనము, కొనుగోలు	18 3/16
బ్యాంకు (కొనుగోలు) 3 నెలల వాయిదా	పె 18 9/32
,, 6 నెలల వాయిదా	పె. 18-5/16
ఫ్రాన్సు బ్యాంకులు (అమ్మకము) దర్శనము 545 ఫ్రాంకులకు రు 100 కు	
జర్మనీ బ్యాంకుల (అమ్మకము) దర్శనము 87 మార్కులకు రు 100 కు	
అమెరికా జాతీయ బ్యాంకులు(అమ్మకము)దర్శనము రు 275 లకు 100 డాలరుకు	
అమెరికా జాతీయ బ్యాంకు(కొనుగోలు)దర్శనము రు 263 లకు 100 డాలరుకు	
సింగపూరు జాతీయ బ్యాంకులు (అమ్మకము) దర్శనము రు 157-0-0 లకు 100 డాలరుకు	
సింగపూరు జాతీయ బ్యాంకులు (కొనుగోలు) దర్శనము రు 150 లకు 100 డాలరుకు	
హాంకాంగ్ (అమ్మకము) 95-0-0	
షాంగాయ్ ,, 87-0-0	
జపాను బ్యాంకులు (అమ్మకము) దర్శనము లేక తంతి రు 169 యెన్ 80-0-0	
జపాను బ్యాంకులు (కొనుగోలు) దినపరుచు మూలధనతి డాలరుకు	
బాటా బ్యాంకు (అమ్మకము) దర్శనము లేక తంతి రు 100 లకు 52 గిల్డర్	
బాటా బ్యాంకు (కొనుగోలు) తంతి డాలరుకు	
బ్యాంకర్ లండన్ క్రాస్ 74.79 స్టాంపులు పౌను స్టర్లింగులకు	
లండన్ - న్యూయార్కు రు లండన్ 4.92 13/16 పౌను స్టర్లింగులకు	

వడ్డీ రేటు

ఇంపీరియల్ బ్యాంకు వడ్డీరేటు	3%
బ్యాంకు ఆఫ్ ఇంగ్లాండు వడ్డీరేటు	2%
న్యూయార్కు ఫెడరల్ రిజర్వు బ్యాంకు రేటు	1½% (1-2-1934 నుండి)
బ్యాంకు ఆఫ్ ఫ్రాన్సు రేటు	3% (8-8-1935 నుండి)

గవర్నమెంటు పత్రములు

3% ఇండియా గవర్నమెంటు 1941 పత్రములు రు 108-6-0	నుండి 108-14-0
3% ఇండియా గవర్నమెంటు 1951-54 పత్రములు ఋణము రు 101-4-0	నుండి. 101-12-0
3½% ఇండియా గవర్నమెంటు పోస్టాపీసు బాంకు రుణము రు 95-12-0	నుండి 96-4-0
3½% ఇండియా గవర్నమెంటు 1947-50 ఋణము రు 105-4-0	నుండి 105-12-0
4% ఋణము 1948 108 8-0	నుండి 109 0-0
5% ఇండియా గవర్నమెంటు 1960-70 ఋణము రు 109-14-0	నుండి 110-6-0
5½% ఇండియా గవర్నమెంటు 1955-60 ఋణ పత్రములు రు 116 0-0	నుండి 116-8-0
5% ఇండియా గవర్నమెంటు 1939-44 ఋణము రు 109-2-0	నుండి 109 10 0
5% ఇండియా గవర్నమెంటు 1940-43 ఋణము రు 110 8-0	నుండి 111 0-0
5% ఇండియా గవర్నమెంటు 1945-55 ఋణము రు 119-0-0	నుండి 119-8 0
3½% ఇండియా గవర్నమెంటు 1938-40 బాండ్లు రు 108-8-0	నుండి 109-0 0
3½% హైదరాబాదు స్టేటు ఋణము 1951-52 రు 104-4-0	నుండి 105-0-0
5% హైదరాబాదు స్టేటు 1953-63 ఋణపత్రము రు 109 4-0	నుండి 110-0-0
6% హైదరాబాదు సంస్థానపు 1955 ఋణపత్రము రు 121 4-0	నుండి 122-0-0
5½% హైదరాబాదు ప్రభుత్వ 1939 ఋణము రు 109-4-0	నుండి 109-0-0
3½% హైదరాబాదు ప్రభుత్వ 1949 ఋణము రు 116-4-0	నుండి 117-0-0
3½% హైదరాబాదుప్రభుత్వ 1941-51 ఋణపత్రము 121-8-0	నుండి 122-4-0
5% కొచ్చిన్ గవర్నమెంటు 1948-53 ఋణము 109-8-0	నుండి 110-4-0

మద్రాసు ధాన్యపు మార్కెటు

24-12-1935

నూకలు	బస్తా 1 కి తూకము	ధర
రంగూన్ తెలుపురకం	285 పౌనులు	
ఆజారు నెం 1 రు	,,	8-0 9
నెం 2 రు	,,	7-0-9
A 1 రు	240	9-8-9
A 2 రు	,,	8-12-9
సింగపూర్ పెద్ద బస్తా	240	
ఎ 1 నూకలు	,,	9-7-9
ఎ 2 నూకలు	,,	8-11-9
సైగాన్ నం 1	220	9-4-9
మంచిబియ్యం		
ఫిల్లీ భోగాలు	166	8-2-9
తెనాలి	164	7-14-9
రంగూను పచ్చిబియ్యం	240	9-12-9
సైగాన్	220	9-5-9
లోండి	(285 పౌనులు)	9-5-9
కలాజి	(285 పౌనులు)	9-4-9
పుట్టుబియ్యం		
తెలుపు	140	7-0-9
నలుపు	140	5 8-9
ఉప్పుడు బియ్యం		
స్టీమ్ కలరు	164	7-0 9
సీకాప నెం 1 రు	166	స్టాకులేదు
సీకాప నెం 2 రు	156	8-12-9
లాంగ్ పాడి	,,	6-15-9
నగర పాతది	,,	8-0-9
నగర క్రొత్తది	,,	స్టాకులేదు
అనుములు		
కుజిన	170	9-4 9
ముండలే	170	9-0-9
పెనలు		
పంజాబ్	178	7-10-9
నారసల్	178	7-8-9
బీన్సు		
తెలుపు రంగూన్	210	6-10-9
ఎర్రని	200	6-0-9
బఠాణీలు		
వల్లని		11-0 9
అర్రా		10-14-9
మినుములు		
రాజ్‌నంద్‌గాన్	220	10-8-9
రంగూన్	218	10-6-9
బెజవాడ	240	11-12-9
సెనగలు		
కరాచీ	205	7-10-9
పంజాబ్	,,	7-12-9
,, మడిపప్పు	,,	7-12-9
సెనగపప్పు		
గాట్కోపర్	205	
బాదండా	,,	8-4-0
మాన్సా	,,	8-10-9
కందిపప్పు		
కలకత్తా నెం 1 (205 పౌనులుగల బస్తా)		18-8 9
,, ,, 2	డిటో	18-0-9
,, ,,	డిటో	12-8-9
ఖాన్పూరు	190	12-12.9
కందులు		
హిందూస్థాన్ (200 పౌనులు గల బస్తా)		9-4-9
సిద్ధాపూరు (డిటో)		9-2-9
రంగూన్	200	10-12-9
ఉలవలు		
తిరుపత్తూర్	52 పళ్లు	5-14-9
గోధుమలు		
ఖాండ్వా	(121 పౌనుల బస్తా)	9-12-9
షెర్బటీ	(,,)	9-8-9
పాంబా	(64 మెజర్సు)	12-4 9
గోధుమపొట్టు		
రంగూన్	(140 పౌనులు)	4-4-9
ముడిద్ మార్కు		4.9-9
పిండి		
స్టీమరుమార్కు		11-0-9
వీగం బ్రాండు మార్కు		8-8-9
పింగం బ్రాండు మార్కు		8-4-9

బెంగుళూరు మార్కెటు

బెంగుళూరు, డిసంబరు 24.—

పెక్యూరిటీలు

ఇండియా గవర్నమెంటు పెక్యూరిటీలు పన్ను చెల్లింపవలసినవి

నూటికి	సంవత్సరం	రేటు
3%	1941	108 13 0
3%	1951-54	101-12 0
3½%		96-2-0
3½%	1947/50	105 11 0
4%	1943	109 1 0
4%	1960/70	110 6 0
4½%	1955/60	116 7-0
5%	1945	
5%	1940/43	111-1 0
5%	1939/44	109 9 0
5½%	1955	
5½%	1935/40	109-0 0
6% (మినహాయింపు)	1945/55	119 6 0

మైసూరు గవర్నమెంటు పెక్యూరిటీలు పన్నునుంచి మినహాయింపబడినవి

నూటికి	సంవత్సరం	వడ్డీ	రేటు
		పరావరిరుసుం	
5½%	1941/51	2-10-0	121 0-
3½%	1940	2-14 0	116 10 0
5½%	1939	2-10-0	108 11 0
5%	1955	3-4 0	120 12 0
4%	1953/63	3 2-0	110 0 0
3½%	1951/56	3-2-8	105 1 0
5%	మిజాగా రైత్య		104 4 0
5%	కొచ్చిన్	43-53	110-12 0
మైసూరు ఎల్ ఎం. 5%		1969	114 0 0
4½%	1960		108 0 0
4%	1965		104 4 0

వాటాలప్రకటనము

బ్యాంకులు (చెల్లించిన పెట్టుబడి)		నేటి రకము
ఇంపీరియల్ బ్యాంక్. పి. రు	500	1513-8 0
ఇంపీరియల్ బాంకి	125	187 0 0
ఇండియా	50	125 8 0
మైసూరు	100	275 0 0
మైసూరు	10	6 10 0
ఇండస్ట్రియల్	25	9 10-0
బేంకాంగ	10	8-10 0
సెంట్రల్	25	36 8-0
క్వీన్స్	25	27 0 0
స్టేట్ ఎంపి కెడ	25	11-10-0
ట్రావెంకూరు నేషనల్	50	54-12 0
రిజర్వు బాంకు	100	129-8-0
,,	50	128-0-0

ఇన్సూరెన్సు

యునియాటిక్	రు	5 4 0
ఓరియంటల్	200	4700-0-0
న్యూ ఇండియా	15	43 10 0
బాల్టిక్	10	7 2 6

మిల్లులు

బెంగుళూరు	అర్డినరి	100	158 0 0
,,	ప్రిఫర్డు	100	107-0 0
బకింగ్‌హాం	అర్డినరి	100	216 0 0
,,	ప్రిఫర్డు	100	161-0 0
గోకక్		100	167 0 0
కైసర్ సింధ్		25	1 0 0
మిసర్వా		100	61 0 0
మైసూరాలా		100	95 0-0
కృష్ణరాజేంద్ర		25	6 0 0
సితారామ		100	58 0 0
రంబోడియా		10	12-0-0
వసంత		100	118-0-0

సిమెంటుచక్కెర్లు

4% బోంబాయి	100	99 8 0
5½ కొచ్చిన్	100	105 0-0
5 మైసూరు షుగర్	6%	పి 7-8-0

ఇతరములు

కెనరిస్	అర్డినరి	75	103 8-0
డిటో	ప్రిఫర్డు	100	109-0-0
కాశా పైరో	అర్డినరి	100	167 0 0
డిటో	ప్రిఫర్డు	100	150-8 0
కాశా యునుము	అర్డినరి	75	148 8-0
,,	ప్రిఫర్డు	30	582 0 0
,,	కొబటి ప్రిఫర్డు	150	190 0-0
,,	రెండవది	100	161 12 0
టి. సి. రైత్య		25	18 12 0
మైసూరు ప్రెస్		100	82 0-0
కాస్టర్ చక్కెర్లు	అర్డినరి	10	6-0-0
డిటో	ప్రిఫర్డు	10	7-0-0
పెన్సర్స్	అర్డినరి	10	8.1 0
డిటో	సి ప్రిఫర్డు	10	11.0-0
డిటో	బి ప్రిఫర్డు	10	12 0-0

ఎలెక్ట్రిక్

కేదార్	10	15 0-0
విదుచుమాపల్లి	100	178 0-0
,,	10	18.0-0
విశాఖపట్నం		పి ఎస్ 10-8-0

గనులు

బాలాఘట్	పి	10	2.7-2
హైదరాబాద్	,,	10	1-6.2
పదిమిడూడ్	,,	10	2 17 6
ఉర్దాడ	,,	10	0-17 8

షుగర్

మైసూరు షుగర్	10	సిడి	27-8-0

క్రిస్మసు సెలవులు

విదేశములందలి మార్కెటులు మూయబడు తేదీలు

లండను, డిసంబరు 24.—

డిసంబరు 25 వ తేదిన ఇంగ్లాండు అమెరికా మార్కెటు లన్నియు మూయబడును

26 వ తేదిన గ్రేట్ బ్రిటను మార్కెటులు సింగపూరు మార్కెటు మూయబడును. అమెరికా సంయుక్తరాష్ట్రములు కెనడా అర్జెంటైను ఈజిప్టు మార్కెటులు తెరవబడి యుండును.

27 వ తేది శుక్రవారము నాడు అన్నిమార్కెటులు తెలుపబడును. లివరుపూలు కాటను ఎక్సుచేంజిమార్కెటు మాత్రము 1 గంట ఆలస్యముగ తెరవబడును

28, 29, 30 వ తేదులయందు అన్ని మార్కెటులు మూయబడును.

1936 సంవత్సరము జనవరి 1వ తేదీన లండను ఎక్సుచేంజి, బులియను మార్కెటు మాత్రము తెలువబడును మిగత బ్రిటను అమెరికా మార్కెటు లన్నియు మూయబడును

జనవరి 2 వ తేదిన డిసంబరు 27వ తేదివలెనే అన్ని మార్కెటులు తెరువబడును

1936 సం॥ జనవరి 6వ తేదివరకు లేయాకు ఆక్షన జరుగదు (రూటరు)

బొంబాయి మార్కెటు

(అసోసియేటెడ్ ప్రెస్)

బొంబాయి, డిసంబరు 23 —

బొంబాయి షేర్ మార్కెటు

నేటిదినము బొంబాయి షేర్ మార్కెటు మూయబడెను

మారకము

తంతిద్వారా (తయారు)	పి	1-6-1/8
టి. టి. రేటు దర్శనము వాయిదా	పి	1-6-1/8
డిమాండు బ్యాంకి బిల్లు	పి	1-6-1/8
మూడునెలల దర్శనము (అమ్మ)	పి	1-6-7/32
న్యూయార్కు టి టి		268¾

ఎక్సుటి కష్టము పోటరు వడ్డీ ½%

శ్రీ కృష్ణ మర్కెంటయిల్ ఏజన్సి నూలుధరలు

మదరాసు, డిసంబరు 24 —

నెం 12½	రు 10 రతులు	కట్ట 1 కి	రు	4-0-0
20	10 రతులు	,,		5.0-0
30	5 రతులు	,,		6-4-0
40	10 రతులు	,,		6-14-0

మద్రాసు స్టీమరు వార్తలు

24—12—1935

హార్బరులో నున్న స్టీమరులు

స్టీమరుపేరు	వెళ్లనున్న స్థలము	బయలుదేరు తేది
		డిసంబరు
యెలిఫెంటా	(రంగూను)	–
నాగపూర్	(కలకత్తా)	–
క్లాన్‌మాథిసన్	(లండన్)	–
వాంకింగ్	(కలకత్తా)	–
లిన్ లెక్ ఫెల్స్	(అమెరికా)	–

బొంబాయిలో నున్న స్టీమరులు

స్టీమరు పేరు	వెళ్లనున్న స్థలము	బయలుదేరు తేది
		డిసెంబరు
గార్లెక్టా	(బొంబాయి, కరాచీ)	26
క్లాన్ మెక్నీల్	(కలకత్తా, చిటగాంగు	27
రాజుల	(స్ట్రెయిట్స్)	28
బార్బరిగో	(కలకత్తా, రంగూను)	2
మాల్లా	(కాకినాడ, కలకత్తా)	29
టిజాక	(ఆంట్వెర్పు, రాటర్‌డాం, హాంబర్గు, ఫ్రెడ్రిక్‌స్టడ్ ఆస్లో)	30
క్లాన్ మెక్ బ్రెడ్	(లండన్, డన్‌కర్క్)	31
		జనవరి
యెస్ గ్రాండిజేర్	(మార్సెల్స్)	1
ఇంచంగ	(దక్షిణఆఫ్రికారేవులు)	1
టిరాండెంట	(కలకత్తా)	3
సిల్వర్ విల్లో	(పసిఫిక్ రేవులు, కలకత్తామీదుగ)	4
సిటీ ఆఫ్ వర్ సెస్టర్	(కలత్తా)	4
మోడసా	(విశాఖపట్నం, కలకత్తా)	5
స్ట్రిఫ్కర్క్	(కలకత్తా)	6
డొమెలా	(యేడెన్, మార్సెల్స్, లండన్, మిడిల్‌బరో, ఆంట్వెర్పు, హాంబర్గు)	7
బాఫ్ పైర్	(కలకత్తా, చిటగాంగ్)	10
మెయిడెన్	(కలకత్తా)	11
నాగపూర్	(లండన్, మిడిల్స్‌బరోడండీ, రాటర్‌డాం, ఆంట్వెర్పు, హాంబర్గు)	14
లక్ష్మి	(రంగూన్, కలకత్తామీదుగ దక్షిణ ఆఫ్రికారేవులకు)	15
సిటీ ఆఫ్ ఖ్వాన్‌సీ	(రంగూన్, కలకత్తా)	15
మోడసా	(యేడెన్, మార్సెల్స్, హాంబర్గు)	27

(P. P. B.)

గౌ॥ వి. ఎస్. శ్రీనివాసశాస్త్రిగారు మదరాసులో గాయకమహాసభను తెరచిరి. సభాధ్యక్షులగు సంగీతశాస్త్రరత్న కె. వాసుదేవాచారిగారు.



తెనాలి పురపాలకసంఘభవనమునందు ఆరోగ్యవారమున తీయబడిన ఛాయాపటము. (స్వ. వి.)

పెదపులివర్రునందలి శ్రీ బాలగంగాధరతిలకు చతుర్థ వార్షికోత్సవము.



కడియంలో బాబ్బిలివంతెన క్రొత్తగ నిర్మింపబడెను.

(P. P. B.)

గౌ॥ న్యా॥ స్టోనుగారు నాగపూరు హైకోర్టు ప్రధానన్యాయమూర్తిగా పోవుచున్నందున మదరాసు కుశాల్దాను తోటలో వీడ్కోలువిందొసంగబడెను. ఇందు హైకోర్టు జడ్జీలు, న్యాయవాదప్రముఖులు గలరు.

చెన్నపురి గాయక మహాసభ

తొమ్మిదవ సమావేశ ప్రారంభోత్సవము

మద్రాసు, డిశంబరు 23:—

చెన్నపురి గానకళాపరిషత్సభవారిచే నేర్పాటుచేయబడిన గాయక మహాసభయొక్క తొమ్మిదవ సమావేశము నిన్న సాయంకాలమున రిప్పనుభవనము వెనుక నిర్మింపబడిన ప్రత్యేక పందిరిలో ప్రారంభింపబడెను. సంగీతవిద్వాంసులు పెక్కండ్రు హాజరయి, రైటు. గౌ॥ వి. ఎస్. శ్రీనివాసశాస్త్రిగారు సమావేశమును ప్రారంభించిరి. మైసూరు సంస్థాన గాయకులగు సంగీతశాస్త్రరత్న కే. వాసుదేవాచారియరుగారు అధ్యక్షత వహించిరి. పరిషత్సభాధ్యక్షుడు ప్రారంభమున గౌ॥ శ్రీనివాస శాస్త్రిగారికి స్వాగత మొసగుచు నిట్లనిరి.

ఈసంవత్సర సమావేశమును మీరు ప్రారంభించుటకు దయతో అంగీకరించినందుకు పరిషత్సభ్యులమగు మేము చాల సంతోషపడుచున్నాము. ప్రపంచానుభవము విస్తారముగ పొందియున్నట్టి మీవంటి విశాలబుద్ధిగలవారిచ్చెడి సలహా మాకు ప్రస్తుతసమయమున చాల అవసరమై యున్నది. చెన్నపురిగానకళాపరిషత్సభ 1928 సంవత్సరములో నేర్పడినది. 1927 లో యీనగరమందు కాంగ్రెసు సమావేశమయినపుడు అఖిలభారత గాయకమహాసభయొకటి జరుపబడెను. ఆసభయందు గానకళాభివృద్ధికొరకు కృషిసలుపుటకై స్థిరమైన పరిషత్సభ నేర్పాటు చేయుటవసరమని తీర్మానింపబడెను. ఆతీర్మానము ననుసరించి గానకళాపరిషత్సభ యేర్పడినది. ఈపరిషత్సభ సాధారణ సంగీతసభల వలెగాక, చాల ఉన్నతమైనట్టి పెక్కు ఉద్దేశములతో నెలకొల్పబడినది. శాస్త్రపద్ధతుల మీద సంగీతవిద్యాబోధకమునకై యొక గానకళాశాలను నడుపుచున్నది. సంగీతము నభ్యసించగల విద్యార్థులకు, పురుషులకు, స్త్రీలకు కూడ, శిక్షణ మొసగి, పరీక్షలు జరిపి, పట్టములు నొసగుచున్నది. సంగీత పోటీపరీక్షలు జరుపుచున్నది. గాయకులకు బహుమానము లిచ్చుటకు వారిచే బహిరంగ ప్రదర్శనములను జరుపుచున్నది. సంగీత పత్రికను కొంతకాలము నడిపెను. అమూల్యసంగీతగ్రంథములు "చతుర్దండి ప్రకాశిక"ను ప్రకటించెను. ఇప్పుడు ద్రవ్యలోపమువలన సంగీతపత్రికను నిలుపుచేయవలసి వచ్చినది. దేశీయ సంగీతమందు పరిశోధనము సలుపుట కిట్టిపత్రిక చాల సహాయముగ నుండును. కనుక మేమీపత్రికను మరల నడుపగలుగుటకు అందఱినుండి ప్రోత్సాహము గోరుచున్నారు. సంగీతములో అనేక చిక్కుసమస్యలింకను పరిష్కరింపబడవలసి యున్నది. ఇందునిమిత్తము మేము యీ సమావేశములందు సంగీత ఉపన్యాసములను, చర్చలను, యేర్పాటుచేయుచున్నాము సంగీతప్రదర్శన పద్ధతులను సంస్కరింప యత్నించుచున్నాము.

మా యుద్దేశములు పూర్తిగ నెరవేరుటకు యితర సంగీత సభలన్నియును తోడ్పడవలెను. కనుక, అన్నిసభలయొక్క ప్రతినిధులతో కూడిన యొక సమాఖ్య నేర్పరుప దలచియున్నాము. ఈ ప్రయత్నమునకు అన్ని సంగీతసభలయొక్క తోడ్పాటు గోరుచున్నాము. అన్నిటికంటెను గాయకప్రవీణులయొక్క తోడ్పాటు లేకుండ యీ పని సాధ్యపడదు గనుక వారినుండి ముఖ్యముగ తోడ్పాటు గోరుచున్నాము.

గౌ॥ వి. ఎస్. శ్రీనివాసశాస్త్రిగారి యుపన్యాసము

పరిషత్సభాధ్యక్షుని స్వాగతోపన్యాసము తరువాత గౌ॥ శ్రీనివాసశాస్త్రిగారు సమావేశమును ప్రారంభించుచు నిట్లనిరి.

అనేకసంవత్సరములనుండి నేను మేలైన గాన ప్రదర్శనములను తరుచుగా వినుచుండి నప్పటికిని సంగీతశాస్త్రజ్ఞానము నాకు లేదు. సంగీతములోని చిక్కులు శ్రోతలకు గ్రహించుటకు నేనెన్నడు ప్రయత్నింపలేదు. సంగీతకళయొక్క రహస్యములను నేను గ్రహింపలేనందు కెన్నడు విచారపడువాడనుకాను. సంగీతము వినినానందించుటయే ముఖ్యమని నేను తలచెదను. అందరికంటె నెక్కువగ శిశువులే సంగీత రహస్యములను బాగుగ గ్రహింపగలరని పూర్వపు సామెత చెప్పుచున్నది. సంగీతము విషయమున నేను శిశువుగ నుండుటకే తృప్తిపడెదను. సంగీత ప్రదర్శనము లవిషయమున నేనొకటి రెండుమాటలు చెప్పదలచితిని. ఈ ప్రదర్శనములు వినుటకు వచ్చువారిలో నెక్కువమందిని మూడవ తరగతి రైలుప్రయాణీకులతో పరిపోల్చవచ్చును, వారియవసరములను, అభిరుచులను, ప్రదర్శకులు పాటింపరు. ప్రేక్షకుల నొసరింపజేయు యే సంగీత ప్రదర్శనముయొక్క నిజమైన యుద్దేశము. ఈ విషయము నెవ్వరు మరువకూడదు. నేను తరచుగా ప్రదర్శనములు వినునప్పుడు, ప్రదర్శకులు తనచుట్టు కూర్చున్నవారు తోడలమీద తాళము వేయుచుండుటతో నేతన్మయత్వముపొంది, సామాన్యప్రేక్షకులు మాటమరచిపోవుట కనిపెట్టుచుండును. అప్పుడప్పుడు చెవికి కఠినముగ నుండు శబ్దము వినిపించుచుండును. ముఖ్యముగ కృతులు పాడుచునపుడు కొన్నిమాటలు అనేకసార్లు పాడబడుచుండును. కృతులలోని "సంగతులు" వినిపించుట ప్రేక్షకుల నానందింపజేయు నుద్దేశముతో నుండవలెను కాని ప్రదర్శకుని ప్రావీణ్యము చూపుటకుద్దేశింపబడకూడదు. శాస్త్రజ్ఞానములేని సామాన్యప్రేక్షకులకు రుచింపని సంగతులను వినిపించుటవలన ప్రయోజనముండదు.

మనదేశములోని వివిధసంగీత పద్ధతులన్నిటిని కలిపి యొక గొప్ప సామాన్య సంగీతపద్ధతిని కనిపెట్టుటకు గానప్రవీణులు ప్రయత్నింపవలసినదని నేను కోరుచున్నాను.

శ్రీనివాసశాస్త్రిగారు తమ యుపన్యాసము ముగించిన తరువాత పరిషత్సభ సంగీతపోటీ పరీక్షలో గెలిచిన శ్రీయుత ఎం. పి. శిటగోపను, శ్రీమతి రాజం పువ్వనసంగార్లకు పతకములను ప్రసాదించిరి.

అధ్యక్షోపన్యాసము

సంగీతశాస్త్రరత్న కే. వరదాచారియరుగారు కన్నడభాషలో తమ అధ్యక్షోపన్యాసమిచ్చుచు, నిట్లనిరి:—

గానకళాభివృద్ధికొరకిచ్చట మీరొక పరిషత్సభను నెలకొల్పుట. అందరికి బాగుగ తెలిసియే యున్నది. గానకళాభివృద్ధికి తోడ్పడినవారిలో ముఖ్యముగ త్యాగరాజస్వామి, ముత్తుస్వామి దీక్షితులు, శ్యామశాస్త్రిగార్లను మనము పేర్కొనవలెను. వీరు మువ్వురు శాశ్వత కీర్తిగడించిరి. మైసూరు సంస్థానాధీశులు గానకళా నెల్లప్పుడును పోషించుచున్నవారు మైసూరు సంస్థాన గాయకులుకూడ చాలమంది పేరుపడి యున్నవారు. సంగీతము పంచమ వేదమనబడుచున్నది. సంగీతమువలన మనము నాలుగు పురుషార్థములను సాధింపవచ్చును. మంచి గాయకుడనిపించుకొనుటకు శాస్త్రజ్ఞానముండవలెను. తన సంగీతముతో ప్రేక్షకులనాకర్షింపగల శక్తి పొందియుండవలెను. గాన కళను అభివృద్ధిచేయుటకు నేను ఈక్రింది ముఖ్యసూచనలను గావించుచున్నాను.

(1) సంగీత విద్యను బోధించుటకు తగిన గ్రంథములను తయారు చేయవలెను. (2) క్రొత్త కీర్తనలకు ప్రోత్సహింపవలెను. (3) భారత నాట్యము పునరుద్ధరింపవలెను. (3) సంగీత గ్రంథాలయమును నెలకొల్పవలెను.

అధ్యక్షుని యుపన్యాసము తరువాత శ్రీయుత సత్యమూర్తిగారు కొద్దిగ మాట్లాడుచు, గాన సభల సమాఖ్యయొకటి యేర్పడుట చాల యవసరమని చెప్పిరి.

శ్రీయుత దామోదరం పుదలిపూరుగారు అధ్యక్షునకును, గౌ॥ శాస్త్రిగారికిని, వందనముల సర్పించిన తరువాత, గాత్ర సంగీతము ప్రదర్శింపబడి, మంగళ గీతములతో ఆనాటిఉత్సవము ముగింపబడెను.

మహాబూబు అలిగారు

హైదరాబాదు సంస్థానమున బ్రాడుకాస్టింగు డైరెక్టరు. (P. P. A.)

మిసు జానకిగారు

కోయంబత్తూరులోని ఇంపీరియలు చరకుసంబంధ కార్యాలయోద్యోగి లండనులో జరిగిన సామ్రాజ్యవృక్షశాస్త్రసభకు ఇండియా ప్రతినిధిగ పోయివచ్చిరి. (P. P. A.)

17వ అఖిల భారత మితవాదసభ

నాగపూరులో 28వ తారీఖున సమావేశము

ఆహ్వానసంఘకార్యదర్శి ప్రకటనము

నాగపూరు, డిసెంబరు 21:—

నేషనల్ లిబరల్ ఫెడరేషను ఆహ్వానసంఘ కార్యదర్శియగు పానీగారు ఈవిధముగా వ్రాయుచున్నారు:—

17వ అఖిల భారత మితవాద సభకు యేర్పాటులు పూర్తికావచ్చినవి. 28వతారీఖు శనివారం మధ్యాహ్నము 3 గంటలకు సభ విక్టోరియా టెక్నికల్ ఇన్‌స్టిట్యూటులో జరుగును.

ఆహ్వాన సంఘాధ్యక్షుడగు సర్ మోరుపంతు జోషీగారి యుపన్యాసమైన తరువాత పనిచాలించుకొనుచున్న అధ్యక్షుడు కుంజ్రూగారు టి. ఆర్. వెంకట్రామశాస్త్రి, సి. వి. ఇ. గాని అధ్యక్షస్థానమునకు ప్రతిపాదించెదరు. తరువాత అధ్యక్షుని ఉపన్యాసము జరుగును. మరునాడు విషయనిర్ణయిక సభ జరుగును. సోమవారమునాడు తీర్మానముల పై చర్చయు, అధ్యక్షుని అంత్యోపన్యాసము జరుగును.

డంటోలీ యందలి అధ్యంకరు రోడ్డులో నొక విశాల భవనమున ప్రతినిధులకు విడిది యేర్పాటు చేయబడినది. రోజుకు భోజనపు ఖర్చును రూపాయలు.

రైట్ ఆనరబిల్ శ్రీనివాసశాస్త్రిగారు 26 ఉదయము వత్తురు. చలి మొదలుకున్నది. ప్రతినిధులు, తగినబట్టలు తెచ్చుకొనుట శ్రేయము. (అ. ప్రె.)

బొంబాయి శాసనసభలో ప్రాతినిధ్యము

అంబేద్‌కారు నలహాకు అనమ్మతి

గుజరాతుకు ఒకస్థానము తగ్గించుట అన్యాయమనుట

అహమ్మదాబాదు, డిసెంబరు 21:—

బొంబాయి శాసనసభలో నుండు గుజరాతు కొసంగబడిన స్థానములలో నొకదానిని తగ్గించవలెనని డా॥ అంబేద్‌కారు గావించిన సలహాను అసమ్మతిజెబుతు నేటిరాత్రి హరిజనులు తీర్మానించిరి. విద్యలో వెనుకబడియున్న గుజరాతు రాష్ట్రమునకును ఒకస్థానము తగ్గించుట అన్యాయమని సభలో నుపన్యసించిన పలువురు చెప్పిరి.

నాసికలో జరుగుచున్న రథయాత్ర ఉత్సవములో హరిజనులు పాల్గొనవారాదని 144 సెక్షను క్రింద గావింపబడిన ఉత్తరువున సభవారు అసమ్మతి దెలిపిరి.

హరిజనుల స్థితి నభివృద్ధిపరచుటకు బరోడా గైక్వాడుగారు చాల కృషిచేయుచున్నారుగాన వారి పట్టాభిషేక ఉత్సవములసందర్భమున సభవారు వారి నభినందించిరి.

కాంగ్రెసువారు గూడ హరిజనుల యభివృద్ధికై పాటుపడుచున్నారుగాన వారికికూడ జాలిచిలి సమయమున సభవారు అభినందనములు పంపుట కు తీర్మానించిరి. (అ. ప్రె.)

లాహోరు కొట్లాటలు

అనధికారసంఘవిచారణ

నివేదిక ప్రచురింపకుండుటకు నిర్ణయము

లాహోరు, డిసెంబరు 21:—

లాహోరు కొట్లాటవిషయమై విచారించుటకు కృష్ణకాంత మాలవ్యాగారి యధ్యక్షతక్రింద నొక అనధికార విచారణ సంఘము నియమింపబడియుండెను. ఈ సంఘమువారము రోజుల క్రిందట విచారణ పూర్తిచేసెను. కాని అప్పటినుండి వారి నివేదిక ప్రచురింపబడుట లేదు. అధికారులు నిషేధించుదురని యూహించి కమిటీవారు తమ నివేదికను ప్రచురింపకుండుటకు నిశ్చయించిరనిబాగుగా తెలిసినవారి ద్వారా తెలియవచ్చుచున్నది. (అ. ప్రె.)

శిక్షవిధింపబడిన నేరస్థు డెకురుతిరుగుట

మద్రాసు, డిసెంబరు 23:—

ఎగ్మూర్ కోర్టులో సాధకాలీగారు విచారించబడి ఒకనినిపైబడి కొట్టినందుకు 7 నెలల కఠిన శిక్ష విధించిన నేరస్థుడగు పార్థసారథి మేజిస్ట్రేటులో శిక్షవిధించుట అన్యాయమని బిగ్గరగా అల్లరి చేయుసాగెను.

అచ్చటినుండి అతని తీసుకొని పోవలసినదని సాధకాలీగారు ఆజ్ఞనుచేసిరి. జైలుకు కొనిపోవుటకిద్దరు సేవకులు ప్రయత్నింపగా, పార్థసారథి వారిపైబడి కొట్టెను. చివరకు నలుగురుచేరి వానిని బంధించి కొనిపోయిరి.

చింతాద్రిపేట పోలీసువారి నేరమను కచారణ సంపుచున్నారు.

Printed & Published by K Nageswara Rao, at Andhra Patrika Press, 6 & 7 Thambu Chetty Street, G. T. Madras:—Editor K. Nageswara Rao.